UNIVERSAL LIBRARY

OU_204708

UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T82 S82S

Name of Book 60

| పేజీ | పంక్తి | తప్పు | ఒప్పు |
| --- | --- | --- | --- |
| 5 | 13 | కల | గిల |
| 19 | 4 | [illegible] | [illegible] |
| 31 | 8 | [illegible] | [illegible] |
| 60 | 11 | [illegible] | మాటాడాలి |
| 68 | 11 | [illegible] | [illegible] |
| 81 | 8 | [illegible] | [illegible] |
| 83 | 5 | [illegible] | [illegible] |
| 91 | 11 | [illegible] | [illegible] |
| 93 | 15 | [illegible] | [illegible] |
| 109 | 11 | unfavourbly | [illegible] |

# [illegible]ందర్

[నాటకం]

సౌరిస్

యువ బుక్ డిపో

మద్రాసు :: తెనాలి.

యువ ప్రచురణ
ప్రథమ ముద్రణ

బి. ఎన్. కె. ప్రెస్,
మదరాసు.

*To*

*Chalam, Dhruva & Harin*

# నాటకంలో వ్యక్తులు

సుందర్ : ఒక ఆర్టిస్టు

రమ : సుందర్ భార్య

వత్సల }
మురళి } సుందర్ పిల్లలు

ఇందిర }
ప్రేమ } సుందర్ మిత్రులు

ఆషా }
అమీరా } సుందర్ Maids

సితారా : సుందర్ ప్రియురాలు

జులేఖా : సితారా కూతురు

కృష్ణ : సుందర్ మిత్రుడు. డాక్టరు. దేశభక్తుడు

కల : కృష్ణ భార్య

ప్రభు }
చంప } కృష్ణ పిల్లలు

ఆనందరావు : ఇందిరకి పరిచితుడు

రుక్మిణి : ఇందిర స్నేహితురాలు

కావేరి }
భాగీరథి }
త్రిపాదిస్వామి } ఒక జట్టు
ప్రసాదరావు }

హరీన్

సుబ్బరామయ్య

బిచ్చం బేబీ

# సుందర్

## [ఒకటో రంగం]

[డాక్టరు కృష్ణ ఇంటిముందు తోట. చెట్లమీద సంధ్యాకాంతి పడుతోంది. ముందర వరండాలో కుర్చీలూ, బల్లలూ ఉన్నాయి. రేడియోలో బొంబే స్టేషన్‌నుంచి సంగీతం వినపడుతోంది.

లీల ఇంట్లోంచి పరుగెత్తుకు వొచ్చింది. ఆమె వెనకాలే ప్రభూ, చంపా సందడి చేస్తో వచ్చారు. ఇద్దరూ ఎనిమిదేళ్ళలోపు వాళ్లు.]

చంప : అమ్మ దొంగ అయింది.

ప్రభు : అమ్మా! కళ్లు మూసుకో, చూడకూ.

లీల : దాక్కోండి వెళ్ళి.

[తనలో పాడుకుంటో స్తంభానికి ఆనుకుని కళ్లు మూసుకుంది.]

లీల : వంటింట్లో దాక్కోటాలు లేవు!

[మళ్ళీ తనలో పాడుకుంటోంది. పిల్లలు దాక్కోటానికి పోయి నారు. బయటినించి రమా, ఆమె పిల్లలు వత్సలా, మురళీ వొచ్చారు. పిల్లలిద్దరూ ఆరేళ్లలోపు వాళ్లు. కళ్లు మూసుకుని వున్న లీలని రమ ఆశ్చర్యంతో చూస్తోంది.]

లీల . (కళ్ళు మూసుకునే) ప్రభూ! రెడీయేనా?

వత్సల : ఎవరమ్మా ఆ అమ్మాయి!

[వత్సల కంటికి లీల అమ్మాయిలాగు కనపడుతోంది. వత్సల మాట విని లీల కళ్లు తెరచి చూసి రమని కావిలించుకుంది.]

లీల : రమా! ఎట్లా వొచ్చావు? ఎన్నాళ్ళకి చూశాను నిన్ను!

[వాళ్లని కుర్చీల్లో కూర్చో పెట్టింది. లోపలినించి 'రెడీ, రెడీ, అన్న కేకలు వినపడుతున్నాయి.]

రమ : ఎవరు ? నీ పిల్లలేనా, అట్లా అరుస్తున్నారు ? Hide and seek ఆడుతోన్నారా ?

లీల : [నవ్వింది]

రమ : అబ్బా ! ఎంత ఓపిక నీకు ?

లీల : ఊరుకోరోయ్, ఆడేదాకా గోలచేస్తారు...... ఏమిటి విశేషాలు రమా ! సుందర్రావు ఎట్లా ఉన్నాడు? బొంబే వెళ్ళాడని రాశావు కదూ, పోయినసారి.

రమ : వచ్చాను.

లీల : మరి ఏం ఇట్లా బయలుదేరావు ? ఏమున్నా కాన్ఫరెన్సులు జరుగుతోన్నాయా ! ఏమిటి, ఈ ప్రాంతాల్లో ?

[రమ stiffen అయింది. ఈ లోపల రమ పిల్లలు ఏం తోచక దిక్కులు చూస్తున్నారు.]

లీల పిల్లలు : (లోపల్నించి) రెడీ, రెడీ, రెడీ, రెడీ.

రమ : లేదు. కొన్నాళ్లు మా అమ్మ దగ్గిర ఉందామని రాజమండ్రి వెడుతున్నాను.

లీల : రాజమండ్రి అనగానే జరిగిపోయిన సంగతులన్నీ జ్ఞాపక మొస్తాయి. గోదావరిబోటు షికార్లూ, కొవ్వూరి ట్రిప్పూ —

[ప్రభు చంపా లోపలినించి వస్తూ "అమ్మా! మమ్మల్ని కనుక్కోడానికి రావేం ?" అని కొత్తవాళ్ళని చూసి గుమ్మంలో ఆగారు.]

లీల : ప్రభూ! పాపలు వొచ్చారు మీతో ఆడుకోడా నికి. స్నేహం చేసుకోండి. నీ బొమ్మలు చూపించు చంపా, వాళ్ళకి!

రమ : వెళ్ళండి, వత్సలా!

[ప్రభూ చంపా రమ పిల్లల చేతులు పట్టుకుని లోపలికి తీసి కెళ్ళారు.]

లీల : సుందర్రావుని ఈనాటికీ నేను చూడ్డం పడనే లేదు. కృష్ణ వర్ణనల్నిపట్టీ, అతన్ని గురించి చెప్పే సంగతు లన్నీ వినీ, ఎట్లా ఉంటాడో అని నా మనస్సులో చిత్రిం చుకుంటాను. మేము ఎప్పుడు మద్రాసు వెళ్ళినా అతను బొంబేకో ఎక్కడికో వెళ్ళడమే తటస్థిస్తోంది. అతన్ని చూడాలనే కోర్కె నాకు ఎక్కువవుతున్న కొద్దీ, అతన్ని చూడటం అసాధ్యంగా కనపడుతోంది (వెళాకోళంగా) పోనీ ఇన్నిసార్లు తిరుగుతూ ఉంటావు కదా, నువ్వైనా అతన్ని వెంటపెట్టుకు రకూడదూ?

రమ : (సీరియస్‌గా) నేనా! నామాట వింటాడనా నీ ఉద్దేశ్యం? ఎన్నటో అది, మునుపటి మాట.

లీల : (అర్థంకాక) ఏమిటి అలా మాట్లాడుతున్నావు? చాలా మంచివాడని పొగిడేదానివే!

రమ : మంచివాడు కాదని ఎవరన్నారు? కాని రాను రాను eccentricity మితిమీరి పోతోంది.

లీల : ఆ మాట అంటే కృష్ణ వొప్పుకోడు. సుందర్ సంగతి ఇతరులకి అర్థం కాదంటాడు.

రమ : కృష్ణది ఉత్త blind admiration. Sense ఉన్నవాళ్లెవరూ అతన్ని భరించ లేరు సరిగదా, పైగా అసహ్యమేస్తుంది.

లీల : ఎబ్బే, అందరూ అతన్ని గురించి చాల గొప్పగా, అద్భుతంగా మాట్లాడుతారు.

రమ : (excite అయి) తొమ్మిదేళ్లు అతన్ని భరించిన నాకన్న ఎవరికి ఎక్కువ తెలుస్తుంది, అతనిసంగతి? ఆ తొమ్మిదేళ్లూ నాగడ్డి నాకు పెట్టాడు!

[లీల నిశ్చింతపోయి చూస్తోంది. లోపల్నుంచి — "నా ఆ యామన్ కా మీత్" అని కే. సి. దే. రికార్డు వినపడుతోంది.]

లీల : (నవ్వుతో, మధురంగా) గట్టి ప్రణయకలహం మాడుకున్నట్టున్నారే దంపతులు!

రమ : ప్రణయ కలహం కాదు, ప్రళయ కలహం! ప్రణయం, ప్రణయం, మంచి ప్రణయమే!

లీల : అతన్ని worship చేసేదానివని చెప్పుకునేవాళ్లు!... పోయినసారి నాతో నువ్వు—

రమ : అతని అందం చూసి మోసపోయి నా జీవితమంతా అతనికోసం ధారపోయ్యటంలో ధన్యమై పోతుందనుకున్నాను. నీకు తెలుసుగా! ఎట్లా మాట్లాడే వాడూ? నేను తప్ప తనకి లోకంలో ఇంక స్త్రీ లేనట్టు, నేను లేకపోతే నిమిషం బతికి లేనట్టు నటించేవాడు. ఒక కృష్ణకే కాదు, ఈ ఆడవాళ్లందరికీకూడా అతన్నిచూస్తే ఒక టే admiration.

నన్ను చూస్తే envy. అతన్ని పరిచయం చేసుకోవాలని నా చుట్టూ చేరి అతనిపక్షం తీసుకుంటారు.

లీల : అవును. ఏవో Scandals కూడా మాట్లాడుతో వుంటారు, అతన్ని గురించి. రకరకాలుగా పెద్ద కథల కింద చెప్పుకుంటారు. కృష్ణ అవన్నీ dirty rumours, నిజం కాదంటాడు.

రమ : ప్రతి ముక్కా నిజం, నా మాట నమ్ము. ఆ ఇల్లు ఒక సత్రం అనుకో. దిగే మనుషులూ, వెళ్లే మనుషులూ! ఒకటే గోల!

లీల : నువ్వు మాన్పించి ఉండవొచ్చే!

రమ : మాన్పిస్తే ఏం లాభం? మానిపించికూడా చూశాను, అతను ship wrecked sailor వింత స్వప్నాన్ని చూస్తున్నట్టు, బిక్కముఖంతో దిక్కులు చూస్తో కూచునేవాడు. అసలు నేను మనిషిననే మరిచిపోయి, నన్ను ఎరగనట్టే ఎక్కడో చూస్తో కూచుంటాడు. ఆలోచించుకో, రోజల్లా అటువంటి వాడితో గడపడమంటే, ఎంత దుర్భరంగా ఉంటుందో! బైటికి రమ్మంటే కసాయివాడి వెంట నడిచే గొర్రెమల్లే నడిచి వొచ్చేవాడు వెంట, ఇబ్బందిగా! ఆ యింటో, బతుకు భరించలేక చాలాసార్లు అమ్మదగ్గరికి వెళ్ళిపోయేదాన్ని.

లీల : మీ ఇద్దరి temperments సరిపోలేదు, అంతే.

[లోపలినించి పిల్లల గోల వినపడుతోంది.]

రమ : అవును, నిజమే. నా జీవితంలో చేసిన గొప్ప

పొరపాటు అతన్ని పెళ్లి చేసుకోడం, అంత selfish వాణ్ణి. నా వ్యాపకాలన్నీ మానుకుని, ఇల్లు కదలకుండా, దాసీ లేని లోటన్నా లేకుండా, అన్ని పనులూ చేసిపెట్టాను. కాని అంత త్యాగమూ వృథా.

[రేడియోలోంచి "నజానే క్యాహై దిల్ కీ రాజ్" అని కానన్‌బాల పాడుతోంది. దాసీది వచ్చి బల్లమీద టీట్రే పెట్టింది. లీల టీ పోస్తోంది.]

లీల : అవును, అప్పుడు అమ్మగారి దగ్గరికి వెడుతో కదూ ఇక్కడ దిగావు!

రమ : అవును వత్సల కాన్పుకి. అది పుట్టిన మూడు నెలలకి అతనెంత ఒంటరిగా ఉన్నాడో, పాపం, ఎందుకు అంత కఠినంగా వదిలేసి వచ్చానా అని జాలిపడి మళ్ళీ ప్రయాణమైనాను. ఏముంది? ఇల్లంతా మామూలుగా తల్లక్రిందులయింది. ఏవో నాటకాలు కూడా వేస్తున్నారు. చెప్పలేను, ఎంతమంది ఎటువంటివాళ్ళు చేరారో! అతని బీరువా తీస్తే దాన్నిండా చీరెలూ Vanity cases. నేను వెళ్లిపోయిందే చాలునని, ఎవరో సితారాదేవి అని సతారాదేవి అని బొంబేనుంచి వచ్చివుండే వాళ్లట. తారాదేవి అని పిల్లలతో సహా ఉండేది. నాకే ఆశ్చర్యమేస్తుంది ఇన్నాళ్లు ఎట్లా నెగ్గుకొచ్చానా అని! Bed-room లోకి వెడితే అతను కనపడేవాడు కాదు, సరే కదా, పక్కమీద ఇంకెవరో పడుకుని ఉండేవాళ్ళు!

[బైట కారు ఆగిన చప్పుడు.]

లీల: అడుగో కృష్ణ వచ్చాడు.

[లీల ప్రేమగా గేటువంక చూస్తోంది. కృష్ణ వచ్చాడు బూడ్సుల్లు చప్పుడు చేసుకుంటో.]

లీల : కృష్ణా, రమ నెరుగుదువు కదూ, నా class-mate.

కృష్ణ : (రమ వంక చూస్తో) మిమ్మల్ని ఇదివరకు చూశాను, ఎక్కడో... జ్ఞాపకం రావటం లేదు.

రమ : మద్రాసులో......జవహర్‌లాల్ వొచ్చినప్పుడు. శకుంతల మనిద్దరినీ పరిచయం చేసింది.

కృష్ణ : (నవ్వుతో) అవునవును. జ్ఞాపకం వొచ్చింది.

[రమ కొంచెం నవ్వింది. పిల్లలు 'నాన్న వొచ్చాడు, నాన్న వొచ్చాడు' అని కేకలు వేస్తో వొచ్చారు. రక్కన పిల్లలిద్దరూ వెనకాలే నవ్వుతో వచ్చి కృష్ణని చూసి వెనక్కి తగ్గారు.]

వత్సల: 'నాన్న' 'నాన్న' అంటే మననాన్న అనుకున్నాను అమ్మా!

రమ: ఉష్! ఊరుకో.

కృష్ణ: మీ పిల్లలా!

లీల: రమ పిల్లలేకాదు, మీ సుందర్ పిల్లలుకూడా.

కృష్ణ: అవును, నాకు తెలుసు.

[ప్రభా, చంపా కృష్ణవాళ్లని చుట్టుకున్నారు.]

ప్రభు: నాన్నా! నాకు తెల్ల కుక్కపిల్లని సంపాయించి పెడతానన్నావే, ఏదీ!

చంప: నా పిల్లిపిల్లో, నాన్నా!

కృష్ణ: (రమతో)సుందర్ ఎట్లా ఉన్నాడు? Music director కదూ ఇప్పుడు, చంద్రికా టాకీస్‌కి!

రమ: బాగానే ఉన్నారు.

చంప: నాన్నా, నాకు పిల్లిపిల్లలను ఎందుకు తీసుకు రావూ?

ప్రభు: పిల్లిపిల్లని తీసుకురావొద్దు నాన్నా, నా ఉడతని తినేస్తుంది.

లీల: ఏమిటి ప్రభూ ఆ గోల! వెళ్లి ఆడుకోండి. కృష్ణా నా రేడియో ప్రోగ్రాం 26-వ తేదీన ఏర్పాటు చేశారు.

కృష్ణ: గుడ్.

చంప: నాకు పిల్లిపిల్ల కావాలి. నీ వుడతని చావనీ, పాడువుడత! అందర్నీ కరుస్తుంది.

ప్రభు: నీపిల్లి నా వుడతదగ్గిరికి వచ్చిందంటే దానిమెడ నరికేస్తా.

చంప: చూడునాన్నా! ఈ ప్రభుగాడు నా పిల్లిని చంపుతాట్ట! వెధవ!

కృష్ణ: ఏమిటి?

[లీలా, రమా, రమపిల్లలూ లోపలికి వెళ్లారు.]

చంప; ప్రభు నాపిల్లిని నరుకుతానంటున్నాడు.

కృష్ణ: పిల్లేమిటి? ఏదీ పిల్లి!

చంప: నువ్వు పట్టుకొస్తావుగా.

ప్రభు: నా కుక్కపిల్ల తేందే, నీ పిల్లిపిల్లని ఎట్లా తీసుకొస్తాడు. నాన్నా, నాన్నా!

కృష్ణ: (ఏదో ఆలోచిస్తున్నవాడల్లా) ఏమిటి? నీ గోల ఏమిటి?

ప్రభు: కుక్కపిల్ల నాన్నా! పిల్ల కుక్కపిల్ల! మచ్చలు లేనిది కావాలి, తెచ్చి పెడతానని నువ్వు Promise చెయ్యాలా.

[రమ పిల్లలు లోపల్నించి వొచ్చి గుమ్మంలో నుంచున్నారు.]

కృష్ణ: ఇదుగో, అమ్మ రేపు మద్రాసు వెడుతోందా, తెచ్చి పెడుతుంది!

చంప: నా పిల్లి?

ప్రభు: పిల్లులు దొరకవు అక్కడ.

చంప: అక్కడ దొరకవంటున్నాడు చూడు నాన్నా, ఈ వెధవ!

కృష్ణ: వెళ్లి స్నేహితులతో ఆడుకోండి. పాపం వాళ్లకేమీ తోచటం లేదు.

ప్రభు: ఇందాకణ్ణించి చాలా ఆడుకున్నాం, నాన్నా!

కృష్ణ: (కుర్చీలో కూచుని) రండి, మీ అందరికీ కథ చెపుతాను. (పిల్లలు చిన్నకుర్చీలు తెచ్చుకుని అతనిచుట్టూ కూచున్నారు.)

కృష్ణ: అనగనగా ఒక ఊళ్లో—

ప్రభు: ఏ ఊళ్లో నాన్నా!

చంప: ఆ కథ వొద్దు. రాజుకూతురు కథ చెప్పు నాన్నా!

ప్రభు: కాదు, రాక్షసి కథ చెప్పాలి!

మురళి: (వత్సలతో) నాన్న మనకి గుర్రం కథ చెప్తాడు కదూ!

కృష్ణ: అనగనగా ఒక ఊళ్లో ఒక రాజు. ఆ రాజుకు చక్కని కూతురు ఉండేది.—

ప్రభు: వీళ్లేకు రాక్షసి కథ చెప్పు.

కృష్ణ: తొందరపడకు. దీంట్లో రాక్షసికూడా వొస్తుంది. (మురళివేపు చూస్తో) గుఱ్ఱంకూడా వొస్తుంది.

వత్సల: నిజం గుఱ్ఱమా, కీలు గుఱ్ఱమా?

కృష్ణ: వినండి, మరి. ఆ వూరిబైట ఓరాక్షసి ఉంది.

ప్రభు: ఏం, నాన్నా! ఇది నిజంకథా, కల్పిస్తున్నావా?

కృష్ణ: నిజంకథే!...ఆ రాక్షసి ఊళ్లోవున్న మనుషులందర్నీ తింటోంది. (మురళి కునికిపాట్లు పడుతున్నాడు.) అప్పుడారాజు రాక్షసి దగ్గరికి వెళ్లి—

చంప: మరి రాక్షసి రాజుని తినెయ్యదు నాన్నా!

కృష్ణ: రాజు దగ్గిర పెద్ద కత్తిఉంది...అప్పుడు రాజు... (లీల వచ్చింది.)

లీల: పిల్లలూ, అన్నానికి రండి. వెళ్లి స్నానం చెయ్యి కృష్ణా!

చంప: కథ చెపుతున్నాడు, కనపట్టంలేదూ, అమ్మా!

కృష్ణ: అన్నంతిని మళ్లీ.

[కృష్ణా, పిల్లలూ వెళ్లిపోయినారు. లీల కూచుని నిద్రపోతున్న మురళివంక చూస్తో పాడుకొంటోంది. కొంచెం జాలిగా. రమ వచ్చింది.]

రమ: నిద్రపోతున్నాడే! అబ్బా, ఈ పిల్లలగోల వొకటీ!

[బల్లమీద చేతులుపెట్టి Serious గా ఆలోచిస్తోంది.]

లీల: పాపం, ఎన్ని Problems రమా నీకు?

రమ: జీవితమే ఒక సమస్య అయింది నాకు.

## రెండో రంగం

అదేరాత్రి. పదిగంటలు దాటింది. దాదాపు కృష్ణ వెళ్ళే సమయం. లీల కిటికీ దగ్గిరిగా నుంచుని వెన్నెలపడుతున్న కొబ్బరి ఆకుల చివర్ల లోంచి ఆకాశాన్ని చూస్తూ నుంచుంది. కింద వీథిల్లోంచి దూరంగా సన్నగా ఫ్లూట్ వినబడుతోంది. రెండు నిముషాల్లో రాందరపని ముగించుకుని వస్తున్నట్టు కృష్ణ. లీలకి తెలుసు వచ్చాడని, కాని తిరిగి చూడలేదు.

కృష్ణ: ఏదిలాచు బాబూ! రా...కాసే...

[లీల కలంలో నిండిన చిక్కటి వెనక్కి వెనుతిరిగా తిరిగి, అతన్ని గుర్తించనట్టు చూస్తోంది.]

కృష్ణ: (అది గమనించక) ఆ రోగ్రాక ఇంక disturb చెయ్యవద్దని గట్టిగా చెప్పి పంపాను... ఏమి గారావు, మీరమ సంగతి?

[లీల మాట్లాడకుండా అతని చొక్కాచేతిని పట్టుకుని, కిటికీదగ్గరికి తీసుకెళ్ళి, నుంచోపెట్టింది. చూడమని, వినమని ఆమె ఉద్దేశ్యం.]

కృష్ణ: చాలా బాగుంది. సబర్మతీ ఆశ్రమంలో—

[లీల మాట్లాడకుండా కిటికీ వేసేసి, fan తిప్పి, అతనితో పక్క దగ్గిరికి వచ్చింది.]

లీల: (Moods ని స్వాధీనం చేసుకుంటూ మామూలుగా) పడుకో మాట్లాడదాం.

[కృష్ణ దిళ్ళానుకుని సగం పడుకున్నాడు; లీల అతనిపక్కన ఆనుకుని కూచుని మాట్లాడుతోంది.]

లీల: అవును, నేనన్నది, అంత careless మనిషి. ఎందుకు పెళ్ళి చేసుకోవాలి, అని?

కృష్ణ: అతను చేసుకోలేదు. మీ రమే అతన్ని పెళ్లి చేసుకుంది అంటున్నాను, నేను.

లీల: ఏమిటి కృష్ణా! అర్థం లేకుండా మాట్లాడతావు?

కృష్ణ: నాకు తెలీదూ, ఆడవాళ్ల సంగతి! చేసుకోక పోతేనేం, పెళ్లి చేసుకునేట్టు చేస్తారు. చేసుకున్నదాకా ఊదర ఎత్తిస్తారు.

లీల: నేనుకూడా అంతేనా, కృష్ణా!

కృష్ణ: (ప్రేమగా) నిన్నా అందరి ఆడవాళ్లతో జత పరుచుకుంటావేం, darling! నువ్వు నాతో జీవితం గడప టానికి ఒప్పుకున్నావన్నది గొప్ప miracle గా తోస్తుంది తలచుకున్నప్పుడల్లా!

లీల: సుందర్ రమనిముందు చాలా love చేశాట్ట.

కృష్ణ: మీ రమకి అతని Love recognise చేసేందుకు వ్యవధి వుందా? అతన్ని రాజమండ్రీ old boys association లో చూచి ప్రేమించి, వదలక, తల్లిదండ్రుల్నీ స్నేహితుల్నీ పీడించి, అతన్ని టీలకీ, డిన్నర్లకీ పిలిపించి స్నేహం చేసుకుని పెళ్లి చేయించుకుంది.

లీల: లేదు. మీ సుందరే ఆమెని ప్రాధేయపడ్డాట్ట.

కృష్ణ: ఆమాటలకేం లే! నాకు తెలీదూ? అతనట్లాంటి వెర్రిపని ఎన్నడూ చెయ్యడు. అతని చేతకాదు.

లీల: అయితే ఎట్లా చేసుకున్నాడు? మీ సుందర్ fool అంటావా?

కృష్ణ: ఒకవిధంగా ఫూలే, రమ మోస్తరు Scheming women చేతుల్లో. మొదటినుంచీ తాను helpless, lonley,

misunderstood girl అని, అతని మనసు మెత్తనచేసి unconsious గా అతను తనకి hopes ఇచ్చాడని వాదించి, అతని మూలంగా తాను heart break ఐ చచ్చిపోతానని బెదరించి, అతని fine ideals, artistic aspirations అతనికి నచ్చాయని నమ్మించి, పెళ్ళిచేసుకుంది-అతని అందమూ, కీర్తి, డబ్బూ చూసి——

లీల: అట్లానా? నాకు తెలీనే తెలీదు.

కృష్ణ: అవును. అట్లాంటివి ఎందుకు చెప్తుంది, మీ రమ? అదీగాక అవన్నీ ఎప్పుడో మరిచిపోయి ఉంటుంది. ఇప్పుడు అన్నీ అతను చేసిన అన్యాయాలే జ్ఞాపకానికొస్తూ వుంటాయి.

లీల: ప్రేమపోతే పోవచ్చు, పోని దయా, సింపతీ పోనక్కర్లేదుగా మీ సుందర్ కి!

కృష్ణ: మీ రమ ఎన్నటికీ గుర్తించలేనిదీ, గుర్తించ తెలుచుకోనిదీ ఏమిటంటే, సుందర్ exceptionally great genius, high artist అని. అతని జీవితమే art దానికి అభ్యంతరంగా ప్రవర్తిస్తే భరించలేడు అతను. ఈమె ప్రయత్నమంతా అతని ఆర్టును Murder చేసి, అతన్ని తనకి respectable husband గా మార్చాలని. ఆ గొప్ప ఆపద లోంచి తప్పుకుని బైటపడ్డాడు. Lucky chap!

లీల: పోవోయ్ మరీనూ! నిజమేమైనా సుందర్ నీకెంత స్నేహితుడో రమ నాకంత స్నేహితురాలు. నా సింపతీస్ అన్నీ రమవి. నేననుకున దేమంటే, రమకి strong advice

ఇచ్చి, సుందర్ని కూడా adjust కమ్మని ప్రార్థించి, వీళ్లిద్దర్నీ కలిపే వాళ్లుంటే బాగుంటుందని !

కృష్ణ : ఇంపాసిబిల్ !

లీల : ఏమిటి నీ మొహం ఇంపాసిబిల్ ? చాతకాకపోతే సరి ! ఏం మహా మీ సుందర్ ఏమంత గొప్ప.........

[బెల్ వినపడుతోంది.]

లీల : (హేళనగా అతని మాటలే "ఈ రాత్రికి డిస్టర్బ్ చెయ్యరు !" అని వెక్కిరించి) ఈ రాత్రి కాదు, ఇంకా ఆరువందల యాభై మూడు సంవత్సరాలకి కూడా డిస్టర్బ్ చేస్తూనే ఉంటారు.

[కృష్ణ చిరాకుగా లేస్తున్నాడు. లీల ఎదురుగా ఉన్న హిమాలయ పెయింటింగ్ వంక చూస్తూ, నిలువు వంటో కంఠం మార్చి]

లీల: కృష్ణా! మనం ఇదంతా వొదిలి వెళ్లిపోకూడదూ ?

కృష్ణ : మళ్ళీ అదే!

లీల : అవును, మళ్ళీ అదే. ఎప్పుడూ అదే... వెళ్ళాలని (తనలో సగం) వెళ్ళిపోవాలని. ఎక్కడికో, ఆ పటాలలోకి, ఆ పాటల్లోకి, ఏమిటో చెప్పలేని ఎక్కడికో....ఎప్పుడూ వెళ్లాలనే (మళ్ళీ బెల్)... వెళ్ళండి.

కృష్ణ : మొదపెట్టి గంటి వొచ్చేస్తాను.

లీల : ఎంతమంది గంటుతారు ? మనని ఇక్కణ్ణించి గెంటేవాళ్ళు వాళ్ళేకదా !

కృష్ణ : ఒక్క నిమిషం.........

[కృష్ణ వెళ్లాడు. లీల ఆ పటం వంక చూస్తో అట్లానే నుంచుంది. కాని కృష్ణ వస్తాడని కూడా ఎదురు చూస్తోంది. కిటికీ తెరిచింది. కొబ్బరిఆకులమీద వెన్నెల లేదు. పిల్లంగోవి వినరాదు.

రెండు నిమిషాల్లో కారు ఇంజన్ చప్పుడు. కృష్ణ వెళ్లిపోతున్నాడని. నిరాశతో నిట్టూర్పు విడిచి అట్లానే నుంచుంది. కారు వెళ్లడం చూడ్డానికని తలుపు దగ్గిరికి వొచ్చి. వరండాలో నుంచుని, కారుకేసి చూస్తున్న రమని చూసింది.]

లీల : ఎవరది? రమా, నువ్వా!

రమ : అఁ. నేనే, కారు చప్పుడైతేనూ అని చూస్తున్నాను.

లీల : రా, లోపలికి. (దిగులుగా) డాక్టర్ల భార్యలంటే ఇంతే.

రమ : ఏ మమ్మా! ఇంకా తృప్తి లేదా? ప్రేమించే భర్తా, పిల్లలూ, డబ్బా! ఇంతకన్న ఏమి కావాలి జీవితంలో!

లీల : (ఎక్కడో చూస్తో) ఇవే తృప్తి నియ్యగలిగితే ఇంకేం కావాలి?

రమ : ఏమమ్మా! అంతకన్న ఏం కావాలి, ఎవరికైనా?

లీల : ఏం కావాలో నాకు తెలీదు.

రమ : అవునులే, అన్నీ వున్నవాళ్ళకి అట్లానే అనిపిస్తుంది. 'నా' అనుకునే వాళ్ళు లేక, ఊరివారంతా నీభర్త ప్రేమని పంచుకుంటే తెలిసివస్తుంది, బాధ అంటే ఏమిటో.

లీల : పాపం!

రమ : నిన్ను మాత్రమే ప్రేమించే భర్తవుంటే చాలదూ, ఇంకేం కావాలి?

లీల : (తనలో) ఇంకేం కావాలి?

రమ : ఏమిటీ ఆలోచిస్తున్నావు?

లీల : ప్రేమించటం అంటే ఏమిటని ?...రమా ! మనం ప్రేమించినట్టు ప్రేమించడం మొగవాళ్ళ స్వభావంలో లేదేమో ! వాళ్ళకి వాళ్ళ వాళ్ళ work వాళ్ళ profession ముఖ్యం. మనం వాటికి ఆటంకాలైతే నిలుస్తుందో లేదో వాళ్ళ ప్రేమ ! అదే యోచిస్తున్నాను. అట్లాంటి ప్రేమ అడగడం న్యాయమేనా అని. కాని, కాని అట్లాంటి ప్రేమే మనకి లభ్యమైతే - మనకన్న ఏదీ, ఏ సంగతీ, ఉన్నతమైనది కాని ప్రేమ దొరికిన స్త్రీ - ఆమె అదృష్టవంతురాలు. ఆమె దేవత ! ఆమె జీవితమే జీవితం.

రమ : నువ్వేదో చాలా వొంటరిగా బతుకుతున్నట్టున్నావు. ఎప్పుడూ ఇట్లా రాత్రులూ, పగలూ కేసులకి వెడతాడనేనా ? మరి ఆ సంపాదనంతా నీకోసమేగా ! ఏమీ తోచకపోతే క్లబ్బులకీ మీటింగులకీ వెళ్లూ.

లీల : క్లబ్బులా !!!

రమ : ఏమిటి లీలా, ఆ విచారం ?

లీల : (దిగులుగా) రమా ! నీ విచారానికి కారణమన్నా ఉంది, నా విచారానికి అదీ లేదు. అదీ నా విచారం !

(ఇద్దరూ మాట్లాడకండా ధ్యాసల్లో పడిపోయినారు)

తెర

## మూడో రంగం

మర్నాడు ప్రొద్దున్న డాక్టరు కృష్ణ ఇంటో. గదిలో బల్లదగ్గిర రమా, కృష్ణా, లీలా, పిల్లలు నలుగురూ ఫలహారం చేస్తున్నారు.

వత్సల : (గోడమీద సుందర్ ఫోటో చూసి) అమ్మా, చూడు! వీళ్ళింట్లో మననాన్న ఫోటో ఉంది.

రమ : (వినిపించుకోక లీలతో) లీలా మన క్లాస్‌మేట్స్ రామ్మూర్తికీ చంద్రమతికీ పెళ్ళి అయిందట, తెలుసా!

వత్సల : అమ్మా! [illegible] నాన్న పోయాడని చెప్పావే, ఏడీ!

రమ : వెళ్ళి ఆడుకో వత్సలా! నీకేం తోచటం లేదు, మురళిని కూడా తీసుకెళ్ళు.

లీల : మీరు కూడా వెళ్ళి ఆడుకోండి ప్రభూ.

[పిల్లలు వెళ్తారు.]

కృష్ణ : (పేపరు చూస్తూ) మద్రాసులో వానలు, లీలా, నువ్వు మద్రాసులో ఎన్నాళ్లు వుంటావు?

లీల : ఏమో! రెండు మూడు రోజులన్నా వుండకపోతే ఇందిర వూరుకోదు.

కృష్ణ : వొచ్చేటప్పుడు ప్రభుకి ఒక కుక్కపిల్ల తెద్దూ, ఒకటే చంపుతున్నాడు, నన్ను.

రమ : ఏమిటీ? మద్రాసు నించి కుక్కపిల్లా!

కృష్ణ : ఏం?

రమ : పిల్లల్ని అట్లా pamper చేస్తే చెడిపోతారనుకుంటాను.

కృష్ణ : పిల్లలకైనా సరే మా ఇంటో promise is a promise. ఇందాక మీతో అందామనుకుని వూరుకున్నాను. అట్లా పిల్లలతో మీనాన్న వొస్తారని false promise చెయ్యడం మనలో వాళ్ల confidence ని నాశనం చేస్తుంది.

రమ : ఏం చెయ్యను, 'నాన్నో, నాన్నో' అని గోల పెడుతో వుంటే? ఏదో కొంచెం [illegible] తెచ్చుకుందామని వొచ్చేస్తే ఈ పిల్లల గోలతో చస్తున్నాను.

లీల : పాపం! తండ్రి అలవాటు గావును వాళ్ళకి.

రమ: ఏం అలవాటులే! బుద్ధిలేక వాళ్ళకి. 'నాన్నో, నాన్నో' అని పిచ్చి పడి చూడటమే కాని, అతను వాళ్ళ మొహం చూడడు. అతని గదివేపు వెళ్ళారా, విసుక్కుంటాడు. నా మీద ఎలాగా లేకపోతే పోనీ, ఈ నోరెరగని వాళ్ళని చూసి కూడా జాలిలేదు. మరీ మాట్లాడితే నా పిల్లలు కారంటాడు.

లీల : అదేమిటి కృష్ణా! పిల్లలమీది ప్రేమ సుందర్ దగ్గిర్నించి నేర్చుకోవాలంటావే!

కృష్ణ : (రమని చూసి తటపటాయిస్తూ) Sunder is a great lover of children.

రమ : కాదు. Lover of dirty women and bastards.

కృష్ణ : (నవ్వుతో) The same thing. నిజమైన, తీవ్రమైన ప్రేమ ఎప్పుడూ లోకానికి విపరీతంగానే కనపడుతుంది. గాంధిగారి ప్రజలమీద వున్న ప్రేమ ఎంతమందికి అర్థమవుతుందీ?

రమ : (భక్తితో గాంధిగారి పటం వంక చూస్తూ) ఎందుకండీ, గాంధిగారి పవిత్రనామం సుందర్ పేరుతో కలిపి ఉచ్చరిస్తారు? ఖద్దరుబట్ట చూస్తే కటికాలించి రోడ్డు మీదికి సరిగ్గా పైన కాలవలో పడేట్లు గిరవాటేసి పడేస్తాడు, సుందర్!

లీల : (కృష్ణ ముతక ఖద్దరు పట్టు వంక చూస్తూ) అది కూడా point of admiration ఏనా నీ సుందర్‌లో!

కృష్ణ : జీనియస్‌ని మన సాధారణ అభిప్రాయాలతో కొలవడానికి వీల్లేదు.

రమ : పోనిద్దూ, మాధవ జీనియస్. ఒక్కొక్కళ్ళు, ఈ కవులూ, పాటకులూ, ఆమ పిచ్చిలూ, కైరస్లూ అనుకుని, కళ్ళు నెత్తికి వొచ్చి చేస్తున్న వికృతాలు ఇవి.

లీల : అర్థని చులకన చేస్తున్నావు, రమా!

రమ : అర్థమా?...... ఏమిటి అర్థం! పువ్వులు కుట్టిన వాయిలూ, రంగు రంగుల జాకెట్లు పై జామారాలూ, ఆడవాళ్ళ కాలన్లూ, మొగవాళ్ళ స్లిప్పర్లూ, ఇదేనా అర్థమంటే? ముతక ఖద్దరు బట్టలతో ఇంటికి తిరుగుతో ఫ్రంటే వొచ్చిన వాళ్ళు దాసీ అనుకునేవాళ్ళు నన్ను. అనుకోరూ మరి? ఆ ఇంట్లో దాసీకూడా సిల్కు చీరెలు కట్టుకుంటుం దామెను మరి!

లీల : ఏమిటి! రోడ్డుమీదికికూడా అట్లానే వొస్తాడా సుందర్!

రమ : ఇంకా అంతవరకు రాలేదులే. డాక్టర్! మీరు ఇంత practical, sensible మనుషులే, ఆ eccentric మీద

మీకు ఇంత admiration ఎట్లా కుదిరిందో నాకర్థం కావటం లేదు.

కృష్ణ : సుందర్ని మీరు అర్థం చేసుకోలేదు. జీనియస్‌కి భార్య కావటంకన్న దురదృష్టం స్త్రీకి పట్టదు. కాని, మేము దేశాన్ని ప్రేమిస్తున్నట్టు, అటువంటి భర్తని ప్రేమించి, అతని కోసం, అతనిలో self ని లీనం చెయ్యగల స్త్రీ అంత అదృష్టవంతురాలు, కూడా ఉండదు. అతన్ని నమ్మి, జీవితం అతని హస్తాల్లో వప్ప చెపితే, స్వర్గ ద్వారాలు తెరుచుకుంటాయి. divine moments, ఇంకే స్త్రీకీ లభ్యంకాని ఆనందానికి ఎత్తగల...(గడియారం ఎనిమిది కొడుతుంది.) టైమ్, excuse me వెళ్ళాలి.

లీల : మీ సుందర్‌కి గడియారాలూ, పిడుగులూ, రాత్రింబగళ్ళూ ఇవేమీ మనసుకి తట్ట వనుకుంటాను..

[కృష్ణ వెళ్ళాడు.]

రమ : లీలా! మీ కృష్ణకి సుందర్ పిచ్చి బాగా పట్టింది. నీ క్షేమం కోసం ఎట్లాగన్నా తప్పించుకో అతన్ని నువ్వు.

లీల : ఇంకొంచెం పడితేనే బాగుంటే టట్టుంది. He is too practical.

[చంప వచ్చింది.]

చంప : అమ్మా, ఈ పూలు కట్టవూ తలకీ!

లీల : అద్దంలో చూసుకుని నువ్వే కట్టుకో. చాతకాక పోతే రా.

రమ : అతనూ ఇదే రకం. పిల్లల విషయమై నౌకర్లకి పని చెప్పడం తప్ప. (చంప వెళ్ళింది) ఎవరి పనులు వాళ్ళు

చేసుకోవాలి అంటాడు. దానికి మాత్రం. అంత పెద్దదానికీ మూతి దగ్గిరినించి కడుగుతాడు.

లీల : ఎవరికీ ?

రమ : అదే! బొంబే వెళ్ళి చేసిన ఘనకార్యం...నీకు తెలీ దేమిటి? పెళ్ళి అయిన వెంటనే అర్థం వెలగబెట్టడానికి బొంబే వెళ్ళాడే, అప్పుడు పుట్టిందట ఈ పిల్ల ఎవరో నర్తకికి. అది ఈ పిల్లని ఇక్కడ వదిలేసి ఎవరితోనో వెళ్ళి పోయింది. ఆ పిల్లే అతని లోకమూ, జీవితమూ. ఎంతో బతిమాలాను, దాన్ని పంపించెయ్యమని, "పిల్ల తండ్రి దగ్గర ఉండక ఎక్కడ వుంటుంది?" అంటాడు. ఏం చెప్పను?

లీల : జులేఖా అంటారు, ఆ అమ్మాయి సంగతా నువ్వు చెప్పేది?

రమ : ఆఁ. ఆ పిల్ల వొచ్చినప్పటినించి చాలా అసహ్యంగా మారాయి పరిస్థితులు. ఒక్క క్షణం అక్కడ నిలవలేక పోయాను.

[నలుగురు పిల్లలూ వచ్చారు.]

రమ : (వత్సలతో) చొక్కా నిండా మట్టి చేసుకున్నావా? మట్టిలో ఆడవద్దని ఎన్నిసార్లు చెప్పాలి నీకు ?

[చొక్కాలనిండా మట్టి చేసుకునికూడా సుఖంగా నుంచున్న ప్రభూ వాళ్ళ వంక చూస్తూంది వత్సల.]

లీల : ప్రభూ! మీరు నలుగురూ నీళ్ళు పోసుకుని బట్టలు మార్చుకుంటే బావుండేట్టుంది.

ప్రభు : (గంతులేస్తూ) రండి, రండి. నీళ్ళు పోసుకుందాము.

మురళి : నేను నీళ్ళు పోసుకోను.

చంప : నీళ్ళు కావాలండమ్మా ? (ఆశ్చర్య పడుతోంది.)

రమ : ఆ మురికి బట్టలతో ఇక్కడ కూచోటానికి వీల్లేదు నువ్వు. ప్రభూ వాళ్ళు నవ్వుతారు.

ప్రభు : మేము ఎందుకు నవ్వుతాము. మురళి ఇష్టం. నీళ్ళు కావాలండకపోతే కూచో మురళీ. మేము ఇప్పుడే వస్తాము.

[ముగ్గురు పిల్లలూ వెళ్తారు.]

రమ : ఎంత బుద్ధిమంతులు ఈ పిల్లలు! మా వాళ్లయి తేనా ఏ పని చేయమన్నా నిలుగుతారు.

మురళి : నిలగడమంటే ఏమిటమ్మా?

రమ : నీళ్ళు పోసుకోమంటే పోరుతారు, మురికి బట్టలతో యీ సోఫా పక్కకు వెళ్ళాడడ మన్నమాట.

మురళి : జూలీ కూచుంటుందే, సోఫామీద మురికి వొంటితో!

లీల : రమా! జూలీ అందరితో చాలా మర్యాదగా, స్నేహంగా మాట్లాడుతుందనీ, చాలా intelligent child అనీ చెపుతారు ప్రతివాళ్లూ!

రమ : వాళ్లు అల్లాగే మూర్ఖులు పోతారు, అతన్ని మెప్పించాలని. ఏమైనా ఆ పిల్ల చాలా గడుసు మొత్తానికి. వెర్రి వెధవలకి వీళ్లకేం తెలుసూ? అది అతని ప్రేమని సులభంగా లాగేసింది. నాసీ లందరూ దానికి కుమ్మక్కు. ఒకసారి గూడూరికి మహిళామండలి అధ్యక్షురాలిగా రమ్మని ప్రాణాలు తీస్తే వెళ్ళాను. వత్సల దానికి వప్పచెప్పి

తిరిగి వొచ్చేప్పటికి వత్సల మురళికి బట్టలతో ముట్టిపట్టి ఎదురుగా వచ్చి కావిలించుకుని, 'అమ్మా' అని వెక్కి వెక్కి ఏడ్చింది. ఎవరూ దానివంక చూసిన పాపాన పోలేదు. 'జూలీగారికి జ్వరం వొచ్చింది. అయ్యగారు లెక్కల్లో కూచున్నారు. నాకు తీరుబడి ఏదీ?' అంది దాసి.

[మురళి కుర్చీలో నిద్రపోతున్నాడు.]

లీల : సుందర్ ఏమంటాడు?

రమ : (కళ్ళంబడి నీళ్ళు గట్టిగా అద్దుకుంటూ) సుందర్! సుందర్ కూడా మనిషిన్సుల్లా మాట్లాడతా వేమిటి? 'పిల్లలు అంత కావలసిన దానివి వాళ్ళని వొదిలి ఆ లం...మీటింగుకి ఎందుకు వెళ్ళావూ?' అన్నాడు...ముందరే జాగ్రత్తపడి వాళ్ళని అమ్మదగ్గిర పెంచడం మంచిపని అయింది.

లీల : నీ పిల్లలు అతనికి అలవాటు లేదన్నమాట! అందువల్ల నేమో అతనికి వాళ్ళమీద శ్రద్ధ తక్కువ.

[రమ మురళిని లేపి సోఫామీద పడుకోపెట్టింది.]

రమ : అతనికి ఎల్లా అలవాటవుతారూ? వీళ్ళు అతని దగ్గిర ఉంటే వీళ్ళకి మంచి అలవాట్లు అయ్యేవి! ఒకనాడేమయిందనుకున్నావు! నేను క్లబ్ నించి తిరిగి వొచ్చేప్పటికి వత్సలని వళ్ళో కూచోపెట్టుకుని, చుట్ట కాలిపిస్తున్నాడు అతను. ఇంతలావు సిగార్! వొళ్ళు మండిపోయింది నాకు. నీకేమన్నా మతి పోయిందా, lungs చెడిపోవూ? అన్నాను. తేలికగా నవ్వి 'నాన్నకి దీంట్లోంచి వొచ్చే ఆనందం ఏమిటా అని రుచి చూస్తోంది' అన్నాడు. బేజా

రెత్తిపోయి అతని వాళ్లోనించి వత్సలని ఒక్కలాగు లాగేసి అమ్మ దగ్గిరికి పంపించేశాను.

లీల: ఏం చేసినా. పిల్లల్ని తల్లిదండ్రుల దగ్గిర్నించి దూరంగా పెరగనివ్వడం మంచిదికాదు.

రమ: తండ్రి అట్లాంటి దౌర్భాగ్యుడైనప్పుడు !

లీల: తల్లి తనే తండ్రికూడా ఐ పిల్లల్ని కాపాడు కోవాలి.

రమ: మరి నేను ఇంటి దగ్గర ఎప్పుడూ వుండనవ్వేను.

లీల: అదే రమా ! పిల్లలకన్న, కాపరంకన్న మీటింగులూ, క్లబ్బులూ ముఖ్యం కావడమే విద్యావతులకు వొచ్చిన ముఖ్యమైన అనర్థం. భర్తకోసం కాకపోయినా పిల్లలకోసమన్నా మన స్వార్థం మరిచిపోవాలి.

రమ: (కోపంతో) అవునులే. మొగవాళ్లూ, ఆడ వాళ్లూ, శాస్త్రిలూ, పురాణాలూ, అన్నీ ఆడవాళ్లకు ధర్మాలు బోధించడమేగాని, ఆ మొగవాళ్లక బుద్ధి చెప్పే వాళ్లు ఒక్కళ్లూ లేరా ? చివరికి నువ్వూ అంతేనా లీలా ?

లీల: కాని మొగవాళ్ళు ధర్మాలు మీరుతున్నారనేది మనం ధర్మాలు మీరడానికి excuse కావటం న్యాయమా? (చాలా జాలిగా) రమా ! నీ కష్టం నేను feel అవడం లేదను కోకు. సుందర్‌ని నేనెరగను. ఎరిగివుంటేనా, నీకన్న ఇరవై రెట్లు చీవాట్లు పెట్టేదాన్ని అతన్ని. అవును, ఈ మగవాళ్లకి దిక్కులేని ఆడది మరీ చవక అయిపోయింది, ఏమనుకుంటా రో ? ఆడవాళ్ళు బొమ్మలనుకుంటారా. ఆడుకుని పారెయ్య టానికి ?

రమ : చిరిగిన పాత చెప్పు లనుకుంటారు.

లీల : సుందర్ చాలా మంచివా డంటారు స్నేహితులు రమా. ఎవరన్నా గట్టిగానచ్చేట్టు నీ point of view, నీ కష్టాలూ నీ హృదయానికి తట్టేట్టు చెపితే తప్పకుండా వింటాడని నా నమ్మకం.

రమ : ఏమీ లాభంలేదు, ఎన్నోసార్లు నేనే ప్రయత్నం చేశాను, reason కి వస్తాడేమోనని. అన్నీ అవకతవకగా జవాబు లిస్తాడు. ఆర్గ్యూ చేస్తే మాట్లాడడు. ఏం చేస్తావు ఇలాంటివాణ్ణి!

లీల : రమా! కృష్ణ అన్నట్టు అతన్ని అర్థం చేసుకోలేమేమో మనం!

రమ : మతిచెడ్డ వాళ్లని అర్థం చేసుకునే దేమిటి? నేను కాను. భూదేవికైనా అతనితో కాపరం చెయ్యటం దుస్సాధ్యం. నాకు పార్టీ ఇవ్వడం భయం. వాళ్ళ ఇళ్ళకి పోతేనీ, వాళ్ళని పిలవకపోతే ఎట్లా వుంటుంది చెప్పు. విధిలేక ఎవరినన్నా ఇంటికి పిలిచానా, ఆ సమయానికే సరిగ్గా, ఆ దాసీలని పెట్టుకుని అతనూ సిద్ధమౌతాడు. గ్రామ ఫోనుతో డాన్సులూ, బల్లమీద వైను సీసాలూ, తాగడాలు. తలెత్తడానికి చచ్చిపోయేదాన్ని, నేను విసుక్కుంటున్నానని తెలిసింది, అప్పటినించి ఎవరన్నా నా స్నేహితులు రాగానే, కూచున్న వాడు కాస్తా హఠాత్తుగా లేచి లోపలికి వెళ్లి పొయ్యేవాడు. వచ్చిన వాళ్ళు 'సుందర్ గారు ఏరీ?' అంటారు. తీసుకెళ్ళి చూపుదామంటే ఏ అవస్థలో ఉంటాడో! వాళ్ళ ప్రశ్నలకి ఏ అప్రాచకపు జవాబు

లిస్తాడో! తోటలో టీపార్టీ జరుగుతూవుంటే, అద్దాల గదిలోంచి పెద్ద సంగీతాలూ. గోలలూ వినపడతాయి.

లీల : అద్దాల గదేమిటి?

రమ: అది నిలువుటద్దాల గది. ఆ గదికి reflections అని పేరు. దాంట్లోనే ఈ జల్సాలన్నీ జరగడం. ఎందుకులే ఈ సొదంతా నీకు, చెప్పాలంటే చాలా వుంది.

లీల: చాలా interesting గా వుంది. ఓమాటు చూడా లనిపిస్తోంది.

రమ: అవును. వినేవాళ్ళకీ చూసేవాళ్ళకీ సర్దాగానే ఉంటుంది!

లీల: రమా! చిన్నప్పుడు ఎంత merry గా mischievous గా వుండేదానివో నువ్వు! ఇప్పుడు నీ Bitterness చూస్తే ఆ రమేనా అనిపిస్తుంది. రమా, నీ ఫ్యామిలీ సంగతి తెలుసుకుంటే నాకు దిగులేస్తోంది. భర్తని వొదిలి aimless గా float అవడమంత దరిద్రం ఇంకోటి లేదు. పైగా ఇద్దరు పిల్లలూ! కాదు రమా! For good or bad అతను నీభర్త, నీపిల్లల తండ్రి. నీవు adjust కావటానికి నిశ్చయించుకుంటే, నేనూ కృష్ణా అతనితో serious గా మాట్లాడి ఈ misunderstandings పోగొట్టే భారం మాది. రేపు మద్రాసు వెళ్లినప్పుడు, నీ కెందుకు, అతన్ని కలుసుకుని సరిచేసి వస్తాను చూడు.

రమ: ఆఁ. ఇట్లాంటి trials చాలా ఐనాయి. మన పార్వతి husband.........

(చాలామంది visitors స్త్రీలు వచ్చారు.)

తెర

## నాలుగో రంగం.

సోమవారం పొద్దున్న ఎనిమిదిన్నర. సుందర్ ఇంటో డ్రాయింగ్ రూం. గోడలకి గొప్ప చిత్రాలు. బల్లమీద అపరూపమైన పెద్ద వాజులో రక్తపురంగు గులాబీ పువ్వులు. కింద తివాసీమీద ఆరి పోయిన హుక్కా, కంజరీ, సితార్, వాడిపోయిన పూల దండలూ, పళ్లెంలో తమలపాకులూ, జాజికాయలూ ఉన్నాయి. గదిమూల కనపడకండా Palm వెనుక రేడియోలోంచి సన్నగా, దూరంగా ఆర్గన్ వినపడుతోంది.

లీలగదిలోకి వచ్చి చుట్టూ చూచి దిగ్భ్రమచెందుతుంది. ఆ ఎర్రని గులాబీపూలు ఆమెకళ్లని కట్టేశాయి. చప్పున వెనకాలనించి, "ఏ కోన్ ఆజ్ ఆయా సబేరే సబేరే" అని పంకజమల్లిక్ పాట రేడియోలో ప్రారంభమయింది. లీల రేడియో చూడక ఎవరో పాడుతున్నారనుకుని అట్లా నుంచుని పోయింది. ఎటూ తోచక ఆ మాటలేవో తనని ఉద్దేశించి అంటున్నారా? అనుకుంటోంది. వెనకాల ఇందిరా, ప్రేమా వొచ్చి గుమ్మంలో నుంచున్నారు, లీల పోజునీ, అందాన్నీ కలిపి ఆనందిస్తూ హఠాత్తుగా ఇందిర పకపకా నవ్వింది. లీల చూసింది. ఇందిరా ప్రేమా లోపలికి వెళ్లారు. అమీరా తొంగి చూసింది.

ఇందిర: అమీరా, సుందర్ ఏడీ?

అమీరా: వస్తారు కూచోండి.

[అమీరా లీలవంక చాలా ఇష్టంగా చూచి వెల్కం చేస్తూ వెళ్లి పోయింది.]

లీల: ఎవరూ?

ప్రేమ: అమీరా.

ఇందిర: దాసీ.

ప్రేమ: దాసి! లీలా, ఈ యింట్లో నౌకర్లు లేరు, స్నేహితులు తప్ప.

[లీల ఇంకా పాట వింటోనే ఉంది. ఆ కంఠం మనసుని వేరే పనికి వదలదు.]

ఇందిర: ఏమంటావు?

లీల: ఏమిటి!

[పాట ఆగింది. లీల ఆగిన పాటనే ఇంకా వింటోంది.]

ఇందిర: ఈ గది!

లీల: నీ ఫ్రెండ్ చాలా eccentric man లాగా కనిపిస్తున్నాడు. రమ వర్ణించినట్టుగానే ఉంది.

ఇందిర: వినేవాళ్లు ఉంటేసరి, రమ ఎన్నైనా చెపుతుంది.

[రేడియోలో ఎవరో బిగ్గరగా మాట్లాడుతున్నారు.]

లీల: ఇందూ! ఆ రేడియో ఎక్కడుందో, దాని గొంతు నొక్కదూ! (ఇందిర రేడియో ఆపేసి వచ్చింది.) ఏడీ మీ ఫ్రెండ్ రాడేం?

ఇందిర: మహాపురుషుల దర్శనం సులభంగా అవుతుందీ!

[అమీరా టీ తీసుకువచ్చింది. లీల అమీరావంక చూస్తోంది, ఇదేమి నౌకరా! అని. అమీరా వెళ్లిపోతోంది.]

ప్రేమ: వెడతావేం? టీ తాగు మాతో.

[అమీరా కూచుని టీ కలుపుతోంది. లీలకి ఆ situation ఏమీ బాగుండలేదు. లోపల్నుంచి నీళ్ల splashing వినపడుతోంది. హుషారైన పాటలతో సహా. "ఏ కోన్ ఆజ్ ఆయా సవేరే సవేరే." అనే పాటే. మళ్లీ లీల తలతిప్పి వింటోంది.]

లీల: ఎంతమంచి కంఠం!

ప్రేమ: సుందర్ స్నానం అది లీలా!

లీల: మళ్లీ రేడియో అనుకున్నాను.

ఇందిర: ఎన్ని గంటలో అట్లా స్నానం చేస్తోనే వుంటాడు, తక్కిన సంగతులన్నీ మరిచిపోయి.

లీల: ఈవాళా అంతేనా! బోలెడు షాపింగ్ ఉంది. నేను వెయిట్ చేయలేను. ఇంకోసారి—(అని లేస్తోంది.)

అమీరా: వెళ్లకండి, నేను తీసుకొస్తాను తొరగా. టీ తాగెయ్యండి.

[చిన్న కుక్కపిల్ల పరుగెత్తుకుంటూ వచ్చింది. ప్రేమ కుక్కపిల్ల నెత్తుకుని ముద్దుచేస్తూంది. తక్కిన వాళ్లందర్నీ మరిచిపోయి. ఇందిర తివాసీమీద కూచుని సితార్ టింగ్ టింగ్ మనిపిస్తోంది. ఆ 'టింగ్' శబ్దం విని, కొంచెం ఉడుకున్నవాడల్లా "ఏ కోన్-" అని మళ్లీ పాడుతున్నాడు లోపల్నుంచి.]

ప్రేమ: (కుక్కతో) లూ లూ! పిచ్చి, నాముద్దు లూ లూ! మూతి నాకవద్దని ఎన్నిసార్లు చెప్పాను డార్లింగ్! మరి నువ్వుకూడా కాలేజీ స్టూడెంట్సులాగా behave చేస్తే ఎలాగ!

సుందర్: (లోపల్నుంచి) ఏ కోన్ ఆజ్ ఆయా, అమీరా!

[అమీరా చప్పున టీకప్పు కిందపెట్టి 'ఆలీహూ(' అంది. సుందర్ లోపల్నించి 'టవెల్ టవెల్' అని పాడుతున్నాడు. అమీరా వెళ్లింది.]

ఇందిర: ఎప్పుడూ ఏదో ఒకటి మరిచిపోయి కాని పోడు. ఒకప్పుడు లుంగీ తీసుకెళ్లడు. కట్టుకున్నాననుకొని అట్లానే వచ్చేస్తాడు.

[లీల బెదురుతోంది.]

లీల: కొంచెం అమీరాని చూడమను, ఇవ్వాళ లుంగీ తీసుకెళ్ళాడో లేదో!

[ఇందిర నవ్వుతోంది.]

ఇందిర: ఏం భయం లేదు కాని, నువ్వు ఇట్లా వచ్చి ఒకసారి సితార్ అందుకో.

లీల: ఇప్పుడు కాదు.

ఇందిర: వీల్లేదు. మళ్ళీ సమయం దొరకదు, అతను వచ్చే లోపల...కొంచెం...

[లీల తివాసీమీద కూచుని సితార్‌మీద రెండు స్వరాలు వెయ్యగానే లోపల పాట చప్పున ఆగిపోయింది. లీల తన పాటలో నిమగ్న మయింది.

రెండు నిమిషాల్లో సుందర్ వచ్చి గుమ్మంలో ఆగి నుంచుని వింటున్నాడు. అతన్ని గదిలో వాళ్లు చూడలేదు. అతను ముప్ఫయి యేళ్ల లోపువాడు. సన్నగా, పొడుగ్గా fair గా. Bob లాంటి wavy hair. కలలు కనే కళ్లు. అతని బట్టలు రమ వర్ణించి నట్టే ఉంటాయి. ప్రేమ వాళ్లో 'లూలూ' సుందర్‌ని చూసి వెళ్ల డానికి ప్రయత్నిస్తో అరిచింది. లీల సితార్ క్రిందపెట్టి నుంచుంది.

సుందర్ చిరునవ్వుతో లోపలికి వచ్చాడు. లీల సుందర్‌నించి కళ్లు తిప్పుకోలేక పోతోంది.]

సుందర్ : ఆలిస్యం చేశానా ?

ఇందిర : (లీలని చూపి) సుందర్ ! ఈమె ఎవరో కనుక్కో ?

సుందర్ : ఓ గొప్ప గాయకురాలు.

[లీల నవ్వింది]

ఇందిర : సరిగా చెప్పు సుందర్ !

సుందర్ : (లీల కళ్ళల్లోకి చూస్తో) అంతకన్న ఆమె సంగతి తెలీ వలసింది ఏముంది ?

ఇందిర : మిసెస్ కృష్ణ...నా మిత్రురాలు.

సుందర్ : మీారు కృష్ణ...(ఆశ్చర్యపడుతో యోచనగా నుంచున్నాడు. కొంచెం తెప్పరిల్లి) నుంచునే వున్నారు.

[లీల కూచుంది. ఇందిర గది అంతా తిరుగుతోంది. సుందర్ ప్రేమని చూసి ఆమె దగ్గరికి వెళ్లాడు. చిరునవ్వుతో ప్రేమని చాలా దయగా చూస్తున్నాడు. ప్రేమ గొప్ప సంతోషంతో నవ్వుతోంది. లూలూ అతని మీదికి దూకింది. లూలూను ఎత్తుకుని నుంచున్న ప్రేమ భుజం చుట్టూ చెయ్యేసి, గులాబి పువ్వుల్ని చూస్తో వాళ్లిద్దర్నీ మరిచిపోయినాడు. లీలకి కోపం తెచ్చుకోవాలో లేదో తెలీటం లేదు.]

లీల : కృష్ణ మిమ్మల్ని అడిగినానని చెప్పమన్నాడు.

[సుందర్ తన ఉపేక్షని గ్రహించి లూలూని ప్రేమకిచ్చి లీల పక్కన వచ్చి కూచున్నాడు. ఇంత దగ్గిరిగా కూచున్నాడేమా ! అనుకుంటోంది లీల.]

సుందర్ : నన్ను చూడ్డానికి వచ్చారా మీరు?

[లీలకి జవాబు దొరకదు]

లీల : లేదు పని వుండి వచ్చాను మెడ్రాసు. ఎప్పణ్ణించో కృష్ణ మిమ్మల్ని నాకు పరిచయం చెయ్యాలని కుతూహల పడుతున్నాడు. ఇప్పటికి లభించింది.

[Nurvous గా Hand bag మీద వేళ్ళని ఆడిస్తోంది.]

ఇందిర : (గది ఆ మూలనించి) అన్నట్టు సుందర్! లీల బ్రాడ్ కాస్టు చెయ్యడానికి వచ్చింది.

సుందర్ : ఓ.

[లీల ఆ ఓ. కి అర్థం యోచిస్తోంది.]

లీల : రమ వొచ్చింది మా యింటికి.

[సుందర్ మాట్లాడడు. లీల rest less గా కళ్లార్పుతుంది]

లీల : (అతన్ని మాట్లాడించాలని) చాలా జబ్బుగా బల హీనంగా వుంది, పాపం! rest తీసుకోడానికి రాజమండ్రి వెడుతున్నానని చెప్పింది నాతో!

సుందర్ : మీతోనా!

[లీల ఆలోచిస్తోంది.]

లీల : చిన్నప్పుడు చాలా frank గా అన్ని సంగతులూ చెప్పుకునే వాళ్లం మునుపు. మరి ఇప్పుడు ఎంత మారిందను కున్నారు ఆమె మనస్సు.

[జూలేకా వొచ్చింది. తొమ్మిదేళ్లు. సన్నగా సుందర్ లాగు ఉంది. గాను మంచులో తడిసింది. నిన్నటి water-colour మరకలు అట్లాగే వున్నాయి. అనేకరకాల పువ్వులు అల్లరిగా గుచ్చిన

పెద్ద దండ పట్టుకుని వెనకాలగా వచ్చి సుందర్ మెళ్లో వేసింది. సుందర్ చేతులు వెనక్కి చాచి జులేకాని పట్టుకుని, తల్లకిందులుగా ముందుకి తీసుకున్నాడు. లోపల జూలేకా ఎవరు ? అంది.]

సుందర్ : ఎవరో fairy. ఓ fairy నిన్ను చూడనీ !

జూలీ : (లీలని చూసి) హల్లో, నేనే జూలీ.

లీల : నేను——

సుందర్ : గొప్ప artist.

ఇందిర : రమ class mate.

ప్రేమ : జూల్సు ! నువ్వు కనపట్టం లేదని నీ లూలూనా చేతిని కొరుకుతోంది...వాగులుతున్నా లూలూ, Behave well. charming visitors వున్నారు.

[లూలూ లీల వొళ్లోకి దూకి, దాటి జూలీ వొళ్లోకి దూకింది.]

జూలీ : mannerless goose ! apologise to the fair lady !

ఇందిర : (హిందూ చూస్తూ) జూలీ, రమా fancy, ప్యారీ, అందరూ వీళ్ళ యింటో దిగారుట బెజవాడలో.

లీల : ప్యారీ fancy ఎవరు ?

జూలీ : మరి రమ నెరుగుదు నన్నారు ? వాళ్ళని రమ (అసహ్యంతో imitate చేస్తూ) మురళీ, వత్సా, అంటుంది.

[ఇందిర రేడియో తిప్పుతుంది. హమీర్ హాన్సేన్ సారిండా వినపడుతుంది.]

లీల : (జూలీతో) నీవు ఏం చదువు కుంటున్నావు ?

జూలీ : కథలూ, నాటకాలూ, ప్రస్తుతం మీటర్‌లింక్.

ఇందిర : (ఆ సంభాషణ తప్పించడానికి.) జూలీ ! లీల, రేడియోలో పాడుతోంది.

[రేడియోలో వింటో జూలీ జవాబు చెప్పలేదు, సంభాషణ ఆగింది. ఇందిర ఏం తోచక అటూ ఇటూ తిరిగి caram బోర్డు మీద coins అమరుస్తుంది అందరి వంకా చూసింది, ఎవరన్నా ఆడేటట్టు వున్నారేమోనని. పక్క పిల్లను పిలిచి ప్రేమ ఆడుకుంటోంది. అప్పుడప్పుడు దాన్ని ఆడిపిస్తూంది. లీలా సుందర్ అంతసేపు ఒకరి presence ఒకరు feel అవుతున్నారు.]

ఇందిర : జూలీ! కారెమ్స్ ఆడతావా ?

[జూలీ వెళ్ళింది. ఆడుతున్నారు.]

జూలీ : ఇందిరా! నువ్వుకూడా సాయంత్రం మాతో బీచికి రావాలి. నువ్వు లేకపోతే మాకేం తోచదు.

ఇందిర : జూలీ నీకు ఆటమీద మనసు లేనట్టుంది.

లీల : (సుందర్‌తో) జూలీకి ఆడుకునేందుకు ఎవరూ పిల్లలు లేరు గావును, మన పిల్లలు వెళ్ళిపోయినంతరవాత!

ఇందిర : లీలా! నీ పిల్లల్ని తీసుకురాలేదేం ?

[సుందర్ చప్పున తలెత్తి లీల వంక చూస్తున్నాడు. అది చూసి లీల అతని వంక చూసింది.]

సుందర్ : పిల్లలా!

లీల : ఏం ?

సుందర్ : మీకు పిల్ల లున్నారా ?

ఇందిర : నీకు తెలీదా ఏం సుమా. కృష్ణకి పిల్లలున్నారని!

సుందర్ : ఆ, అవును. కృష్ణ భార్య కదూ!

ఇందిర : సుందర్ నీ వీమతి మరుపుతో ఇన్నాళ్ళు ఎట్లా బతికావా అని ఆశ్చర్యం. సరే కాని లీలా! చాపనన్నా తీసుకు రావలిసింది నువ్వు!

లీల : వాళ్లు రామన్నారు. తోచదట వాళ్ళకి ఈ పట్ట ణంలో.

ఇందిర : కృష్ణా అదే అంటాడు.

లీల : (చుట్టూ చూస్తూ సుందర్‌తో) ఎంత lonely గా వుంటారో మీరు ?

ప్రేమ : సుందర్‌కి వంటరితనమే యిష్టం.

లీల : (సుందర్‌తో) అవునా ?

సుందర్ : మీరందరూ వచ్చారా? ఎంత సంతోషంగా వుంటుం దనుకొంటాడు నాకు, మీరు నాకోసం వచ్చారని! కాని లోపల మాత్రం మీరు ఎప్పుడు వెళ్లిపోతారా అని పిస్తుంది, మీరు వెళ్లేదాకా.

లీల : (సోఫాలోంచి లేచి నవ్వుతో) అయితే వెలవు.

సుందర్ : పూర్తిగా విని మరీ వెళ్ళండి.

[లీలని కూర్చోపెట్టాడు. జూలీ ఇందిరా ఏదో గోల చేస్తు న్నారు. ప్రేమ కుర్చీని ఆనించి లీలనీ సుందర్ని చూస్తుంది detached గా]

సుందర్ : అంటే మీమీద అయిష్టం కారణం కాదు. మీమీద వున్న అమితమైన ఇష్టంచేత. మీరు ఉన్నంత సేపూ మీమీద ఎంత యిష్టమో అది dream చెయ్యడానికి వ్యవధి వుండదు. మీరు వెళ్లిపోయిం తరువాత మీమీద అందమైన కలలు కంటాను.

[లీల అర్థంకాక ఆలోచిస్తోంది.]

సుందర్ : ప్రేమకి అర్థమవుతుంది.

లీల : ప్రేమకా? అంటే......

ప్రేమ: వాస్తవం కన్నకలలే ఆనందం.

శీల:

(అతనివంక [illegible]) మీ సంగతి, తన side [illegible] చెప్పిందని తెలుసుకదా మీకు?

[సుందర్ చిరునవ్వు నవ్వుతున్నాడు]

శీల: మీతో నా friend కోసం పోట్లాడ్డానికి వొచ్చానని కూడా తెలుసునా?

సుందర్: నేను మీతో పోట్లాడను.

ప్రేమ: [illegible] నువ్వు [illegible]!

[[illegible]]

సుందర్: ఫోటో[illegible] [illegible]!

శీల: [illegible] ?

ఇందిరా: [illegible] సుందర్ ప్రపంచానికి [illegible] ఎందుకైనా [illegible]. [illegible] ఇతను ఫోటో[illegible]. [illegible] పాటలు ప్రారంభం.

ప్రేమ: ఇందిరా నువ్వా ఇక్కడే [illegible].

ఇందిరా: [illegible] పట్టుకుని [illegible] ఇక్కడికి—[illegible] అంతా వేస్తు [illegible]. [illegible] వెడదాం. ప్రేమా! నువ్వు వస్తున్నావా?

[illegible]: [illegible] వెళ్ళిపోతున్నారా!

[[illegible] మొహం పెట్టింది.]

ఇందిరా: సాయంత్రం[illegible]కి రావడం మరిచిపోకూ. ఈమెని కూడా తీసుకురా. అందరం కలిసి బీచికి వెడదాం.

ప్రేమ: జూలీ, నీ కెందుకు, నేను వీళ్ళందర్నీ పోగుచేసు కొస్తాగా!

ఇంది: ఏం లీలా! సాయంత్రం వస్తున్నాంగా!

లీల: All India women's Association మీటింగు ఎల్లా miss కావడం ఇందూ, తీరం మద్రాస్ వచ్చి!

జూలీ: (లీల అంత అసహ్యాప్పు మనిషి అని నమ్మ లేక) మీటింగు కా! నీ రు మీటింగులక వెడతాంగా!

[లీల నిదానంగా జూలేసా వొంక చూస్తోంది.]

సుందర్: జూలీ! పాపం! (లీలని wound చెయ్యవొద్దన్న భావంతో అంటాడు)

జూలీ: (లీలతో) excuse me కాని...

ఇందిర: వెళ్ళివస్తాం సుందర్, జూలీ!

[ఇందిరా, లీలా, ప్రేమా వెళ్లారు. సుందర్ అట్లానే కూచున్నాడు జూలీ అతనిపక్కకి చేరింది.]

జూలీ: ఏమిటి ఆలోచిస్తున్నావు? లీల మంచి ఆమె కదూ! ఆమె ఎప్పుడూ కనపడుతూ వుంటా లని వుంది.

[సుందర్ సితార్‌ని పైకి తీసుకుని వాయించి సోమరి స్వరాలు మీటుతున్నాడు. ఓ నిమిషంలో ఆ సోమరిస్వరాలు అప్రయత్నంగా, 'సుందర నారీప్రియ తమ ప్యారీ'గా మారాయి. రెండు నిమిషాల తరవాత లోపలనించి దూరంగా అమరాకంఠంతో ఆ పాటని అందుకుంది.]

## అయిదో రంగం

అదేరోజు సాయంత్రం. జనసమ్మర్దంలేని బీచ్. సుందర్, లీలా, జూలీ, ఇందిరా, ప్రేమా కూచునివున్నారు. వాళ్ళ Portable Radio లోంచి "జావో జావో హే మేరీ సాధూ" అని వినపడుతోంది. సుందర్ ఎక్కడో చూస్తున్నాడు. ప్రేమా ఇందిరా యిసికలో ముగ్గులువేస్తున్నారు. జూలీ ఒళ్లో లూలూ పడుకుని వుంది. లీలా జూలీ ఊయంపుల్ల ఆడుతున్నారు.

లీల: (జూలీతో) నాకూ ప్రభాకర్‌కూడా ఒక కుక్కపిల్ల కావాలిట, నేను వెళ్ళేటప్పుడు కుక్క పిల్లని తీసి కెళ్ళక పోయినా, నాపని అయిపోయినట్టు నాకేం!

జూలీ: నీకూ పంపసూత్రం అడగమా!

లీల: దానికి పిల్లులమీద యిష్టం.

జూలీ: నాకూ ప్యారీకికూడా.

లీల: ప్యారీ అంటే నవ్వొస్తోంది!

జూలీ: అసలు నాన్న ప్యారీకి గుల్నార్ అ...అని పెడితే, రమకి నచ్చలేదట, తురక పేరని.

లీల: మురళీక!

జూలీ: ఫాస్సికా! సలీం అని పెట్టాము.

[జావో, పరమేశ్వరుకో అంటోంది రేడియో। సుందర్ ఆయోమయంగా లేచి సూర్యాస్తమయంలోకి నడిచి వెళ్లిపోతున్నాడు.]

ఇందిర: (అతని వెంట వెళ్లడానికి లేచి దయగా, తక్కిన వాళ్ళతో) వెర్రిలో పడ్డాడు.

[సుందర్, వెనక ఇందిరా వెళ్ళిపోయినటు. లీల ఇబ్బందిగా చూస్తుంది.]

జూలీ: (గమనించి) నాన్నకి ఒక టే Moods. ఒకప్పుడు సరదావిడిగా నవ్వుతో ఇంటిని నింపుతాడు. చాలాసార్లు దిగులుగా మూలల కూచుంటాడు. నాన్న దిగులు భరించలేను.

[ప్రేమ ఇసకలోపడుతున్న బొనిరాగాలు వింటుంది.]

లీల: ఎందుకు ఆ దిగులు ?

జూలీ: ఎందుకో నాన్నకే తెలీదు.

లీల: రమ వెళ్ళిందనా ?

జూలీ: ఎబ్బే! రమ వున్నప్పుడు దిగుల్లేం, చిరాకులు కూడా ఎక్కువ. ఎందుకు మనుషులు ఇంకొకళ్ళని బాధించాలని చూస్తారో నాకు తెలీదు.

లీల: ఏం బాధిస్తుంది రమ !

జూలీ: (ఇనోసెంటుగా) ఆమె ఇష్టప్రకారం నాన్నని వుండమంటే ఎల్లా వుండకలడు పాపం!

లీల: ఏం? మీనాన్న వుండడు దూ ?

జూలీ: అప్పుడప్పుడు వుంటాడు. ఉన్నప్పుడు నాన్నని చూస్తే మరీ దిగులేస్తుంది. నాన్న, నాన్నకా జనిపిస్తుంది.

[జూలీ emotion ఎక్కువవుతుంది.] నాన్నని ఏడిపించే వాళ్ళని చూస్తే నాకు చంపాలనిపిస్తుంది. (కన్నీళ్ళతో) నేను పెద్దదాన్ని కానీ!

[లీల జూలీని ప్రేమగా దగ్గరికి తీసుకుంది. ప్రేమ, జూలీ emotion న్ని గ్రహించి తప్పించాలని లేచింది.]

ప్రేమ: ఏమిటో కూచోడం, లాటన్నా ఆడకుండా! వాళ్ళేరీ!

లీల: అదుగో (దూరంగా చూపించింది.)

ప్రేమ: లాక్కొస్తాను.

[వెళ్ళిపోయింది జూలీ ఇంకా emotional pitch లోనే ఆలోచిస్తోంది]

జూలీ: మా అమ్మ వుంటేనా!

లీల: (కష్టంగా) లేదా?

జూలీ: వొచ్చే నెల వొస్తానని వ్రాసింది. అమ్మ మిమ్మన్ని చూస్తే అసలు వొదిలిపెట్ట దనుకుంటాను.

లీల: అందాకా నేను వుండనుగా!

జూలీ: ఉండరూ? అల్లాఐతే మా అమ్మని చూడరన్న మాట!

లీల: మరి మీ అమ్మ నీతో ఎందుకు వుండదూ?

జూలీ: (తనూ ఆలోచిస్తో) అమ్మా! అమ్మ...

[ప్రేమగోలగా ఇందిరనీ సుందర్ని లాక్కొచ్చింది]

ప్రేమ: జూలీ, రా.

[లీల ఒక్కగంతేసి లేచింది.]

లీల: వెయ్యండి. లాటు వెయ్యండి.

[ఇందిరా. ప్రేమా ఆశ్చర్యంతో చూస్తున్నారు. లీల అసలు ఆట టానికి వొప్పుకుంటుంది అనుకోలేదు వాళ్ళు. అందరు లాటు వేస్తున్నారు. లూలూ మొరుగుతోంది. లాటుకి లీల సుందర్ చెయ్యి పట్టుకోవలసి వచ్చినప్పుడు సందేహించి, వాళ్ళ ఉత్సా

హంలో సిగ్గుపడి, దులుపుకుని, అతని చెయ్యి natural గా పట్టుకుంది.]

జూలీ: ప్రేమదొంగ...వన్, టూ, త్రీ.

[పరుగెత్తింది. ఆడుతున్నారు. ప్రేమ పెరుగుతోంది. అందరూ నలుదిక్కులా పరిగెత్తారు. ఓడమీద పాపే తేలియో ఒప్పు ఏమీలేదు. హారీన్ షికాయిపోరో వాళ్ళాడు. అతను నిలుచున్నాడు అలా. కళ్లలో Prophetic gleam కాని వేషంలో Ordinary worker. ఆదే మనుషుల్ని వాళ్ళ సిష్యుల్ని గొప్ప mental height నించి చూస్తున్నాడు. టాగోర్ పద్యం జ్ఞాపకం వచ్చి చదువుతున్నాడు. మధ్య మధ్య ఆడేవాళ్లు అతన్ని గమనించక పోయినా ఒక్క రవ్వ వినపడి పరిగెత్తుతున్నారు ఎటో.

అతని దృష్టి వాళ్లు ఆడే వొడ్డున ఇసిక గూళ్ళమీదా, గవ్వల మీదా, ముగ్గుమీదా వాళ్ళ తలంలోంచి రాలిన పుష్పాలమీదా నిలుస్తుంది.

On the sea shore of endless worlds the children meet with shouts and dances. They build their houses with sand and they play with empty shells. Children have their play in the sea-shore of worlds. The sea plays with children, pale gleams the smile of the sea-beach on the sea shore of endless worlds children meet.

కలలు కంటో వెళ్లిపోయినాడు.

సుబ్బరామయ్య అట్లా ఓచి వెంబడి నడుస్తో వెదుతున్నాడు. ఎవరో ఎదిగిన ఆడవాళ్లు పరిగెత్తడం అసహ్యించుకొంటో...., సుబ్బరామయ్యని సులభంగాimagine చేసుకోవచ్చు.

ఆటలో పరిగెత్తుతో ఎదురుగుండా సుందర్ వొచ్చాడు. సుబ్బ రామయ్య అతన్ని గుర్తించి నిర్ఘాంతపోయి చూస్తో, manners మరపక, నమస్కారమండీ, మిస్టర్ సుందర్‌గారూ! అన్నాడు. సుందర్ గంలేక ఆగాడు.]

సుబ్బరామయ్య: మీరు నన్నెరగరు కాని, నేను మిమ్మన్ని ఎరుగుదును.

సుందర్ : (విన్నాడో లేదో కాని) అ, అ, అవును అవును.

[అంటో తప్పించుకుంటున్నాడు. సుబ్బరామయ్య విడవ దలుచుకో లేదు.]

సుబ్బరామయ్య : (సుందర్‌ని అడ్డగిస్తో) కమలాలయ షూటింగ్ పూర్తి అయిందా అండీ!

సుందర్ : నేను న్యూస్ పేపర్ చదవనండీ!

సుబ్బరామయ్య : అది కాదండీ! కమలాలయ—

సుందర్ : కమలాలయ ఎవరు! ఆమె ఎందుకు షూట్ చేసుకుందో నాకు తెలీదు.

[ప్రేమ వెనకాలే పరుగెత్తుకొచ్చి సుందర్ వీపుమీద గట్టిగా కొట్టింది. సుందర్ చప్పున కూచున్నాడు.]

ప్రేమ : (బిగ్గరగా నవ్వుతో) సుందర్, out! పట్టు వొన్,

సుందర్ : నేను అలిసిపోయినా నబ్బా! నేనింక కొంచెం రెస్టుతీసుకోవాలి.

ప్రేమ : వీల్లేదు.

[ఇందిరా లీలా వొచ్చారు.]

సుబ్బ : నేను వెళ్లి వొస్తాను. ఇది చాలా గొప్పదినం... మీ దర్శన...

**సుందర్** : నా బదులు ఈయనే ఆడతారు.

**సుబ్బ** : తమ దర్శనం అయింది ఇన్నాళ్ళకి...మిస్టర్...

**లీల** : Very good.

**సుబ్బ** : మిస్టర్ సుందర్. నేను...

**ప్రేమ** : Come on you పిల్కర్ .

[సుబ్బరామయ్యగారి చెయ్యి పట్టుకుంది. సుబ్బరామయ్య లీలని గుర్తించాడు.]

**సుబ్బ** : మీరు ఎప్పుడు వచ్చారు ?

**ప్రేమ** : ఒన్, టూ...

[లీల పరిగెత్తుతోంది.]

**ప్రేమ** : త్రీ...

**సుబ్బ** : మిసెస్ లీలగారూ! మీరు నన్ను మరిచిపోయి నారేమో...

[అంటో లీల వెంబడి వెడుతున్నాడు. లీల తనను పట్టుకోడానికి వస్తున్నాడని పరిగెత్తుతోంది]

**జూలీ** : అట్లా వాక్కళ్ళనే పట్టించుకూడదంటోయ్, మిస్టర్ పిలకర్.

[అని వెనకనించి ఒక్క తోపు తోసింది. యూయూ మొరుగుతూ అతనిమీద పడ్డది. సుబ్బరామయ్య సుందర్ శరణు చొచ్చాడు.]

**సుబ్బ** : ఆమె లీలగారు కదండీ !

**సుందర్** : అయితే...

**సుబ్బ** : నేను ఎరుగుదును లెండి.

**సుందర్** : (కేక వేస్తో లీలతో) ఏమండీ! మిమ్మన్ని ఈయన ఎరుగునట!!

[ప్రేమా, ఇందిరా వొచ్చారు]

ప్రేమ : ఏమండీ, నన్నెరగరా.

ఇందిర : ఏమండీ, మీరు నన్నెరగరుగానీ, మిమ్మన్ని నేనెరుగుదును.

[లీల లోపల్నించి ముందు నన్ను తాకమనండి, తెలుస్తుంది పని, అంటోంది]

సుబ్బరామయ్య : (అప్పటికి hurt ఐ) మిస్టర్ సుందర్ గారూ శలవు.

సుందర్ : (వెనక బిగ్గరిగా) కమలాలయని షూటు చేసే శారండీ, పాపం!

[సుబ్బరామయ్య మాట్లాడకుండా వెళ్లాడు]

ఇందిర : ఎవ రాయన సుందర్!

[లీలా జూలీ వొచ్చారు]

సుందర్ : ఆయన లీలగారి friend.

లీల : నా friend!!!

ప్రేమ : (సుందర్‌తో) చెప్పుదూ.

సుందర్ : ఏమో, నాకు తెలీదు. ప్రేమా, అన్యాయంగా బెదిరించేశావు ఆయన్ని పాపం! ఏం మాట్లాడాలని వొచ్చాడో నాతో!

ప్రేమ : నేనా పైగా! ఏమ్రా చూడండి! నువ్వేకదూ!

సుందర్ : అసలు నిన్ను చూసేప్పటికే బెదిరాడు.

లీల : నా సంగతి ఎందుకు ఆయనకి మధ్య!

సుందర్ : ఊరుకోండి. మనుషులందరూ ఎవరి పనులువాళ్లు చూసుకుంటే బాగుపడుతుంది. లోకం. కాని చూసుకోరు.

జూలీ : ఆయన నీ స్నేహితుడా, నాన్నా !

సుందర్ : ఏమో ! ఆయన మొహం ఎన్నడూ చూడ లేదు. చూడ్డం నాకు బాగుండదు. నా అదృష్టం సరిగా వుంటే ఇంకచూడనేమో బహుశా.

[సుందర్ చాలా మాట్లాడినట్టు అలిసి, ఇసికలో పడుకుని బొమ్మలు గీస్తున్నాడు. జూలీ లీలా గవ్వలు ఏరుతున్నారు.]

జూలీ : (ఒక గవ్వ ఏరి) ఇట్లాంటి అంచు చీరెకివుంటే ఎంత బావుంటుంది ?

ఇం: (wrist watch చూసి) మీటింగు సంగతేమిటి, లీలా!

లీల : పోదూ పాడు meet ing! అబ్బ! వాళ్ల మొహాలు !

జూలీ : రమకి మీటింగులంటే ప్రాణం !

లీల : మీకూ సుందర్ !

సుందర్ : భయం.

ప్రేమ : భయం దేనికి ?

సుందర్ : నన్ను పాడమంటారని.

ప్రేమ : నువ్వే భయం వుండకూడదంటావే!

ఇందిర : అదికాదు ప్రేం ! సుందర్ని పాడమంటే ఇతనది Compliment కింద తీసుకుని, వాళ్లని పొగుడుతాడేమో అని ఆశ. అంతేకాని, ఇతని సంగీతంమీద ప్రేమవల్ల కాదు.

లీల : ప్రతివాడు తన గొప్ప exhibit చేసుకోనేవాడు తప్ప, ఇతరుల్లో art ని appreciat e చెయ్యగలవాడు ఈ తెలుగు దేశంలో లేడు కదు !

ప్రేమ : never mind, లీలా, ఆ idiots అంతే. (రేడియోలో శ్రావ్యమైన సంగీతం ప్రారంభించింది.)

సుందర : ...కు పాడ...టానికి ఏ మాత్రమూ అభ్యంతరం ... పాట్లేం ... మొదలు పెట్టగానే, ప్రపంచాన్ని మరిచి ... ఎక్కడవాళ్లు వి...ంటున్నారో, విసుక్కుంటున్నారో, ... ప్పుడు నా ...కే భయం వేస్తుంది. ఇది లోక ... పోతాను.

... భులు , నువ్వు పాడుతో వుంటే, ... కాళ్ళముందు మోకరించా ...

[... పడి...గ ...డు. జూలీ అతని దగ్గిరకూచుని, ...]

... : ... పాట పాడు..., సుందర్.

... : ... గొప్ప సంగీతం వినపడ్తోంది, విందాం.

[... పోయి. ఇంగ్లీషు వార్త వినపడుతోంది. ... పంకచూస్తా... ఆశగా, పాడతాడేమోనని. ... చూసి disappoint అవుతారు.]

... నవ్వు లేదుకుండా ...మా ?

... : ... దిగుదాం, ప్రేమా నువ్వురా.

[... జూలీ, ప్రేమా వెళ్లిపోయి...నారు]

... : (...లీలపెళ్ళిన వేవ్వు ... స్తో) లీల చాలా సర దాగా ...ంటుంది. నువ్వు చూడా...లి ఆమెని, వాళ్ల ఇంటో ఎప్పుడు ...ల్లలతో ఆడుతో వుంటుంది, తనూ చిన్నపిల్లలాగ. ఆమె ఇంట్లో ప్పుడుంటే, ఏదో మాధుర్యంతో నిండినట్టు వుంటుంది. ... చూడు, ఆమె ...ల్లా అతుక్కుపోయిందో! కృష్ణకి ఆమెతో తీరిగ్గా మాట్లాడానికి సరిగా ఐదునిమిషాలు

దొరకవు. కాని ప్రతినిమిషం అతని దగ్గర [illegible]
ఏమిలోపం కలుగుతుందో అని, చిరునవ్వు [illegible]
కూచుంటుంది—అతను ఎంత [illegible] .

సుందర్ : మరి ఈమె వొచ్చేస్తే కృష్ణకి [illegible]
మైవుండాలి.

ఇందిర : ఏమోలే! అతని మనసు [illegible]
కన్నా, కాంగ్రెసు పనిమీద వున్న దనిపిస్తుంది.

సుందర్ : ఇదివరకు ఎంత సంతోషం [illegible]
రన్నా స్నేహమైనా రంటే!

ఇందిర : ఇప్పుడూ ?

సుందర్ : దిగులు.

ఇందిర : ఏం ?

సుందర్ : నిలిచి వుండడం మానేశారునా! [illegible]
వాత భరించలేను.

ఇందిర : అయినా, సుందర్, నీకు నిలకడగా స్నేహి-
తులు వుండరేం ?

సుందర్ : (చిరునవ్వుతో) నువ్వు వున్నావుగా!

ఇందిర : అదికాదు, నీవంటి giftedmanకి ప్రపంచమంతా
స్నేహమాతుం దనిపిస్తుంది.

సుందర్ : నన్నుచూస్తే ఇష్టం వుండదు, మనుషులకి.
నాతో వాళ్ళకి ఏమీతోచదు. అదిగాక అనుమానమేమో
నన్ను చూస్తే!

ఇందిర : (నవ్వుతో) india's Rasputin వని.

సుందర్ : నాకల్లా గొప్ప స్నేహితుడు కృష్ణ. నా వద్దే

శ్యాలకి విరుద్ధమైనా నామీద అతనికి వదలని ప్రేమ తమాషా, కృష్ణవంటి practical man కి ఇంత mystical wife! That is life !

[ఇందిర తన wrist watch చూసుకుని లీలని కేకవేసింది. లీలా, ప్రేమా వొచ్చాక. జూలీ నీళ్ళదగ్గిరవుండి పోయింది. లీలా, ప్రేమా ఇందిర దగ్గిరకి వొచ్చారు. జూలీ, 'నభ లోచనహై' అని పాడుతో dance చేసుకుంటోంది.]

ఇందిర : ఆరున్నరయింది, బైలుదేరవొద్దూ !

లీల : (మెల్లిగా) సుందర్ వాళ్ళూకూడా రా కూడదూ మనతో !

ఇందిర : రాడు లాభంలేదు.

[ఈలోపల హరీన్ తిరిగివొస్తో జూలీని చూస్తున్నాడు.]

జూలీ : మృదు సమీరమే నాచేతరణీ నదీబజా వేతాల్.

[అని పాడుతోంది. పాటని గుర్తించి దగ్గిరకి వొచ్చాడు.]

హరీన్ : Child, do you know, that is my song !

జూలీ : (సిగ్గుపడుతో) Sorry.

హరీన్ : Why darling ?

జూలీ : My Hindi is full of mistakes.

హరీన్ : They are not so bad as mistakes in life. That is why life is as interesting as you are.

జూలీ : Can you teach me right ?

హరీ : Come on.

[అని పాడుతున్నాడు.]

లీల : (బిగ్గరిగా) జూలీ! మేం నాటకానికి వెడుతున్నాం. వొస్తావా !

జూలీ : నే నిక్కణ్ణించి కదలను.

లీల : (సుందర్‌తో) మీరూ రారా?

సుందర్ : (ఇబ్బందిగా) నాటకానికా!

ప్రేమ : ముక్తికి వెడదాంపోనీ, సుందర్ కూడా వొస్తాడేమో! ఏం సుందర్, నువ్వొచ్చి బావుందని చూడ రాదూ! నీమల్లేనే వుంటాడు.

సుందర్ : (హారీన్ కంఠం వింటో) ఆపాట విను.

ఇందిర : నీ Crazy Brotherలాగే వున్నాడే?

లీల : సినిమా ఐతే వొస్తారా?

సుందర్ : మిమ్మల్ని వెళ్ళకండా వుంచగల మార్గం లేదా?

లీల : తప్పదు. వెళ్ళాలి. Friends కి promise.

సుందర్ : Friends కూడానా? కానీండి.

[అందరూ లేచారు.]

ఇందిర : జూలీ, జూలీ!

జూలీ : (పాట మధ్యలో) నేను రానని ఎన్నిసార్లు చెప్పాలి!

హారీన్ : Go child, your father will be angry.

జూలీ : Father is never angry.

హారీన్ : (నవ్వుతో) Then he will be sorry.

జూలీ : (నవ్వుతో) Good night.

హారీన్ : Good night child. On the sea-shore of endless worlds children meet and part.

(అంటో వెళ్ళిపోతున్నాడు.)

## ఆరో రంగం

పర్నాడు పొద్దున. ఇందిర ఇంటో గదిలో ఆనందరావు, లీలా, ఇందిరా, రుక్మిణీ break fast తీసుకుంటున్నారు.

ఆనందరావు: ముక్తి ఎట్లావుంది ఇందూ!

ఇందిర : నాకేం అర్థంకాలేదు. ఏం లీలా ఏమంటావు?

లీల : నాకు చాలా బావుంది.

ఆనంద్ : బారువా pictures చాలా హయ్యర్ ప్లేన్ లో వుంటాయి. అర్థం చేసుకోడం కష్టం.

ఇందిర : తమాషా, పిలవగానే నిన్న సుందర్ మనతో రావడం!

ఆనంద్ : సినిమాలంటే ఇష్టంలేదా ఆయనకి! ఆయన pleasure seeking person అని విన్నానే!

ఇందిర : pleasure seeking కాదు, pleasure finding. అతనికి ఎక్కడవున్నా happyగానే వుంటుంది. అందుకనే సినీమాలకీ నాటకాలకీ, ప్రత్యేకం వెళ్ళాలని వుండదుఅతనికి. బారువా picture అంటే అతనికి ప్రాణమా, బారువా pictures వొచ్చినా వెళ్ళడు. మనకి ఒకసారి రేడియో వినగానే, పగలకొట్టాలన్నంత కోపమొస్తుందా, అతనికి ఎన్ని రోజులైనా సరే విసుగనేది ఉండదు. కాని ఒక వాల్వు పోయిందంటే, మళ్ళీ వేయించుకునే శ్రమ తీసుకోడు.

లీల : అన్నందగ్గిర రేడియో, రాసుకునేప్పుడు రేడియో, బీచిదగ్గిర రేడియో.

ఆనంద్ : రేడియో proof అన్నమాట.

రుక్మిణి: ఆశ్చర్యంగానే వుంది. ఎవరు బాబూ ఆ మహానుభావుడు? తన్నాలనిపిస్తోంది. ఆనంద్! నువ్వెప్పుడూ చూడలేదు కదూ ఆయన్ని!

ఇందిర: ఎన్నేళ్ళనించో ఆనంద్ సుందర్‌ని చూడాలని తంటాలు పడుతున్నాడు. ఎంతో admiration అతన్నిచూస్తే ఆనంద్‌కి.

రుక్మిణి: అంతకష్టమా అతని దర్శనం?

ఇందిర: కష్టం ఏంలేదు. కాని వీళ్ళకే భయం.

రుక్మిణి: అతన్ని చూశా? అతని రేడియోని చూశా ఆ భయం?

ఇందిర: ఐతే అతను కొన్ని stations పూర్తిగా ban చేసేశాడు. కొలంబో, మైసూర్, తిరుచినాపల్లి, మద్రాస్, మొదలైనవి. ఓసారి అతని స్నేహితుడు, దేవర broadcast చేస్తున్నాడు. ఈ వూరినించి విందామా సుందర్! అంటే, "ఆ మద్రాసు ఎక్కడుందో తెలీదు పోదూ! అతన్నే తీసుకొస్తాను" అని సగం రోజు madras గాలించి, అతన్ని తీసుకొచ్చాడు. అంత కష్టమన్నా పడతాడు కాని——

ఆనంద్: ఎందుకంత నా మోషి! ఆ వాళ్ళ ప్రోగ్రాం వింటేనేం?

ఇందిర: ఆ announcer గొంతుక వినాలిసి వొస్తుందని! పైగా అంటాడు కదా, "నేను మార్కొనీ నైతే ఈ మద్రాసు స్టేషను ఎన్నటికీ వినపడ్డానికి వీలులేకండా రేడియో తయారు చేసేవాణ్ణి" అంటాడు.

ఆనంద్: ఆయన బాగా పాడతాడట కదూ!

ఇందిర : ఆయనకి రానిదేమిటి ? పాడతాడు, నాటకాలు రాస్తాడు, paint చేస్తాడు, ఏ instrument అయినా వాయిస్తాడు. ఇంకా చెప్పాలంటే (నవ్వుతో) రమ్యంగా వంట చేస్తాడు.

రుక్మిణి : (హేళనగా) ముఖ్యం అతని సంగతి, చాలా గొప్పగా love చేస్తాడని చెప్పుకుంటారు.

ఆనందరావు : (నవ్వుతో) అభినవ శ్రీ కృష్ణుడన్న మాట !

రుక్మిణి : శ్రీ కృష్ణుడేం ? చాలామంది అతన్ని lunatic అంటారు. అటువంటి వాళ్ళకి assylum లో పడేస్తే మంచిది.

ఇందిర : అతను అనేదీ అదే! పిచ్చివాళ్ళకి ఉన్నంత భావనాశక్తి కల్పనాసామర్థ్యం ఎవరికీ ఉండదు, అంత అదృష్టవంతులు లేరంటాడు. అతనితో వాదన పెట్టుకున్న వాళ్ళది తప్పు.

రుక్మిణి : సంబంధం పెట్టుకున్నవాళ్ళది అంతకన్న తప్పు.

ఆనంద్ : ఆర్గ్యుమెంటులో అజేయుట్ట.

ఇందిర : అతని జీవితంలోకి పెద్ద ఆశయం ఒక assylum నిర్మించాలని, తనలాంటి మతి చెలించిన artists కి.

రుక్మిణి : Love sick artists కా !

ఆనంద్ : రమాదేవిగారు ఈయనకంతా వ్యతిరేకమంట కదూ ?

ఇందిర : మొత్తానికి దేశాన్నంతా ప్రేమించి పారేస్తున్నాడు. ప్రతివాడికీ తనఆడవాళ్ళని ఎత్తుకుపోతాడని భయం.

రుక్మిణి : కలియుగ రావణాసురుడు.

ఆనంద్ : బాగా తాగుతాడనీ తింటాడనీ గోలగా చెప్పు కుంటారు, ఇందిరా!

ఇందిర : (విసుగ్గా) ఏంలేదు ఆనంద్! అతను ఇన్ని పాపాలుచేసికూడా ఏమాత్రం పశ్చాత్తాపం పడకుండా వున్నాడే అని కడుపుమంట. వీళ్ళ opinionకి భయపడి అబద్ధాలు చెప్పడనీ ఉక్రోషం. అందుకని తాగుతాడో, తింటాడో, కావిలించుకుంటాడో, అని గోలపెడతారు! అయితే ఏమంట! ఎవరికేం నష్టం?

ఆనందరావు : అవన్నీ నిజమేనన్నమాట! ఉత్త scandals అనుకున్నాను. జగన్నాథశాస్త్రిగారు ఏమన్నారనుకున్నావు? సుందర్ గారిని నాకు చూడాలని వున్నదంటే, "ఛీ, అట్లాంటి పని ఎన్నటికీ చెయ్యక! అతనికి చాలా గర్వం. నీతో మాట్లాడడు. కనపడ్డావంటే నీనోట్లో గుంసం బొమికలు కుక్కుతాడు" అని. తను స్వయంగా చూసినవి చెప్పాడు.

[కారు ఆగిన చప్పుడయింది. అందరూ మాట్లాడడం మానారు. ప్రేమా, జూలీ, ఒక ముసికిపిల్లని ఎత్తుకుని సుందర్ వొచ్చారు.]

ఇందిర : (సుందర్ తో) నూరేళ్ళ ఆయుస్సు. నీ సంగతే అనుకుంటున్నాము. కూచోండి.

[కూచున్నారు. ఆనందరావు సుందర్ని తేరిపార చూస్తున్నాడు. రుక్మిణి contemptతో కళ్లు తిప్పుకుంది.]

లీల : ఈ little guest ఎవరు?

ప్రేమ : (నవ్వుతో) కారు ఎక్కపోతోవుంటే ముష్టిది ఈ బేబీని ఎత్తుకుని కిటికీల దగ్గర నుంచుంది. ఈ......

జూలీ : బుజ్జిముండ నాన్న వేపు చేతులు చాచింది.

[జూలీ తక్కిందని చెప్పడం మరిచిపోయి తన కుర్చీమీదనించి లేచి, ఆపిల్లదగ్గిరికి వెళ్లి "బుజ్జీ, బుజ్జీ" అని ముద్దు చేస్తోంది.]

రుక్మిణి : (వెక్కిరింపుగా) ఆడపిల్లేనా?

లీల : తరవాత......

ప్రేమ : ఆ తల్లిని అమీరాకి అప్పచెప్పి, బేబీని తీసుకొచ్చేశాము.

లీల : యేడవకండా వుండడం చూడు!

ఇందిర : Tiffin తీసుకుంటారా?

జూలీ : వొద్దు.

ఇందిర : ఏం ప్రేమా, నువ్వు.

ప్రేమ : ఓ. తే. పన్నెండింటిదాకా మా[illegible]డాలి ఈవాళ!

ఇందిర : సుందర్! నీ కఖ్ఖర్లేదు కద!

సుందర్ : కావాలి. కావాలి.

ఇందిర : నీకు...

రుక్మిణి : ఏం మనిషి కాదూ.

[వాళ్ల ముందుకి పళ్ళాలు తోస్తుంది. సుందర్ తినకుండా బేబీకి నోట్లోపెడుతున్నాడు. ఫలహారం అతని బట్టలనిండా పడుతోంది.]

లీల : ఈ బేబీ ఇంక మిమ్మల్ని వొదలకపోతే ఏం చేస్తారు?

సుందర్ : బేబీలుకూడా నన్నాట్టే కాలం భరించలేరు.

రుక్మిణి : వాళ్లకన్నా బుద్ధి వున్నట్టుంది.

ఇందిర : షూటింగుకి వెళుతున్నారేమిటండీ, ప్రేమలత గారూ! అన్నట్టు ఏం మర్యాదవాది! మిమ్మల్ని introduce చెయ్యలేదు!

సుందర్ : ఎవర్ని !

ఇందిర : ఆనంద్ ! ఈ ప్రేమలత, కిరణకాంతిలో నటి స్తోంది. ఈమె రుక్మిణి. ఈమె కుమారి జులేఖా.

జులేఖా : ఈమె మా బేబీ డార్లింగ్. Come on shake-hands అని ఆ మురికిపిల్లని అందరి దగ్గిరకీ తిప్పుతోంది.

సుందర్ : (లీలతో) మీరు రెడీగా ఉన్నారా ?

ఇందిర : పొద్దుణ్ణించి wait చేస్తోంది. (లేచారు) లీలా అంత మంచిచీరె కట్టుకుని వెళుతున్నావు, set దగ్గిరికి. వెళ్లిం తరువాత అతను మనమనిషి కాడు. మతిమరుపువాడు, ఆ బేబీని నీమీద పారేసిపోయినా పోవచ్చు.

జూలీ : లీలా, మా బేబీని తోసేస్తావా నువ్వు !

లీల : శుభ్రంచేసి——

[జూలీ disappoint అవుతుంది.]

సుం : ఆ చీర ఎంత ఖరీదో నీకేమన్నా తెలుసా, జూలీ.

లీల : (చప్పున) బేబీ రా.

[అని బేబీని దగ్గిరగా ఎత్తుకుంది. అందరూ నవ్వుతూ వెళ్ళారు.]

రుక్మిణి : అమ్మా ! (నిట్టూర్పు విడుస్తోంది.)

ఆనంద్ : సుందర్ అంటే పొడుగ్గా, భారీగా, మండుతున్న కళ్ళతో, కోరమీసాలతో, గంభీరంగా, కర్కోటకంగా——ఉంటా డనుకున్నాను. కాని ఇట్లా బెదురుతో, సిగ్గుపడుతూ, ఆడపిల్లలాగు వుంటాడని కలలోనన్నా అనుకోలేదు.

రుక్మిణి : లోకంలో వంచకులంతా అంతేలే !

ఆనంద్ : (ఇందిరతో) గర్వంలేదన్నావే! ఒక్కమాటన్నా మాట్లాడకండా అట్లా కూచున్నాడు!

రుక్మిణి : Pose!

ఇందిర : ఏం మాట్టాడమన్నావు? నువ్వు పలకరిస్తే మాట్లాడేవాడే!

ఆనందరావు : ఆ ముష్టి పిల్లేమిటి అంత తెల్లనిచేతులో!

రుక్మిణి : అనో వేషంలెద్దూ! ఆయన పిల్లేనేమో!

ఇందిర : అతని నీతికి కాకపోయినా, ఓస్టుకన్నా గౌరవం ఇవ్వారే ప్రజలు అంటాడు సుందర్!

రుక్మిణి : ముందు మీకేం పనీపాటా లేదు. ఎవరినో ఒకర్ని పొగుడుకుంటో కూచోడం తప్ప! నువ్వేమీ పాపింగుకి బైలుదేరటం లేదా ఏమిటి?

ఇందిర : వొస్తున్నాను రుక్! వుండు ఓ నిమిషం. (ఆనందరావుతో) అతను యీ చచ్చుపీనుగులమల్లే ఎప్పుడు తయారవుతాడా చూద్దామని ఎందరు కాచుకుని కూచున్నారని! అందుకనే ప్రతివాడు, అతనికి నీతి బోధచేస్తో వుంటాడు.

రుక్మిణి : అబ్బా రద్దూ! ఏదో eighth wonderని చూసినట్టు ఆశ్చర్యపడతారేం?

ఆనంద్ : ఇతని influenceవల్ల యువకులు తిరగబాటుకి encourage అవుతారని భయం.

రుక్మిణి : ఎవరూ లేరు. ఇట్లాంటి manerless eccentricని చూసి ఎవరూ మోసపోరు.

ఇందిర : చాలా మండిపోతున్నావే! నిన్ను పలకరించ లేదనా ?

రుక్మిణి : అదెప్పుడూ అనుకోలేదు. అదుగో, మీ లీల లాంటి fashionble attractive ladiesని పలకరిస్తాడు. అక్కడ వుండదు, మతిమరుపు మీ జీనియస్‌కి. ఇట్లాంటి బైరన్లని చాలామందిని చూశాను. నాకు చెప్పకు.

ఇందిర : లీల రమవిషయంలో అతనితో పోట్లాడే వుద్దేశ్యంతో వొచ్చింది. నిన్నరాత్రి నాతో రమ ఎంత కుళ్లు మనిషి ఇందిరా! అంది.

రుక్మిణి : నాలుగురోజుల్లో ఇంకా అవబోతోంది.

ఆనంద్ : అతనిదగ్గిర వశీకరణం మందులూ, మంత్రాలూ వున్నాయంటారు!

రుక్మిణి : (వాళ్లదగ్గిరిగా వొచ్చి) వొప్పుకున్నాం బాబూ, అతను చాలా గొప్పవాడు. మహేంద్రుడంతటివాడు ఇప్పుడన్నా వొస్తారా ?

[ఇందిరా, ఆనంద్ నవ్వుతో ఆమెతో బయలుదేరారు.]

రుక్మిణి : (వెనుకనే) ఇదిగో దోవపొడుగూనా అతని పేరెత్తారా నేను ట్రాంలోంచి కిందికి దూకుతాను.

## ఏడో రంగం

మర్నాడుపొద్దున్న ఎనిమిది గంటలు. సుందర్ Reflections గది. సుందర్ తబలా వాయిస్తున్నాడు. అమీరా హార్మోనియం, జూలీ dance చేస్తోంది. ప్రేమ వొచ్చింది.

అమీర : ఏం ప్రేమలతగారూ ఇంతపొద్దున్నే వొచ్చారే!

ప్రేమ: (సుందర్‌తో) నిన్న ఆ పాడుపాట practise చెయ్యడానికి పొద్దున్నే రమ్మన్నావు. మరిచిపోయినావా?

సుందర్ : అవును. ఏదీ ప్రేమ్. కానీ...జూలీ కొంచెం excuse చెయ్యాలి మమ్మన్ని.

[అమీరా హార్మోనియం ఆపింది. జూలీ తనతోవన తాను dance చేసుకుంటోనే వుంది. సుందర్ తబలా ఆపి దిల్‌రుబా వాయిస్తున్నాడు. ప్రేమ పాడుతోంది.]

సుందర్ : ప్రేం. అట్లా కాదు విను.

[పాడి చూపుతున్నారు. జూలీ dance చేస్తోంది.]

సుందర్ : సరైన attention ఇవ్వటంలేదు, ప్రేం నువ్వు.

[ప్రేమ పాడుతోంది సుందర్ సరిచేస్తున్నాడు. లాభంలేదు.]

సుందర్ : మళ్ళీ ?

ప్రేమ : ఇంతకన్న ఎట్లా పాడాలి ?

[సుందర్ ఓపికగా పాడి చూపించాడు. ప్రేమ ప్రయత్నించింది. కాని సరిగా రాదు.]

సుందర్ : (దయగా) నువ్వింక పాడడంమానేస్తే మంచిది ప్రేమ్.

ప్రేమ : మరి ఎట్లా ?

సుందర్ : నీకు పాటలు పెట్టడం ఫిల్ము వాళ్ళది బుద్ధితక్కువ.

ప్రేమ : (కోపంగా) నిన్ను నేర్పించమనడం అంతకన్న బుద్ధితక్కువ. (ప్రేమ కోపంగా కూచుంది.) నేను జన్మ ఎత్తడమే బుద్ధి తక్కువ.

[సుందర్ నవ్వుతాడు.]

సుందర్ : ప్రేం, పాపం, నువ్వు పాడే moodలో లేవు. నేను గమనించలేను. కొంచెంసేపు ఆడుకురా.

[ప్రేమ కదలక, మాట్లాడక, ఎదురుగా చూస్తో అట్లానే కూచుంది. సుందర్ దిల్‌రుబామీద శివరంజని వాయిస్తున్నాడు.]

ప్రేమ : (చప్పున) నేను మనిషిననీ నాకు అలసటఅనేది వుందనీ feel అయ్యేది నువ్వు ఒక్కడవే సుందర్ !

అమీరా : (ఇదంతా కనిపెట్టి) ప్రేమలతగారూ మాయా బెనర్జీ action చూపించరూ ?

ప్రేమ : జూలీ, నువ్వు మోతీలాలువి నుంచో.

[ప్రేమ act చేస్తోంది. సుందర్ దిల్‌రుబా ఆపి హుక్కా తాగుతో vacantగా కూచున్నాడు. ఇందిరా, లీల, ఆనంద్ వొచ్చారు.]

ప్రేమ: (మిమిక్ చేస్తో) ఇందిరాదేవీనమస్తే. నమస్తే లీలా!

ఇందిర : (అర్థమైన నవ్వుతో) నమస్తే మాయా ?

ఆనంద్: ఈమె ప్రేమలత కాదూ.

ఇందిర : ఆనంద్ కూచో.

[అందరూ కూచున్నారు. ఆనంద్ ప్రేమకేసి ఒకటే చూస్తున్నాడు కన్ను సందులోనించి, ప్రేమకి ఆదేం బావుండలేదు. అమీరా లోపలికి వెళ్ళడానికని లేచింది.]

ప్రేమ : రా జూలీ, వొంటింటో చేరుకుందాం, అమీరా తోటి, అక్కడే బావుంటుంది ఇక్కడికంటే !

[ప్రేమా, అమీరా, జూలీ వెళ్లిపోయినారు. ఇంకా vacantగా చూస్తున్న సుందర్ eye catch చేసి మాట్లాడాలని ఆనందరావు ప్రయత్నిస్తున్నాడు. ఇందిర అతని బాధ గ్రహించింది.]

ఇందిర : సుందర్! ఆనంద్‌కి ఎన్నాళ్ళనించో నిన్ను చూడాలనివుంది. పాపం, నిన్న అతనికి నిన్ను పరిచయం చేసినా మాట్లాడలేదు నువ్వు.

సుందర్ : అల్లాగా! మీరు నాతో మాట్లాడాలని వుందని తెలీలేదు.

ఆనంద్ : జగన్నాథ శాస్త్రిగారు తెలుసు కదూ మీకు?

సుందర్ : ఎవరు!

ఇందిర : ఎవరంటే మొట్టమొదట నీ నాటకాన్ని ఆంధ్ర పత్రికలో పొగిడాడే ఆయన!

సుందర్ : ఓ, ఆయన పద్యాలు వ్రాస్తారు కదూ! ఆంధ్ర బైరన్ అనుకుంటూ డంటారు.

ఆనంద్ : ఆయనే! ఆయన మీ సంగతి——

[జూలీ వచ్చింది.]

జులేఖా : నన్ను వాళ్ళక్కడ ఒక్క పనీ ముట్టుకోనీడంలేదు.

[అని సరాసరి కిటికీ దగ్గరికి వెళ్లి మామూలుగా బైటికి చూస్తో నుంచుంది]

సుందర్ : ఆయన నా సంగతి చెప్పిన తరవాత కూడా ఇంకా నన్ను చూడాలనిపించిందా మీకు?

ఆనంద్ : జగన్నాథ శాస్త్రిగారండి చతుర్ భాషా పండితులు - అంతే కాకండా -

[సుందర్ లేచి జూలీపక్కకివెళ్లి నుంచుని చూస్తున్నాడు.]

ాలీ : నాన్నా, ఆ మబ్బులుచూడు కొాతుల్లాగు ఎట్లా పోతున్నా రో !

[ఆషా వొచ్చింది]

షా : ఎవరో వొచ్చారండి

ుందర్ : (పరధ్యానంగా) రమ్మను.

షా : రమ్మననా అండి ?

[సుందర్ తలవూపాడు. ఆషా వెళ్లిపోయింది.]

ుందర్ : జూలీ, ఆ ఎవరో బహుశ ఆమబ్బులు రాకూ , మనని చూడడానికి ?

[ఇద్దరూ మబ్బుల్లో తన్మయులైనారు.]

ందిర : (ఆ రాబోతోన్న వాళ్ళని చూస్తో) ఏమ న్ ! ఎవరో విశ్వామిత్రుడూ, మాతంగ కన్యలూ న్నారు.

[లీల కిగ్గిరగా నవ్వింది. త్రిపాఠి స్వాముల వారూ, (గడ్డం యోగి కాషాయ బట్టలు) కావేరీ భాగీరథులు (fashanable గా dress చేసుకున్న అమ్మాయిలు.) ఆయనకి 30 యేళ్లు, పిల్లలకి పద్దెనిమిది, పదహారూ ఏళ్లు. లోపలికి వొచ్చారు. ఎవరూ పలకరించక పోవడం కొత్తగా వుండి ఆ యిద్దరు పిల్లలూ embarassed గా మంచున్నారు. ఆగది అందంచూసి atmosphere తో affect ఐ ఆ యోగిజీ కుర్చీలో వాలబడి సమాధిలోకి వెళ్లాడు. ఆషా వొచ్చింది.]

ాషా : ఓ బట్టతల ఆయన కూడా వొస్తున్నాడు ?

ందిర : (చూస్తో) లీలా, లీలా, బట్టతల నక్షత్రకుడు.

[కావేరీ భాగీరథులు wound అయినారు. ఆషావెనకాలే, ఆమెని తోసుకుంటో ప్రసాదరావు వొచ్చాడు.]

ప్రసాదరావు: (Excited గా) లక్ష్మీదేవిగారి కారు ఇట్లా వెళ్లిందే, ఇప్పుడే! నీకు ఇయ్యాలా, అట్లాంటి పట్టుంచు బ్లూ చీర కట్టుకుంది. చేతికి ... ఇదేమిటి ఇట్లా నుంచున్నారు? మన సుందర్ గారి ఇంట్లో మర్యాదలు పాటించ నక్కర్లేదు. మరేమను కున్నారు? కూర్చోండి.

సుందర్: (జూలీతో) తెరచాపల్లాగు వున్నాయి. ఆపడ వల్లో ఎవరు విహారిస్తున్నారో!

త్రిపాది: (ధ్యానంలో నే) జయ్ భగవాన్.

[సుందర్, జూలీ, హడిలిపోయి వెనక్కి చూశారు.]

ప్రసాదరావు: (సుందర్ తో) ఈయన త్రిలోక సంచారి త్రిపాదిస్వామి వారండి. అశుద్ధ అప్రయోజకులైన రైల్వే కంపెనీవారు, టిక్కెట్టు లేదనే నెపం మీద ఈమహాత్ముణ్ణి చెరసాలలో బంధించారు. ఈ ఉదయమే విడుదలయింది.

ఇందిర: ఆహా, ఎంత విపత్తు జరిగింది! త్రిలోకాలూ స్వేచ్ఛగా సంచరించే ఈ నవీన నారదుల్ని యీ భూలోకంలో టిక్కెట్టులేదని పట్టుకోడం ఎంతఅవమానాస్పదంగావుంది!

ప్రసాదరావు: వీళ్లు నామరదళ్లు, భాగీరథీ, కావేరీ. వీళ్లు flute లోనూ banjo లోనూ చాలా సాధన చేశారు. మొన్న మద్రాసు రేడియోవారు వీరికొకఛాన్సు ఇప్పించారు.

ఆనందరావు: ఓహో వీరా! నాకు తెలుసు, ఆంధ్ర సకల మహాసభా ప్రారంభోత్సవ గాయనీ సోదరీమణులు.

ఇందిర: వాళ్లుకాదు ఆనంద్. (భాగీరథితో) అవునా?

ప్రసాదరావు: (doubtful గా) వీళ్లుకూడా చాలా సభల్లో....

ఇందిర : వాళ్లు ఇట్లా సుందర్ ఇంటికిరారు.

ప్రసాదరావు : (సుందర్‌తో) మా పిల్లలకి మీగానం వినాలని చాలా కుతూహలంగా వుంది. అందుకని ఎండని కూడా లక్ష్యపెట్టక, ఇంతదూరం వొచ్చారు.

[సుందర్ smile చేసి వూరుకున్నాడు. అమీరా టీ తెచ్చింది. జూలీ అందరికీ టీ ఇస్తోంది.]

కావేరి : రాజాగారింట్లో వెండికప్పుల్లో ఇస్తారుకాదు టే!

భాగీరథి : వాళ్లవి కావు ఆకప్పులు... అద్దివి.

కావేరి : ఎంత పందెం? నీకేం తెలుసు? ఎన్నిసార్లు టీ తాగావు మహా వాళ్ళఇంట్లో.....

భాగీరథి : సరేకాని, ఏం పాడదాం?

కావేరి : వాళ్లు అడగందే (లీలని చూస్తో) చూడవే, ఎంత అందంగా వుందో ఆవిడ ఎవరో!

భాగీరథి : అవునులే. కాని అదేం చీరె!

[ప్రేమ పుష్పాలు పట్టుకుని ఎగుస్తో కూనిరాగాలు తీస్తో సుందర్ వెనకాలగా వొచ్చింది. కొత్తగావొచ్చిన వాళ్ళనిచూసి బెదిరి, చేతులో పూలని జారవిడిచింది. పువ్వులు సుందర్ తలమీద నించి పడిపోయినాయి. ప్రేమ సుందర్ పక్కనే నక్కింది.

జూలీ : (టీ తీసుకు వెళ్లి త్రిపాదిగారితో) టీ తీసుకోండి.

త్రిపాది : (కళ్లు తెరిచి) జయ్ భగవాన్ (టీ తాగుతో) బిస్కట్లులేకండా టీతీసుకుంటే వొంటికి జబ్బు, ఈ రహస్యం నాకు బ్రహ్మకపాలంలో దుష్యేంద్రస్వామిగారు సెలవిచ్చారు.

లీల : పాపం. యోగికి బిస్కట్లుకావాలి గావును.

[ఆషా బిస్కట్లకోసం వెళ్ళింది.]

ప్రసాదరావు: మూడురోజులనించి జైల్లో చాలాఅవస్థ పెట్టారండి ఆయన్ని.

త్రిపాఠి: (సుందర్ని చూస్తూ) మిమ్మల్ని చూస్తేనాకు ఏదో గొప్ప ఆనందం కలుగుతోంది. మీలో శ్రీ కృష్ణ భగవాన్ సాక్షాత్కరించినట్టు కనబడుతున్నారు.

[కళ్లు మూసుకుని ధ్యానంలో పడిపోయినాడు. ఆషా విస్కీట్లు తెచ్చి ఆయన ముందుపెట్టింది, కాని ఆయనవాటిని తాకలేదు.]

ప్రసాదరావు: (కావేరితో) కాచుంటారేం! ఏదన్నా అందుకోండి.

భాగీరథి: ఏం పాడం?

కావేరి: ఎంకిపాట... యాడుంటివే... పాడదాం.

భాగీరథి: కాదే... లేవరా భరత పుత్రా...

[ఇది వినీక సుందర్ దిల్ రుబా సోమరిగా వాయించడం ప్రారంభించాడు. మెల్లిగా పాటకూడా ప్రారంభించాడు.]

త్రిపాఠి: భగవాన్! శ్రీ కృష్ణా!

[పాటకి లీల కళ్ళలో నీళ్లు. జూలీ విక్కి మోహం. సుందర్ ecstacies లోకి వెళ్ళాడు. ప్రేమ సుందర్ కాళ్ళమీద faint అయింది. లీల ఆమెని లేవనెత్తుతోంది. సుందర్ కళ్లుతెరిచాడు.]

ఇందిర: ఆషా, బ్రాంది తీసుకరా.

భాగీరథి: Smelling salts లేవా?

కావేరి: Fits గావును!

ఆషా: చన్నీళ్లు కొడదాము. (వెడుతోంది.)

జూలీ: పిచ్చిప్రేమా!

త్రిపాఠి: జయ్ భగవాన్.

ప్రసాదరావు: వృత్తి అర్భకురాలు. ఈ Modern girls ఇంతే. (సుందర్‌తో) మా అమ్మాయిలిద్దరూ చాలా బాగా పాడతారు. బెనారెస్‌లో అమీర్‌ఖాన్ ఇట్లాంటి పాట ఎన్నడూ వినలేదన్నాడు... ఏదీ కావేరీ, భాగీరథీ, సుందర్ గారికి వినిపించండి.

[భాగీరథీ కావేరీ హార్మోనియం దగ్గరికివెళ్ళి వాయించాలని చూస్తున్నారు. సుందర్ ఇదేమీ గమనించక, ఏమీ మాట్లాడక, ఎవరి వొంకా చూడక ప్రేమని చేతుల్లో పట్టుకొని పెట్టెని లోపలికి తీసుకు వెళ్ళాడు.]

ప్రసాదరావు: కానీండీ. ఎందుకు ఆ విస్మయం? విని వొస్తాడు లెండి.

[కావేరి భాగీరథ పాట ప్రారంభించారు. త్రిపాది వులిక్కిపడి కళ్ళు తెరిచాడు.]

త్రిపాది: సుందరమూర్తి సరే?

[ఎవరూ జవాబు చెప్పకపోవడం చూసి మళ్ళీ సమాధిలోకి వెళ్ళాడు. కావేరీ భాగీరథీ పాడుతున్నారు. సుందర్ కోపంతో అడావిడిగా వొచ్చాడు. కోపంగా ప్రసాదరావు మీదికి పోతున్నాడు. ఉపద్రవంగా ఉన్నదని త్రిపాది అందుకున్నాడు. పిల్లలు పాట ఆపారు.]

త్రిపాది: (సుందర్‌తో) వెర్రిపిల్లలు, ఇందాక ఎంత అద్భుతంగా పాడారండీ మీరు? హరిద్వార్‌లోనే విన్నాను ఇట్లాంటి సంగీతం, మళ్ళీ తుంగభద్రలో తారనాథ్ పాడగా విన్నాను. మీరు దిల్‌రుబా వాయిస్తూవుంటే మానస సరోవరపు మంచును కరిగించే అరుణ కాంతివలె ఉంది. ఈ

వాళ చాలా సుదినం. మిమ్మల్ని దర్శించడం పరమానందంగా వుంది.

ఇందిర : ప్రేమ ఎట్లా వుంది సుందర్ !

సుందర్ : లేచింది. rest తీసుకోని.

ప్రసాదరావు : (అందరితో) వెళ్ళివొస్తామండీ.

కావేరి : (ప్రసాదరావుతో) మళ్ళీ రేపు వొస్తాంగా!

భాగీరథి : (నెమ్మదిగ) వొద్దే.

ప్రసాదరావు : మరి వచ్చినపని కాందే! రండి, స్వామీజీ.

[త్రిపాదిని తీసుకు వెడుతున్నారు.]

త్రిపాది : (వెడుతో) సత్యం, శివం, సుందరం. (వెళ్లారు.)

సుందర్ : పాపం, పొద్దున్నుంచి లోపల ఏదో బాధ పడుతోంది, ప్రేమ.

ఇం : శక్తికి మించిన చాకిరీ! వయసుకు మించిన దిగులూ.

లీల : అంతచిన్న పిల్లకి!

ఇందిర : వుండదూ ? రాత్రింబగళ్లు స్టూడియోల్లో చచ్చేట్టు పనిచేసి, ఇంటిదగ్గిర సవితితల్లికీ, పిల్లలకీ, బంధువులకీ, అడ్డమైన చాకిరీ; పైపెచ్చు, చివాట్లూ, ఎత్తిపొడుపులూ. ఇంతచలాకీఐన పిల్లగనక ఏమీ అంటనట్టు తిరుగుతుంది, పాపం.

లీల : ఈ అమ్మాయి సంపాయించవలసిన అవసరం ఏముంది ?

ఇందిర : ఆ తండ్రీ, నువ్వు సంపాయించడం మానావా, మొదట కనపడ్డవాడికిచ్చి పెళ్ళిచేస్తా నంటాడు.

ఆనందరావు : ఘాతకుడు.

ఇందిర : మీా టీచరు పట్టాభిరామయ్యగారి కూతురే!

ఆనంద్ : ఏమిటి, పట్టాభిరామయ్యగారి కూతురు సినీమాలో చేరిందా!

ఇందిర : ఏదో నీ స్వంత అనమానంగా మాట్లాడు తున్నావే!

లీల : ఏం? సినీమాలో చేరితే?

సుందర్ : అంత ట్రాజెడీ వెనకపెట్టుకుని అన్నమాట, ఈగంతులూ అల్లరీ! నా కెన్నడూ చెప్పలేదే! Brave girl!

ఇందిర : ఆమెకి లక్ష్యంవుంటేకద ఇదంతా! కాని ఒక ప్పుడు ఆమెకి తిండన్నా మిగల్చరు, స్టూడియోనించి వొచ్చే ప్పటికి. ఓనాడు అర్థరాత్రి మా తలుపుకొట్టింది. సరాసరి వొంటింటోకి వెళ్లి, గిన్నెలు తడుముకొంది. మిగిలిపోయిన తిండితనాసి, ఇంకేనరున్నవున్నారా భోజనానికి, అంటోంది. ఆవ్యాయంగా మింగిన పదార్థాలన్నీ వుంచేసేదాన్ని కదా! అనిపించింది.

ఆనంద్ : (సుందర్‌తో) ఎంతమంది అభాగినులండీ మన దేశంలో ఇట్లాంటివారు! అంత ఎందుకు? మా చెల్లెల్ని అత్తవారు హింసిస్తోవుంటే, ఎదురుగాచూస్తో ఏమీాచెయ్య లేకపోయినాను. మీా వంటివారు ఒకరు సింహస్వప్నంగా యీా దేశంలో వుండబట్టిగాని, లేకపోతేనా!—

ఇందిర : అప్పుడట్లా తిందికదా, అని మళ్ళీ ఏనాడన్నా ఎంత బతిమాలినా ఒక్కరవ్వ తినిపించలేము, ఆ పిల్లచాత. Curious girl!

జూలీ : నాన్నా! మనం ప్రేమని సంతోషంగా చెయ్య లేమూ?

సుందర్ : చూద్దాం.

[ఇందిరా, లీలా, లేచారు.]

ఇందిర : సుందర్, వెళ్లి వొస్తామోయ్! ఆనంద్, రా.

ఆనంద్ : (సుందర్తో) మిమ్మల్ని ఎన్నో సంగతులు అడగాలనుకున్నా చాలాకాలంనించి—

సుందర్ : అడగండి.

ఆనంద్ : చిన్నవాణ్ణి నన్ను మీరంటారేమిటి ? కాని అడగాలనుకున్నవి ఒకటీ కనపట్టంలేదు మిమ్మల్ని చూసింతరవాత.

సుందర్ : అడగడం తెలుసుకోడం చాలా నిరుపయోగం, ఎప్పుడూ తప్పు.

లీల : జూలీ, వెళ్లివొస్తాం. (ముగ్గురూ వెళుతున్నారు.)

ఆనంద్ : మరి ప్రేమా దేవీ...

రుక్మిణి : ప్రేమ ఏమిటి ?

ఆనంద్ : ఎవరుచూస్తారు? మనతో తీసుకురండి.

లీల : ఎందుకు ?

ఆనంద్ : (తడుముకుంటో) ఇక్కడ...వొంటరిగా—

రుక్మిణి : సుందరింటో వొంటరిగా ఏమిటి? ఏం నీకు తెలీదా ఏమిటి? ఎప్పుడూ ఇక్కడే వుంటుంది.

[ఆనంద్ మొహంలోకి సుందర్ మీద ద్వేషం వొస్తోంది.]

ఆనంద్ : (నెమ్మదిగా) పాపం, దిక్కులేనిపిల్ల!

[వెళ్లారు. సుందర్ హుక్కా తాగుతున్నాడు.]

సుందర్ : జూలీ, ప్రేమ ఏంచేస్తోందో చూడు.

[జూలీ వెళ్లింది.]

జీవితమొక పద్మవ్యూహం...పద్మవ్యూహం ... కవిత్వ మొక తియ్యనిభారం.

[ప్రేమా జూలీ వొచ్చారు. ప్రేమ సుందర్ దగ్గరగా కూచుంది. జూలీ ఇటూ అటూ తిరుగుతో ఆడుకుంటోంది.]

సుందర్ : (ప్రేమ భుజంమీంద చెయ్యేసి) ప్రేమ్!

[తలని నిమురుతున్నాడు. ఆమె యేడవడం మొదలుపెట్టింది.]

సుందర్ : ఏడ్వొద్దు, ప్రేమా. (ప్రేమ ఏడవడం మానేసి ఎక్కడో చూస్తోంది.(కష్టంగా)ఎందుకు అట్లా పడిపోయినావు?

ప్రేమ : నువ్వెందుకు అంతగొప్పగా పాడాలి?

సుందర్ : పాడితే నీ విచారమంతాపోవాలి కాని—

ప్రేమ : నాకేం విచారం?

సుందర్ : లేదా?...ఉంటే నాతో చెప్పు.

ప్రేమ : ఏం లేదు.

సుందర్ : పాపం, నువ్వు లోపలబాధ పడుతున్న సంగతి నీకే తెలీదనుకుంటాను.

ప్రేమ : ఏమిటిది ? నేనేదో పెద్ద ఆపదలో ఉన్నట్టు మాట్లాడుతున్నావు?

సుందర్ : ఇంకముందు పడతావేమోనని.

ప్రేమ : నా భయం. (చప్పున mood change చేసుకొని) పడకేం ? ఈ వాళ ఎంత ఆపదలో పడ్డాను?

సుందర్ : ఏమిటి ?

ప్రేమ : అదే! ఆ గడ్డమూ, ఆ యిద్దరు రంగుల బొమ్మలూ!

సుందర్ : వాళ్లని చూస్తే ఇష్టంలేదా నీకు?

ప్రేమ : సుందర్, ఇట్లాంటివాళ్లందర్నీ పోగుచేస్తావు నువ్వు. ఇక్కడ నిన్ను పొగిడి, యాచించి, నీకాలాన్నీ, అభిప్రాయాల్నీ దొంగిలించి, వెనకనే నిన్ను తిట్టడానికేగా!

సుందర్ : నేనేంచెయ్యను ప్రేం! నేనురమ్మన్నానా వాళ్లని.

ప్రేమ : అసలు నువ్వు బొంబేనించి రేడియోలో ఎందుకు పాడాలి! అప్పణ్ణించే వీళ్లకి నిన్నుచూస్తే వెర్రి.

సుందర్ : రైలుచార్జీకి డబ్బు మిగలకండా ఖర్చైపోతే, అంతకన్న నాకు గత్యంతరమేముంది?

ప్రేమ : పోసీలే, కాని వాళ్లని ఇంక రానియ్యను.

సుందర్ : ఎందుకు ప్రేమా, నీకు వాళ్ళమీద అంత కోపం. వెర్రి పిల్లలు!

ప్రేమ : ఆ గడ్డంవాడు, పాపం, మరీ వెర్రిపిల్లాడు. వీడు ఇంకోడున్నాడే, ఆనందో ఎవరో, అతను అంతకన్న పసిపాప. అమాయకుడు, వాణ్ణి చూస్తే నాకు వొళ్లుమంట.

సుం : అతనికి చాలా రిఫైండ్ ఐడియాస్ వున్నాయి, ప్రేం?

ప్రేమ: నీకంటికి అందరూ మంచివాళ్లలాగే కనపడతారు.

[ఆషా వొచ్చింది.]

ఆషా : స్టూడియోకారు వొచ్చిందండి.

సుందర్ : లే ప్రేమా, పోదాం.

[తెర]

## ఎనిమిదో రంగం

అదేసాయంత్రం నాలుగుగంటలు. సుందర్ ఇంట్లో స్టూడియో గది. అతనువేసిన పెయింటింగ్స్ వెలిగిలించిపున్నాయి. అమీరా ఆషా, తివాసీమీద కూచుని మాట్లాడుకుంటున్నారు. అమీరా జూలీ గౌనుకి ఎంబ్రాయిడరీ కుడుతోంది.

అమీరా : అదేమిటి ఆ యోగి ఆ మాసిన గుడ్డలతో తివాసీలమీద కూచుంటాడు? మాలిపానుకదా బుట్టెడు మన్ను రాలింది.

ఆషా : సుందర్ గారికి అందమూ వొకటే, మనిషికీ మనిషికీ భేదమే లేదు ఆయనకి—రమగారేవుంటేనా, వీళ్లందరూ ఇట్లా జొరబడేవారా—

అమీరా : రమగారు ఇంకరారు తెలుసా నీకు?

ఆషా : అమ్మా! బతికిపోయినాము.

అమీరా : ఈ ఫిల్ము అయింతరవాత తీసే ఫిల్ములో మన జూలీగారి dance పెడతారట.

ఆషా : నిన్నుకూడా వేయించకూడదూ సుందర్ గారు.

అమీరా : ఊరుకో, ఆషా, అవేంమాటలు! పాపం, మంచివారని నెత్తెక్కమంటా వేమిటి!

ఆషా : ఈ వేసేవాళ్ళందరూ నీకంటే అందంగావున్నారేమిటి? వాళ్ల చొంగమూతులూ, నంగిమాటలూ, కళ్లొస్తుంది చూస్తోవుంటే.

[లీలా, ఇందిరా వొచ్చారు.]

ఇందిర : సుందర్ స్టూడియో ఇది లీలా!

ఆషా : టీ తీసుకురానా?

ఇందిర : వొద్దు. ఏదో మాట్లాడుకుంటున్నారు కూచుం దురూ. (లీలతో) ఇది సితార dance Pose లో.

లీల : ఎంత బాగుందో! దీనికేనా కలకత్తా ప్రదర్శనంలో బహుమానం వొచ్చింది!

[అమీరా ఆషా వాళ్లతో చేరారు. మాట్లాడుకుంటో చిత్రాలు చూస్తున్నారు.]

ఇందిర : ఏమిటి అమీరా, కుడుతున్నావు?

అమీరా : జూలీగన్నునికి ఎంబ్రాయిడరీ.

ఇందిర : ఇది మెరినాబీచ్!

అమీరా : నిన్న అమ్మాయిలు అదేమిటండీ అట్లా పాడారు!

ఆషా : ఎన్నడూ లేంది సుందర్ గారికికూడా కోపం తెప్పించారు.

ఇందిర : ఇవాళ ఆనంద్ వాళ్ల rooms కి వెళ్లాను. లోపల గోల ఏమిటో తెలుసా? వాళ్లిద్దరూ—

లీల : ఎవళ్లిద్దరూ?

ఇందిర : ఎవళ్లు? వాళ్ళిద్దరే—వాళ్లు జుట్టూ జుట్టూ పట్టుకు పోట్లాడుతున్నారట. ఎందుకో తెలుసా? "సుందర్ నన్ను ప్రేమిస్తున్నాడంటే నన్ను ప్రేమిస్తున్నాడని!" (నవ్వుతో) సుందర్ కి. నీతిలేదనుకున్నా, కళ్లు లేవను కున్నారా! ఆడది కనపడితే చాలు. మీదపడతాడని వీళ్ల అభిప్రాయం.

అమీరా : సుందర్ గారు వీళ్లు ఆడవాళ్లు అని కూడా గుర్తించరండీ!

ఆషా : రమగారూ అంతేనండీ. సుందర్ గారు ఏ ఆడ వాళ్ళతో మాట్లాడ్డమూ ఆమెకి ఇష్టంవుండేది కాదు—చివ రిక మాతోకూడా.

ఇందిర : అదో గర్వం రమకి. తన అందమే చూస్తూ కూచోవాలని సుందర్ !

అమీరా : మమ్మల్ని చాలా అధములకింద చూస్తారండీ రమగారు.

ఇందిర : అట్లా చూసుకుంటే, మనకన్న వీళ్లే సుందర్ కి గొప్ప ఆప్తులేమో !

ఆషా : ఇంతకీ సుందర్ గారికోసం పడివున్నాం కాని, మాంకు దిక్కులేకా ! !

ఇందిర : ఇది రమోలా పటం !

లీల : ఎవరు ?

ఇందిర : ఈమె అందాన్నే విడవలేక మద్రాసునించి పెషావరుదాకా వెళ్లాడు సుందర్ , paint చెయ్యడానికి ఆమె వొప్పుకున్నదాకా బతిమాలుతో.

అమీరా : కుర్చీల్లో కూచుని, సబ్బులు వాడుకుంటున్నా మని, రమగారు మమ్మెన్నోసార్లు వెళ్ళగొట్టింది.

ఆషా : రమగారు జైలుకివెళ్ళిందని తెలీగానే తిరిగి వొచ్చాము. ఇంటో ఎవరూలేరు. సుందర్ గారికి నూటమూడు జ్వరం. ఇల్లంతా దుమ్ము కొట్టివుంది.

అమీరా : నన్ను చూడగానే సుందర్ గారు 'అమీరా, వొచ్చారా! అని కావిలించుకునేప్పటికి, డాక్టరు, నేనే రమగారనుకున్నాడు. (నవ్వుతోంది.)

ఇందిర : రమకి ఎంత అనుమానముంటే, సుందర్‌తో కొంచెం నవ్వుతో మాట్లాడామా ఇంక ఎన్నటికీ మన మొహం చూడదు. నా పని అట్లానే అయింది. సుందర్‌తో నవ్వకండా ఎట్లా మాట్లాడగలం చెప్పు!

లీల : ఏం జరిగింది ?

ఇందిర : అప్పుడింకా సుందర్ కీర్తి వినడమేతప్ప, అతన్ని చూడలేదు నేను. ఒకరోజు సాయంత్రం, రమ మద్రాసు వొచ్చిందనివిని చూడ్డానికివొచ్చాను. వరండాలో సుందర్ నుంచునివున్నాడు. అతనివాలకం చూడగానే సుందర్ అని తెలిసింది నాకు. రమ ఏదీ అని నేను అడక్కముందే, నవ్వుతోవొచ్చి నా చెయ్యి పట్టుకున్నాడు. ఎంత భయమేసింది అనుకున్నావు? లోపలికి తీసి కెళ్ళి సోఫాలో కూచో పెట్టి నా పక్కనే కూచున్నాడు. నా నోట మాట రాలేదు. రమని తొరగా పంపించమని దేవుణ్ణిప్రార్థిస్తో కూచున్నాను మెల్లిగా ధైర్యంచేసి, 'రమ వుందా?' అని అడిగాను. ఎక్కడో చూస్తో, ఎవరితోనో చెప్తుతున్నట్టు 'నాకు నిద్ర వొస్తోంది' అని నా వొళ్ళో తలపెట్టుకుని కళ్ళు మూసుకున్నాడు.

అమీరా : సుందర్ గారు అంతే.

లీల : (నవ్వుతో) అదేమిటి? ఏం చేశావు?

ఇందిర : ఏంచెయ్యను? పిచ్చివాడేమోఅని నిశ్చయించుకున్నాను. కదిలితే ఏం చేస్తాడో ? అంతకుముందు రమని తొరగా రప్పించమని ప్రార్థించిన నేను రమని ఈ చుట్టు పక్కలకిరాకండా చెయ్యమని ప్రార్థించవలసి వొచ్చింది.

రమ ఏమనుకొంటుందో అని భయం.

లీల : ఆఖరికి ఏమయింది?

అమీరా : రమగారు రానూ వొచ్చారు. చూడనూ చూశారు. ఆ నాటినించి, ఇందిరగారితో మాట్లాడ్డమూ మానేశారు.

ఆషా : జూలీగారి స్నానం అయినట్టుంది.

[అమీరా ఆషా వెళ్ళారు. అమీరా కుర్చీమీద వొదిలిపోయిన గౌను తీసి కిటికీ దగ్గిర వెలుతురులో చూస్తోంది.]

ఇందిర : (చిత్రాల్ని చూస్తో) ఇది సుందర్ చిత్రాలన్నిట్లోకీ నాకు గొప్పగా... (జూలీ లోపల్నించి "ఇందిరా" అని కేకేస్తోంది.) అప్పీల్ అవుతుంది.

[అంటో వెళ్ళింది. సుందర్ నెమ్మదిగా వొచ్చి చీకట్లో నుంచుని వెలుతురులోవున్న లీల కేసిచూస్తూ సుంచుని పోయినాడు. నిశ్శబ్దం—రెండు నిమిషాలు. నవ్వుతో మాట్లాడుకుంటో ఇందిరా, ప్రేమా, జూలీ వొచ్చారు.]

సుందర్ : ఆమెని ఆ పోజ్‌లో పెయింట్ చేస్తే ఎంత బావుంటుంది!

[లీల తిరిగి చూసింది.]

ఇందిర : (బిగ్గరిగా) లీలా, సుందర్ నిన్ను పెయింట్ చేస్తాట్ట! ఎంత అదృష్టం.

లీల : (దగ్గిరికివొచ్చి సుందర్‌తో) మీ చిత్రాలు చాలా బావున్నాయి.

ప్రేమ : ఈ వాళ 'సింసిం'ని ఎట్లా ఏడిపించానను కున్నావు, ఇందిరా! వెధవ, వాడు హీరోట, వాడికన్న సాంబమూర్తి అందంగా వుంటాడు.

ఇందిర : ఈ వాళ సాయంత్రం ఏం చేద్దాం? 'సపేరా'కు వెడదామా? ఏం సుందర్ నువ్వురావూ?

సుందర్ : (దిగులుగా) ఇవాళకూడా సినీమాకి లాక్కెడతారా నన్ను.

ప్రేమ : ఏమిటోయ్ మహా గొప్పచేస్తావు?

జూలీ : వొద్దునాన్, కారులోఎక్కి సిటీలో పనిలేకండా తిరుగుదాం.

సుందర్ : Bright idea !

ఇందిర : సరేపోదాం, ఏంలీలా! నువ్వు డ్రెస్ చేసుకో. సుందర్, మేము రేడియో వింటోవుంటాం.

[అందరూ వెడుతున్నారు. ప్రేమసుందర్ చేతినిపట్టుకునిఆపింది.]

ప్రేమ : నన్ను విడిచి ఎక్కడికీ వెళ్ళకు.

సుందర్ : ఎక్కడికి వెడతానోయ్ !

[లోపల్నుంచి జూలికారాయి "జోగి, మత్ జా"అనే పాట వినపడుతోంది.]

సుందర్ : ఏమిటి ప్రేమా, నీవిచారం ?

ప్రేమ : నాకేం విచారం ?

సుందర్ : చెప్పు ప్రేమ్. నువ్వేదో బాధపడుతున్నావు ? ...మీ వాళ్ళ సంగతేనా ?

ప్రేమ : నా విచారానికి కారణం నాకు తెలీదు. ఎవరూ తీర్చలేరు.

సుందర్ : మరి ఎట్లా పోగొట్టడం?

ప్రేమ : పోదు.

సుందర్ : నాచాతా కాదా, ప్రేమ్ !

[ప్రేమ అతనివంక చూసింది. అతను ఆమె కళ్ళల్లోకి జాలిగా చూశాడు. ఆమె కళ్లు కన్నీళ్లతో నిండాయి.]

ప్రేమ : సుందర్, సుందర్, నాకేదో భయమేస్తోంది. నువ్వు నానించిదూరమైపోతావని. మనమధ్య పెద్ద అగాధం, సముద్రం, ఏర్పడుతున్నట్టనిపిస్తోంది. ఏవో చేతులు నన్ను నానించిలాగేస్తున్నాయి. ఇంక నాకు నువ్వు కనబడకుండా—

సుందర్ : ఏమిటది? ఎందుకట్లా—

ప్రేమ : నే నింతకన్న ఏం చెప్పలేను. అగాధమైన చీకట్లోకి నేను అనంతంగా జారిపోతున్నట్టు......

[తలుచుకుని వొణుకుతోంది. సుందర్ బుజాలు పట్టుకున్నాడు.]

సుందర్ : ప్రేమా, ప్రేమా, ఇట్లాచూడు. నానించి నిన్ను ఎవరు దూరంచెయ్యగలరు? వెళ్ళకు. ఇక్కడేవుండు. ఎప్పుడైనాసరే, సంశయించకండా, నా దగ్గిరికి వొచ్చెయ్యి. ఎవరేంచేస్తారు? నేనున్నాను.

ప్రేమ : కాని, సుందర్—

[జూలీ వొచ్చింది.]

సుందర్ : జ్ఞాపకముంచుకో ప్రేమా. సుందర్ బతికివున్నన్నాళ్లు, నీకేం భయవొద్దు. (జూలీ వెళ్లిపోతూవుంటుంది) ఏమిటి, జూలీ, darling.

జూలీ : ఏంలేదు.

సుందర్ : ఏదోవుంది. కానీ.

జూలీ : మరి డ్రెస్ చేసుకురావూ!

సుందర్ : వొస్తున్నాను.

## తొమ్మిదో రంగం

పొద్దున్న సుందర్ ఇంటిముందు. తోటలో జూలీ పావురాలకి మేత వేస్తోంది. లోపల 'గులేతస్వీర్ మే' అని కే.సి.దే.పాట.లోపల్నించి సుందర్ లీలా మాట్లాడుకుంటో వొచ్చి garden seat మీద కూచున్నారు.

లీల : కృష్ణకి అన్నీ old ideas and sentiments. చంద్రుడి కాంతి చాలదా, నక్షత్రాలెందుకంటాడు. మీరేమంటారు?

[లీల సుందర్ ముఖం watch చేస్తోంది.]

సుంద: (నవ్వి) నేను చంద్రుణ్ణి చూడను. చంద్రుడు కలిపించే వెలుగు నీడల్ని, రెప్పలార్పే నక్షత్రాల్ని చూస్తాను.

[లీల అతనిమాటల్ని అన్వయించుకోవాలని ఆలోచిస్తోంది. జూలీ రెండు పావురాల్ని పట్టుకొచ్చింది.]

జూలీ: (లీలతో) నువ్వు వూరికి వెళ్ళేప్పుడు...ఎప్పుడు వెడతావు?

లీల : ఎల్లుండి.

జూలీ : (దిగులుగా) ఎల్లుండా—! చూడునాన్నా, లీల అప్పుడే వెళ్ళిపోతుందిట!

[సుందర్ మాట్లాడలేదు.]

జూలీ : ఏం నాన్నా! వినపడ్డదా? లీల వెళ్ళిపోతుందట.

సుందర్ : (పరధ్యానంగా) ఏం చేస్తాం?

జూలీ : (లీలతో) నాలుగు రోజులన్నా వుండాలి, తప్పదు.

లీల : నాలుగురోజులా! ప్రభూ, చంపా గోలచేసి పారెయ్యరూ!

జూలీ : నాన్నా, ఇంక ప్యారీ, fancy రారా?

సుందర్ : ఏమో డియర్, తెలీదు.

లీల : ఎంత గట్టి మనసు రమది? మీకోసం పిల్లలు ఎంతో గోల పడుతున్నారు.

సుందర్ : (ఆ మాటలు ఇష్టంలేక లేచి వొళ్లు విరుచుకొని) ఇంకా ప్రేమ రాలేదా?

లీల : ప్రేమసంగతి చూశారా? ఎవరో ఆమె తల్లి తండ్రులకి లేనిపోనివుల్లలు పెడుతున్నారట-మీతో చాలా చనువుగా తిరుగుతుందనీ, మితి మీరి పోతోందనీ! (లీల ఆగింది. సుందర్ మాట్లాడలేదు.) సినిమాల్లో మాన్పించి పెళ్ళి చెయ్యమని బోధిస్తున్నారట, ఆతుచ్ఛు లెవరో?

[సుందర్ మాట్లాడలేదు.]

లీల : మీరేం చెయ్యరా?

సుందర్ : ఏం చెయ్యను? ఏం చెయ్యాలీ!

జూలీ : వాళ్ళెవరో కనుక్కుని, తన్ను, నాన్నా!

సుందర్ ; తన్నులతో నీచత్వం బాగుపడదు జూలీ!

లీల : మీరు కాకపోతే ఆమెకి ఇంకెవరు?

సుందర్ : స్వయంగా రక్షించుకునే ఆసక్తి ఎవరికి వారికే వుండాలి. అంట్లాంటి వాళ్ళకే సహాయం ఉపకరిస్తుంది. పాపం. ప్రేమ, పిచ్చిప్రేమ!

[అంటోలేచి పావురాల దగ్గిరికి వెళ్లాడు. జూలీ వెంటవెళ్లింది. ఇద్దరూ పావురాలతో ఆడుకుంటున్నారు. లీల చూస్తూనుంచుంది. ఇందిరా, ప్రేమా, ఆనంద్ వొచ్చారు, లీల దగ్గరికి. సుందర్‌నీ జూలీని చూస్తున్నారు.]

ప్రేమ : లీలా! ఈవాళ సుందర్‌నిచూస్తే ఎవరు జ్ఞాపకం వొస్తున్నారు.

[లీల చెప్పలేక పోయింది. సుందర్ పిల్లనిచూసికూడా రాడు.]

ప్రేమ : సరిగా ముక్తిలో బావువా లాగున్నాడు.

ఇందిర : ఎవరూ లేకపోతే పొద్దస్తమానం వాటితోనే ఆడుకుంటూ వుంటాడు.

ఆనంద్ : జగన్నాథ శాస్త్రిగారంటారు కదా, సుందర్ పావురాలని ఇట్లా పెంచి, బుజంమీదికి ఎగిరించుకుని, మెడ నులిమి తింటాట్ట.

ప్రేమ : (సుందర్ బుజంమీదఉన్న పావురాయినిచూస్తో బిగ్గరిగా) ఏం సుందర్, నువ్వు మిన్నిని తింటావుట. జగన్నాథశాస్త్రి అన్నాట్ట.

సుందర్ : (పావురం వంకచూస్తో) ఏం మిన్నీ, నిన్ను తింటానా నేను ?

[అంటో ఇందిరావాళ్ళదగ్గిరికి వొచ్చాడు.]

ఆనంద్ :(సుందర్‌తో) మీకు గొర్రెపిల్ల వుండేదిటకదూ!

ప్రేమ. దాన్నేం చేశాడని చెప్పారు ?

ఆనంద్ : (సుందర్‌తో) మీరుదాన్ని పాపా, పాపా అని ముద్దుగాపిలిచి, వీపు నిమురుతో మీ దాసీలచేత గొంతు కోయించారట.

జూలీ : నాన్, నీకు ధైర్యంవుంటే ఆపనే చేసివుండే వాడివి కదూ...

సుందర్ : పాపం, పాపా కారుకిందపడి రెండుకాళ్ళూ విరక్కొట్టుకుంది. ౼జంగా నాకు ధైర్యమే వుంటే ఆపనే చేసి వుండవలసింది.

ప్రేమ : ఎవరండీ ఆమాట అన్న ఘాతకుడు!

ఇందిర : నాకు తెలుసు. ఆ పుణ్యాత్ముడే భార్యకి బల

వంతాన గర్భం తెప్పించి, అదిపోగొట్టుకునే దాకా ఆమెని వేధించి మందు లిప్పించి ప్రాణంతీశాడు. తరవాతమూణ్ణెల్ల వరకు పత్రికల్లో పద్యరూపానా, రచనరూపానా యేడుస్తునే, ముచ్చటగా ఇంకో నిర్భాగ్యురాల్ని ముడిపెట్టుకున్నాడు.

ఆనంద్ : (సుందర్‌తో) ఎన్ని scandals చెపుతారండీ మీమీద! వీళ్ళందరూ ఇష్టమొచ్చినట్టు, వాగకుండా మీ అసలైన జీవితం వ్రాయాలండీ.

ఇందిర : వాళ్ళకి అంతమాత్రం తెలీకనా! కుళ్లుమోతు తనం. అంతకన్న ఏమీ లేదు.

లీల : (సుందర్‌తో) జగద్భావగారు నాతో చెప్పారు. ఒకసారి మీరు కనపడ్డప్పుడు 'మీ జూలీ ఎట్లావుంది,' అని అడిగారట ఆయన. మీరు She is so beautiful and vivacious that I wish I marrid her myself.'' అన్నారట కదూ!

[సుందర్ సంతోషంగా నవ్వుతున్నాడు.]

లీల : ఆయనపైగా 'చూడండి అతనికి నీతి అనేదిలేక పోవడమే అనుకున్నాను గాని ఇంత sexual pervert అని మాత్రం అనుకోలేదు!' అన్నాడు.

ప్రేమ : (లీలతో) మీరేమన్నారు?

లీల : చాలా అందంగా సహజంగా వున్నాయే ఆమాటలు... ఎందుకు అట్లా అంటారు? అన్నాను. ఆనాటి నుంచి సుందర్ సంగతి నాతో మాట్లాడ్డం మానేశాడు.

ఇందిర : అంతేకాదు, ఆనాటినుంచి నువ్వూ అట్లాంటి దా... ని Scandals మాట్లాడి వుంట...

... : నిజం ఆలోచిస్తే, వీళ్లకి beauty కీ Vulgarity కీ

బేధం తెలీదను కుంటాను.

ఇందిర : వాళ్ళకి beauty vulgarity, valgarity beauty.

ప్రేమ : త్రిపాదిగారు మా సినిమాలో చేరారు. ఆయన నాకు dance నేర్పిస్తామన్నారు. నేను అక్కర్లేదంటే, వెళ్ళి extras లో రత్నమాలని వొప్పించి ఆమెకి నేర్పిస్తున్నారు.

[త్రిపాదిగారి dance imitate చేస్తుంది. త్రిపాదిగారు జుట్టూ గడ్డం శుభ్రంగా దువ్వుకుని, జరీఅంచు కాషాయబట్టతో వొచ్చారు.]

త్రిపాది : అట్లాకాదు, ప్రేమా! ఇట్లా.

[తను dance చేసి చూపుతున్నాడు. ప్రేమ నవ్వుతోంది.]

లీల : (అతని డాన్సు ఆపాలనే ప్రయత్నంలో) త్రిపాది గారూ, ఒక్కసారి యిట్లావొచ్చి మిన్నీని ఆశీర్వదించండి.

త్రిపాది : (జూలీవంకచూస్తో) ఏం సంగతి మిన్నీకి.

ఇందిర : మిన్నీ ఇవాళ గుడ్డుపెట్టింది.

త్రిపాది : (అర్థంకాక) లెఖ్ఖల్లోనా, జాగ్రఫీలోనా! (జూలీదగ్గిరి కెళ్ళి) విద్యాభి వృద్ధిరస్తూ!

[అందరూ నవ్వుతున్నారు.]

జూలీ : నేనుకాదు మిన్నీ. అదీ.

త్రిపాది : (తోణక్కుండా మిన్నీ దగ్గిరకువచ్చి) శీఘ్ర మేవ సుపుత్రా వాప్తిరస్తూ.

జూలీ : గుడ్డు చితికిపోయింది, నాన్!

త్రిపాది : (సుంగన్ తో) న్యాధిమేటర్సువారి కైలాస్, చూశారా! ఆ ఫల్మ్సుని స్వయంగా హిమాలయాల్లోకి వొచ్చి తీశారు. శంకర్ వేషంవెయ్యడానికి ఎవరన్నా దొరుకుతారేమోనని అన్ని ఆశ్రమాలూ వెతుకుతున్నారు.

సాధువు లందరూ గొప్పతపస్సు చేస్తున్నట్లు ముక్కు మూసుకుని ఎదురుగా కూచునేవారు.

ప్రేమ : దేనికండీ అట్లా కూచోడం, స్వామీజీ.

త్రిపాది : శంకర్ వేషానికి తీసుకుంటారనే ఆశతో.

[కోస్తున్నాడు చూడు, అన్నట్టుగా లీల ఇందిరవంక చూస్తుంది.]

త్రిపాది : నేనుమాత్రం గురుశుశ్రూషలో నిమగ్నుణ్ణయి వుండేవాణ్ని. కాని ఏ విధంగా చూశారో నన్ను! నన్ను శంకర్ వేషం వెయ్యమని ప్రాధేయపడ్డారు. నేను ఏమాత్రం వొప్పుకోలేదు.

ప్రేమ : ఎంతగొప్ప వారండీ మీరు, స్వామిజీ.

త్రిపాది : (పైకిచూస్తూ) కాని వాళ్ళగోలతో నా తపస్సంతా భంగమయింది. మా గురూజీ, " ఏమిటీగోలంతా యీ ఆశ్రమంలో! వీళ్ళని పంపిస్తావా, లేకపోతే నువ్వూ వెడతావా ?" అని బెదిరించేప్పటికి విధిలేక వేషం వెయ్యటానికి వొప్పుకోవలసి వొచ్చింది.

ప్రేమ: గడ్డానికి ఖర్చులేకండా, క్రేప్ హెయిర్ కలి వొచ్చిందన్నమాట! (సుందర్ తో) నువ్వుకైలాస్ ఫిల్ము చూశావు కదూ! దాంట్లో శంకర్ ప్రతాప్ కదూ వేసింది? లతియూ పార్వతి వేసింది!!

త్రిపాది: (నెంపాదిగా) నా పేరు అసలు పూర్వాశ్రమంలో ప్రతాపేనండి.

ప్రేమ: (ఆశ్చర్యంగా) ఏమిటి? మీరు ప్రతాప్ కుమార్!

[ఆయనకి shake hand ఇచ్చింది.]

ఆజ్ బడా శుభ్దిన్ హై. ఏదీ ఒక్కసారి పాడండి ఆపాట-

సెల యేటివొడ్డున విరహం భరించలేక పాడతారూ.

[త్రిపాది గొంతు సవరించుకొని అపశ్రుతిగా రాగం తీస్తున్నాడు. ప్రేమ నవ్వాపుకోలేక లోపలికి పరిగెత్తింది. వెనకే ఆనంద్ పరిగెత్తాడు.]

ఇందిర: ఇంకేం! సుందర్, మీ డైరెక్టరు ఎందుకు వెతుక్కుంటాడు ఖాన్‌సాహెబు వేషానికి! త్రిపాది స్వామి గారు వున్నారుగా?

త్రిపాది: నాకెందుకండీ? ఆ లీల అంతా కట్టిపెట్టి చాలారోజులయింది. సుందర కుమారా! మీరు ఒక్క ఉపకారం చెయ్యాలి. నా శిష్యురాళ్లు కావేరీ, భాగీరథీ, నా మాట నమ్మండి, మానవాతీతమైన ప్రతిభకలవాళ్లు. వాళ్లకి మీ చిత్రంలో...

సుం: నా రికమండేషన్ ఏమాత్రం ఉపయోగం లేదండీ.

త్రిపాది: అట్లా అంటే ఎవరు నమ్ముతారు లెండి? వాళ్లనే తీసుకొచ్చి ఒక్కసారి ఒక్క చిన్న సీను వేసి చూచితే మీకే తెలుస్తుంది. వెళ్ళొస్తాను. ఎనిమిదిన్నరకి గోరుగల్లు మహారాజావారితో appointment వుంది.

[త్రిపాది వెళ్లాడు]

ఇందిర: ప్రేమ్! త్రిపాది వెళ్లాడు.

[అనిపిలుస్తో లోపలికి వెళ్ళింది. ప్రేమ ఇంకో వేపునించివొచ్చింది.]

ప్రేమ: వెళ్ళాడా!

లీల: చాలా అర్జంటు పని వుందని వెళ్ళారు.

ప్రేమ: (గంతులేస్తో) ఏం లేదు, సుందర్! ఆరత్నమాలకి పాటలు నేర్పించాలని ఆ తొందరంతా. ప్రతాప్‌కుమా రట వీడు! వీడిమొహం.

లీల : క్లైలాస్ అనే film పేరు వినలేదే?

ప్రేమ : లేదు. అటువంటి film లోకంలో లేదు.

లీల : మరి ప్రతాప్ కుమార్ అన్నావే ప్రేమ్! ప్రతాప కుమార్ ఎవరు ?

ప్రేమ : ఏమో అట్లాంటివాడెవడూ లేడు. అతన్ని ఏడిపించాలని అన్నాను, అంతే.

[అందరు నవ్వుతున్నారు. బైటకారు ఆగినచప్పుడు]

సుందర్ : ప్రతాప్ కుమార్ అనే అతను ఉన్నాడు ప్రేమ్!......(లోపలికి వెళ్లబోతూ ఆగి) మీరుగూడా వస్తారా షూటింగుకి!

ప్రేమ : సుందర్, ఆనంద్ నాకో న్యూసెన్సు అయినాడు. ఇది మూడోమాటు తనని పెళ్ళిచేసుకోమని అడగడం!

లీల : పెళ్ళి చేసుకోమనా - అతనికి పెళ్ళిఅయింది అని అందికదూ ఇందిర!

ప్రేమ : లేదని చెప్పాడు నాతో...అంటే, సంసారంలేదన్నాడు...ఓహో...

లీల : చాలా ఘనుడులాగు వున్నాడే ?

ప్రేమ : సుందర్! నేను, ఇంకవాణ్ణి భరించలేను. అతను వొస్తే నేను రానిక్కడికి. ఒకసారి చెపితే, మనిషి కాడూ?

లీల : ఎవర్నంటే వాళ్ళని నమ్మేట్టున్నారు, సుందర్! రా వొద్దనండి.

ప్రేమ : సుందర్ నోటి నించిరాదు ఆమాట. అదే వొచ్చిన ఖర్మం.

[లోపలికి వెడుతున్నారు.]

## పదోరంగం

శుక్రవారం సాయంత్రం. సుందర్ ఇంట్లో డ్రాయింగ్ రూమ్. పంకజ్ మల్లిక్ 'యూం దర్దభరే' వినపడుతోంది. సోఫాలో జూలీ పడుకుని, చదువుకుంటో వుంటుంది. ఆమె బుజంమీద లూలూ పడుకుని వుంది. జూలి కళ్లంబడినీళ్లు. సుందర్ వొచ్చి రేడియో ఆర్పేశాడు. వెళ్లి ఆమె చేతులో పుస్తకం లాగేశాడు. జూలీ ఉలిక్కిపడి లేచింది.

సుందర్ : జూల్స్, సాయంత్రమైనా ఇంకా చదువేనా?

[జూలీ తలవొంచుకుని కళ్లు తుడుచుకుంటోంది]

జూలీ : (boredగా) ఏం చెయ్యాను ఇంతకన్న ?

[అంటో boredగా లేచి వెళ్లిపోయింది. సుందర్ కూచుని తన వేళ్ళని పరికించుకుంటో, తనలోతను నవ్వుకుంటున్నాడు. అమీరా వొచ్చి పువ్వులు వాజుల్లో సర్దుతోంది. సుందర్ అట్లానేవున్నాడు. అమీరా వెళ్ళి పోయింది. జూలీవచ్చింది. సుందర్ చూడలేదు.]

సుందర్ : అమీరాన్ !

జూలీ : (నవ్వుతో) ఎందుకండీ సుందర్‌గారు.

[సుందర్ లేచి నుంచున్నాడు ]

సుందర్ : నువ్వా !

[సుందర్ రేడియో తిప్పాడు, వొంగి.]

జూలీ : నాన్, ఇంకా వొంగు నాన్నా! నీ మొహం అందటం లేదూ.

[సుందర్ వొంగాడు. ఆమె అతని కళ్ళమీద ముద్దుపెట్టుకుంది.]

జూలీ : ఎంత అందంగా కనపడుతున్నావు, ఇవాళ !

[రేడియో తిప్పి సుందర్ సోఫామీద కూచున్నాడు. జూలీ పక్కనే కూచుంది. N. N. ముజుందార్ claronet వినపడు

తోంది. ఇద్దరూ వింటో కూచున్నారు. జూలీ కళ్ళంబడి నీళ్ల
కారుతున్నాయి. సుందర్ ఆమెని దగ్గరికి తీసుకుని తల నిమిరాడు.
ఆమీరా హుక్కా తీసుకొచ్చి పెట్టి వెళ్ళిపోయింది.]

సుందర్ : ఎందుకోయ్ !

జూలీ : (ఇబ్బందిగా) ఏంలేదు. ఇందాక చదువు
తున్నానే నీ నాటకం అదే జ్ఞాపకం వొస్తోంది. ఎందుకంత
దిగులుగా రాసి అందర్నీ ఏడిపిస్తావు ?

సుందర్ : (దిగులుగా) నాలాంటి అభాగ్యులకి జీవితం
చాలా దుఃఖకరమైనది, జూలీ! అందుకని నా నించిదిగులైన
నాటకాలే వొస్తాయి.

జూలీ : (నవ్వుతో) పిచ్చి, నాన్. ఎంత వొంటరిగా
ఉన్నావు ఇవాళ! నువ్వూ, నేనూ అంతే.

సుందర్ : (పరధ్యానంగా) To be with you is wonderful,
It is wonderful to be with you.

జూలీ : ఎందుకింత వొంటరిగా ఉన్నట్టు అనిపిస్తుంది
ఎప్పుడూ – ఎంతమంది వున్నా !

సుందర్ : (నిట్టూర్పు విడుస్తో) జీవితం అంటేనే వొంటరి
తనం జూలీ. Man is a lonesome creature.

[గడియారం ఆరు తరవాత అరగంట కొట్టింది. సుందర్ రేడియో
tuning తో తంటాలు పడుతున్నాడు.]

సుందర్ : మద్రాసు ఎక్కడో నీకు తెలుసా, జూల్సు !

జూలీ : ఏమో! బొంబే పక్కనే అనుకుంటాను. కొంచెం
ఇవతలికి తిప్పు చూద్దాం. ఆఁ అక్కడే.

[లీల కంఠం వినపడుతోంది. "ఎటుల వింపనేరుతు" అని
రేడియోలో లీల పాడుతోంది.]

సుందర్ : చలం పాటలాగు వుందే జూల్స్!

జూలీ : అట్లాగా! (అని Listener లో చూస్తోంది.) ఆయన పేరు వెయ్యలేదే!

సుందర్ : అటువంటివి వెయ్యరు, జూలీ!

[సుందర్ జూలీ అన్నీ మరిచి వింటున్నారు. లూలూ వొచ్చి దివాసీమీద పడుకుంది. భాగీరథీ, కావేరీ, ప్రసాదరావు వొచ్చారు. అమీరా ముందుగా వొచ్చి నుంచుంది.]

ప్రసా : నమస్కారమండీ - (అనుమానిస్తున్న భాగీరథీ కావేరినీ చూసి) రండీ, కూచోండి.

[ముగ్గురు కూచున్నారు.]

ప్రసా : లీలాదేవి కాదండీ పాడుతున్నది?

[ఎవరూ మాట్లాడరు]

ప్రసా : పదమూడో తారీఖున కావేరీ భాగీరథీ నృత్యం చేస్తారు, నవీన నృత్య కళాపరిషత్తులో, బళ్లారిలో. మీరు దయచేసి శ్రమఅనక సితార్ వాయించాలి, వీళ్ళ నృత్యానికి! జయపురం మహారాజాగారూ, ఇసికా చెంచయ్యగారూ, గవర్నరు దంపతులూ, ఉదయ షంకర్ వొస్తున్నారు.

అమీరా : (సుందర్‌తో) గవర్నరు దంపతులు వొస్తారంటున్నా మీరు మాట్లాడరేం?

[సుందర్ మాట్లాడలేము]

ప్రసా : జూలీ! నువ్వు కూడా ఏదన్నా నాట్యం......

[అని దీర్ఘంతీసి మూలిగి వూరుకున్నాడు. రెండు నిమిషాల తరవాత.]

ప్రసా : అది కేదారగౌళ కదండీ.

[మాటల్లేవు. భాగీరథీ కావేరీ పాటకి తాళం వేస్తున్నారు.]

ప్రసా : ఆహా, ఏం కంఠం!

[దానికీ ఎవరూ మాట్లాడకపోతే, ముగ్గురూ ఒకరి వొంక ఒకరు చూసుకుని లేచి నుంచున్నారు.]

ప్రసా : (అమీరాతో) మా అమ్మాయి బి. ఎ. ప్యాసయిందని ఇవాళే తెలిసింది.

అమీరా : అట్లాగా అండి!

ప్రసా : రేపు పొద్దున్న వొస్తాము, అమీరా!

[వెళ్లిపోయినారు]

జూలీ : కూచో అమీర్!

[అమీరా కూచుంది. సుందర్ లీల సంగీతం వింటో ఏదో struggle ఐ, అమీరా కేసి చూశాడు. అమీరా మూల బల్లమీద వున్న వైనుబుడ్డీ గ్లాసులూ అతని ముందర పెట్టింది. జూలీ గ్లాసుల్లో వైను పోసింది. సుందర్ తాగుతున్నాడు. జూలీ అప్పుడప్పుడూ రుచి చూస్తోంది. వుండి వుండి సుందర్ తాగుతున్నాడు. జూలీ అతని గ్లాసు నింపడానికి భయపడుతోంది.]

జూలీ : (ఆదుర్దాగా) నాన్, చాలు నాన్!

[సుందర్ ఆపేసి సంగీతం వింటున్నాడు. లీల 'ఆనాటి నా వోడు' పాడుతోంది. సుందర్ అమీరా వంక చూస్తున్నాడు. టయిమయిందని రేడియో వాళ్లు పాటని మధ్యలో ఆపారు.]

సుందర్ : (సగం వొళ్లు తెలీక) తక్కువందిపాట, అమీర్. (అమీరా పాడుతోంది) ఎంత శ్రావ్యంగా పాడతావు అమీర్!

అమీరా : ఆమె సంగీతం విని, నన్ను బావుంది అనడం అన్యాయం.

[మళ్ళీ పాడుతుంది. మధ్యలో సుందర్ దిల్‌రుబా వాయిస్తో పాడుతున్నాడు. ఇంకేదో పాట. అమీరా పాడడం ఆపింది. జూలీ, అమీరా stun ఐపోయి చూస్తున్నారు. అతను పాట మధ్య ఆపేసి వాగుతున్నాడు, ఆపాలనే జూలీ ప్రయత్నాన్ని లక్ష్యం చెయ్యకుండా. జూలీకి ఏం చెయ్యాలో తెలీక తంటాలుపడుతోంది. సుందర్ అమాంతం లేచి, అమీరాని లేవదీసి పట్టుకుని నుంచున్నాడు. అమీరా దిగ్భ్రాంతితో చూస్తోంది అతని వంక. జూలీ సోఫామీద కూచుని వాళ్ళిద్దర్నీ చూస్తోంది.]

సుందర్ : (ఆవేశంగా) అమీరాన్, అమీరాన్ angel. ఈ నిర్భాగ్యుడి మీద నీకు చాలా అనురాగం ఔనా!

[అమీరా మెల్లిగా అతన్ని తప్పించుకుని లోపలికి వెళ్ళింది. సుందర్ అల్లాగే నుంచుని మాట్లాడుతున్నాడు, ఇష్టం వచ్చినట్టు. జూలీ వచ్చి అతని చెయ్యి పట్టుకుని సోఫాలో కూచోపెట్టింది. అతను అయోమయంగా ఎదురుగుండా చూస్తున్నాడు. జూలీ ప్రేమగా అతని చెయ్యి నిమురుతుంది. అతను పాడుతున్నాడు.]

జూలీ : (దిగులుగా) వొద్దు నాన్! (సుందర్‌కి వినపడను గట్టిగా) వొద్దు నాన్నా.

[ఇంకా అతను వినిపించుకోక పోవడం చూసి చేత్తో అతని నోరు మూసింది.]

జూలీ : వొద్దంటే వినవేం!

సుందర్ : (జూలీ చెయ్యి తీసేసి, Peevishగా) నాకేం తోచటంలేదు. నీకేం తోచటంలేదు, నీకూ నాకూ ఏమీ తోచటంలేదు.

జూలీ : నా జుట్టుతో ఆడుకో.

[తల అతనివేపువంచింది. సుందర్ ఆమెతలని రెండువేపులా పట్టు కుని, ఆమె మొహాన్ని తన మొహానికి అదుముకుంటున్నాడు.]

జూలీ : ఉండు నాన్, ఊపిరాట్టం లేదు.

[జూలీ సుందర్ని వొదిలించుకుని పాడుతో డాన్సు చేస్తో, అతని వొళ్ళోకిదూకింది. అతని చంపమీద చేతులు వేసింది. అతను ఆమె చేతులు తీసి ముద్దు పెట్టుకుంటున్నాడు.]

జూలీ : (ప్రసాదరావుని వెక్కిరిస్తో) మా అమ్మాయిలు చాలా గొప్పగా dance చేస్తారండి. ఉదయ శంకర్ గారు చాలా చాలా మెచ్చుకున్నారు కూడాను. తమరు దయచేసి దిల్ రుబా వాయిస్తారా!

సుందర్ : ఈవాళ ఎంత ఆనందంగా వుంది జూలీ!

జూలీ : మరి ఇందాకన్నించి దిగులుగా మొహం పెట్టు కుని కూచున్నావే!

సుందర్ : (మెల్లిగా) ఆనందంలో బాధ; బాధలోనే ఆనందం; రెండూ కలిసి మధురంగా ఏడిపిస్తున్నాయి. జూలీ wonderful child, నువ్వే లేకపోతే ఎట్లా వుండేవాణ్ణో నేను.

జూలీ : నీకోసమే కదూ నేను వొచ్చింది ?

సుందర్ : ఎక్కడికి ?

జూలీ : ఈ లోకానికి. నువ్వు లేకపోతే అసలు వొచ్చే దాన్ని కాదు. వొచ్చినా, నువ్వు లేకపోవడం చూసి మళ్ళీ చంద్రలోకానికి వెళ్లిపోయేదాన్ని!

[లూలూ బైట కుయ్యో అని అరిచింది. జూలీ పరిగెత్తుకు వెళ్లింది. సుందర్ హుషారుగా లేచి అటూ ఇటూ వూగుతో కూని రాగాలు తీస్తున్నాడు. తనలో తను నవ్వు కుంటున్నాడు. తివాసీమీద కూచుని తాగుతున్నాడు. సీసా ఖాళీ అయింది. విసిరి పుచ్చుకుని

అవతల పారేశాడు. దిల్‌రుబా తీసుకుని వాయించాలని ప్రయత్ని స్తున్నాడు. అన్నీ అపస్వరాలతో భయంకరంగా మోగింది. దిల్‌రుబా కిందపడి పోయింది. జాలీ వొచ్చింది. సుందర్ గుర్తుపట్టడు. ఏం చెయ్యాలో తెలీక, రేడియో తిప్పి వెళ్లింది. కె.సి.దే. 'మత్‌భూల్ ముసాఫిర్' పాట వినపడుతోంది.]

సుందర్ : లీలా......

[లీల వచ్చిందనుకుని కలుసుకోడానికి లేవపోయి తూలుతున్నాడు.]

లీలా! లేవలేను, లోపలికి రా. వొచ్చావా! నాకోసం!

[ఆవేశంతో మళ్లీ లేవపోయినాడు.]

లీలా! లీ...లా...పడిపోతున్నాను... లేవతియ్యవా... లీ..ల్ !

[అని తడుముకుంటో, తివాసీమీద బోర్లా బొక్కలా నిలువునా పడిపోయినాడు. అమీరా వొచ్చింది. గుమ్మంలోంచి తొంగిచూసి తల వూయించి,జాలిగా పెదిమ విరిచి,లైటు స్విచ్చితీసి ఆర్పి, వెళ్లిపోయింది.రేడియోనించి గుండెలుఅదిరే సంగీతం వినపడుతోంది. రేడియోలోంచి మాత్రమే గదిలో కాంతి పడుతోంది. ప్రేమవచ్చింది, చాలా విచారంగా తూలుతూ.]

ప్రేమ : (రహస్యంగా చీకట్లో వెతుక్కుంటో) సుందర్!

సుందర్ లేడు...అవును. ఉండడు...ఇంక ఎక్కడికిపోనూ?

[తలుపు దగ్గిర కుర్చీలో కూలబడి గుండె పగిలేట్టు వెక్కి వెక్కి ఏడ్చింది.]

ప్రేమ : సుందర్ !

[లేచి రెండో తలుపు దగ్గిరికి వెడుతో,సుందర్‌ను తగిలి అతనిమీద పడ్డది. లేచి చూసుకుని 'సుందర్' అని, అతన్ని లేపాలని చూసింది. నిజం తెలుసుకుంది. భయంలో లేచి నుంచుంది.]

ప్రేమ : సుందర్ ... పాపం ... సుందర్ ... నీదిగుళ్ళని

నువ్వే మోసుకోలేక...ఇట్లా ఏనావా, సుందర్! వెర్రి దాన్ని, నీమీద ఆనుకుందా మనుకున్నాను. ఇట్లా పడిపోయే నీమీద...ఇంకెవరు నాకు?...వొప్పుకోను. నాభారం...నీ మీద వెయ్యడానికి వొప్పుకోను, సుందర్......

[అతని వేపు చూస్తో నుంచుని చీకట్లో మాయమయింది. రేడియో పాడుతోంది. ఏడు గంటలు కొట్టింది. లీల వొచ్చింది. బల్లమీద గులాబి పువ్వులు వలలో పెట్టుకుంది. చుట్టూ చూసి, పడి వున్న సుందర్ని చూసి, లైటు వేసింది. నిర్ఘాంతపోయింది. గుబులుగా అతనివొంక చూస్తూ నుంచుంది. వొంగి అతన్ని వూపింది.]

లీల : సుందర్!

[అతని బుజాలు పట్టుకొని వూయించింది]

లీల : సుందర్...లే.

[చేతుల్తో లేపనెత్తింది. సుందర్ కళ్లు మూసుకునే ఆమె బుజం మీద వాలిపోయినాడు.]

లీల : సుందర్! కళ్లు తెరు. మేలుకో.

[లీలకి ఏమీ తోచలేదు]

లీల : అమీరా, అమీరా......

అమీరా: (లోపల్నించే) భయపడకండి. నేనువస్తున్నాను.

[జాలీ, అమీరా వొచ్చారు. అమీరా, లీలా సుందర్ని లోపలికి నడిపించుకుని తీసికెళ్ళారు. జాలీ లోపల గొప్ప emotion కలుగుతోంది. లీల వొచ్చింది. లీల జాలీని దగ్గిరికి తీసుకుంది]

లీల : జాలీ!

[జాలీ అమాంతం లీలని కావిలించుకుని ఏడుస్తోంది]

లీల : (దయగా) జాలీ, నేను వున్నానుగా!

## పదకొండో రంగం

రాత్రి ఏడు గంటలు. సుందర్ ఇంటో డ్రాయింగ్ రూం. సుందర్ easy chair లో పడుకున్నాడు. లీలా, ఇందిరా అతని దగ్గిర కూచుని వున్నారు.

ఇందిర : (ఆవలిస్తూ) ఈ silence నేనింక భరించలేను. లీలా, ఏమన్నా పాడరాదూ పోనీ.

సుంద : నిశ్శబ్దంలో విశ్వగానాన్ని వినగలగాలి, ఇందిరా!

లీల : ప్రేమ అల్లరి చేస్తూ వుంటేనేగాని ఇందిరకి ఏమీ తోచదు.

సుందర్ : అవును. ప్రేమ రావటం లేదేం?

ఇందిర : అవును, సుందర్! నాకూ కనపడలేదు.

జూలీ : (లోపలికి వస్తూ) జబ్బు చేసిందేమో పాపం!

ఇందిర : యోగి తాళం పనుతో busy గా వుందేమో!

జూలీ : నిన్న వాళ్ళింటో ఎవత్తో 'ప్రేమో, ప్రేమో' అని కడుపునెప్పి వొచ్చినట్టు ఏడ్చింది కదూ లీలా!

[జూలీ, 'ప్రేమా, ప్రేమా' అని వెక్కిరిస్తో అనుకరించి పాడుతోంది. త్రిపాఠి ఆవేశంతో గుమ్మంలోంచి వాళ్ళ మీదకి దూకాడు]

త్రిపాఠి : (దూకుడుగా) scoundral చచ్చాడు నా చేతులో.

[చేతులు ఇటూ అటూ వూయించి, గుద్దురిమి చూశాడు. సుందర్‌ని ఏమన్నా చేస్తాడేమోనని, ఇందిర, లీల, అడ్డం నుంచున్నారు.

త్రిపాఠి : వెధవ stinking soul, spy.

[చప్పున విరాళతో లీల కుర్చీలో కూల బడ్డాడు.]

త్రిపాఠి : (ఉత్సాహం పోయి) ఎన్ని తన్నులు తంతే ఏం లాభం?

[కళ్లు మూసుకుని వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. "ఇదేమిటన్నట్టు" ఇందిరా, లీలా, సుందర్ వంక చూస్తున్నారు. సుందర్ నవ్వుతున్నాడు.]

త్రిపాఠి : మాతల్లి, మా బంగారు తల్లి, మా నవ్వుల కన్న— లేదు, విని సంతోషించడానికి !

ఇందిర : ఏమిటండీ !

త్రిపాఠి : (వెక్కిరిస్తో) ఏమిటి? ఏమిటిట? అవును. మీకేం? హాయిగా కూచుని 'ఏమిటి? ఏమిటి?' అని అడగండి. మీ కెవ్వరికీ విచారమున్నట్టు కనపడదే? ఏం, సుందరమూర్తీ! ఈ విషాదం మీ హృదయాన్నైనా కదల్చలేదా ?

లీల : ఏం విషాదం ?

త్రిపాఠి : వినలేదా మీరు ?... నేనే చెప్పాలా? .. నా నోటి నించే......

[ఏడుస్తున్నాడు. అమీరా వొచ్చి గుమ్మంలో నుంచుంది]

జూలీ : ప్రేమ వొస్తోంది. నవ్వుతుంది, ఏడుపుమానండి.

త్రిపాఠి : ఇంకేం ప్రేమ! (అరిచి ఏడుస్తున్నాడు.)

సుందర్ : ఊఁ.

[కుర్చీలోంచి లేచాడు]

ఇందిర : ప్రేమ...

త్రిపాఠి : పోయింది.

[జూలీ ఏడుస్తూంది. సుందర్ కుర్చీలో కూలబడ్డాడు. అమీరా పక్కకు వెళ్లింది.]

సుందర్ : (నెమ్మదిగా) ప్రేమా! ప్రేమ చచ్చిపోయిందా?

లీల : ఎట్లా ?

జూలీ : ఎందుకు చచ్చిపోయింది ?

ఇందిర : ఏడుపు మాని చెప్పండయ్యా, స్వామీ!

త్రిపాది : ఆ క్షుద్రంలో పడి - దుఃఖ సముద్రంలో అంధకారంలో తోచక నన్నూ కాలీక మునిగిపోయింది. ఇందరు మిత్రులుండి ఒక్కరూ ఆదుకునే వాళ్లు లేక, ఆ వెధవ పిశాచం వెంటబడితే, అంధకార జలంలో అణగారి పోయింది.

లీల : పిశాచం ఏమిటి?

త్రిపాది : వాడే! వాణ్ణిగా నేను చితక మితక, సున్నంలోకి ఎముక లేకండా తన్ని వొచ్చింది! ఏం లాభం!

ఇందిర : ఎవర్నండీ!

త్రిపాది : మీ అత్యంత ప్రియ మిత్రుడు, విశ్వాస పాత్రుడు - ఇంకెవరు?

ఇందిర : ఎవరు?

త్రిపాది : వాడే! ఆ అపానందుడే, మీ ఆనందుడు వాణ్ణి నిలువునా పాతేసినా పాపం వుందా?

ఇందిర : ఆనందా! ఆనందేం చేశాడు?

లీల : కావలిసే చచ్చి పోయిందా ప్రేమ!

త్రిపాది : వాడేగా! ఆ లుచ్ఛాడే యీ ఘాతకానికి కారణం! ఎందుకు రానిచ్చారో ఆ కాలసర్పాన్ని. అన్యాయంగా ప్రేమ ప్రాణాలు మింగాడు - నాకేరవక్రుడు, ఆ ఆనందనామకుడు.

ఇందిర : ఆనందేమిటి? మీరు పొరబడుతున్నారు.

త్రిపాది : బాగా తెలుసు, మీ కతని సంగతి! పాపం, ప్రేమని, నేను నిన్ను ప్రేమిస్తున్నాను, పెళ్ళి చేసుకోమని వేధించి, ఆమె ఎన్ని చివాట్లు పెట్టినా వదలక, నసపట్టి

ఆఖరికి ఆమెచేత చెప్పు దెబ్బలు తిని ఆ మూంకలో చేరాడు.

ఇందిర : ప్రేమని పెళ్లి చేసుకోమని అడగడమేమిటి? అతనికి ఇదివరకే పెళ్లి ఐతే!

లీల : ఏమిటి పెళ్లి అయిందా అతనికి? తనకి సంసారం లేదని చెప్పాడే?

త్రిపాది : ఈ నవయువకుల భాష వేరు లెండి. లేదంటే ప్రస్తుతం లేదన్నమాట. "ప్రేమ తనకి అతనిమీద ఇష్టం లేదంటే వాడు, అయితే నాకు నీమీద చాలా ప్రేమ, ఏం చెయ్యమంటావు? నేను ఇంత నిన్ను ప్రేమిస్తున్నానే? నువ్వు ఎందుకు ప్రేమించకూడదు నన్ను?" అని నస పట్టిస్తాడు. వాణ్ణేం చెయ్యాలి?

ఇందిర : నిజంగా ప్రేమించాడేమో, పాపం!

త్రిపాది : అవును నిజంగా, మనఃపూర్వకంగా అనేక మందిని ప్రేమించాడు. బెదిరించాడు. నాకానాడే తెలిసింది కావేరిలో 'కావేరిలో స్నానం చేసిన ఆనందమే ఆనందం' అన్న కక్కుమాట అన్నాడని ఆ పిల్ల చెప్పినా, మీ స్నేహితుడని వూరుకున్నాను. ఆప్రసాదరావూ అంతే. ఆ పిల్లలిద్దర్నీ సినిమాలో చేరిపిద్దామనివాడిప్రయత్నం. అది సాగ లేదు, ఏముంది? వీడితో కలసి, సుందర్‌గారిమీద కుళ్లు scandals చెప్పడం మొదలుపెట్టాడు.

అమీరా : ఓ! ఆపిల్లలు సినీమాలో చేరడానికి వొచ్చారన్నమాట! వాళ్ళమొహం చూడగానే అనుకున్నాను.

త్రిపాది : వాళ్ళనేమీ అనకండి. వాళ్లు చాలా అమాయికలు. ఆ ప్రసాదరావు వాళ్ళనట్లా తయారుచేశాడు.

ఈ వెధవ లిద్దరూ కలిసి 'సుందర్ ఆడవాళ్ళని నిలవనీడనీ, పైకి ఎంత మంచిగా నవ్వుతో ఉదారంగా కనపడతారో, లోపల అంత hypocrite అనీ, అతని simplicity, art దయా పైకి భేషజమనీ, దమ్మిడీలు లెఖ్ఖపెట్టుకునే పిసినిగొట్టు అనీ ప్రేమ వాణ్ణి ప్రేమించవోవడానికి సుందరే అభ్యంతరమనీ, ప్రచారం సాగించారు.

ఇందిర : కాలాంతకుడు లాగున్నాడే? ఎంత మోస పోయినానూ! నాదీ తప్పు సుందర్! వాడేదో గొప్ప admirer అని మోసపోయి నీమీద బలవంతంగా తోశాను.

సుందర్ : నీకుమాత్రం ఏం తెలుసు, పాపం!

లీల : అతన్నిచూస్తే ఎవరు మాత్రం ఎట్లా కనిపెట్ట గలరు? ఎంత refind గా, నమ్రతగా మెలిగేవాడు?

త్రిపాది : అట్లాంటివాళ్ళే చల్లగా గొంతుకులు కోసేది!

ఇందిర : ఎంత dirty soul కాకపోతే—

లీల : ప్రేమ ఎందుకు చచ్చిపోయింది?

త్రిపాది : ఈ rascal వెళ్ళి ప్రేమ తల్లి దండ్రులతో, ఆమె చాలా అల్లరి చిల్లరిగా తిరుగుతోందని, సుందర్ గారి మీదా ఆమెమీదా కలిపి dirty scandals చెప్పాడు. వాళ్లు ప్రేమని మీయింటికి రావొద్దన్నారు. ఆమె వొప్పుకోక పోతే, ఇంట్లోంచి పొమ్మన్నారు—

లీల : ఇదంతా ఎప్పుడు...

త్రిపాది : నిన్నసాయంత్రం—ఇంతా తరిమించి ఆమెకి రక్షణ ఇస్తానని వెంటపడ్డాడు. ఆమెకి ఇంక దిక్కులేక—

[త్రిపాది కంఠం పట్టుకుంది]

అమీరా : నిన్నరాత్రి చీకట్లో గేట్లోంచి తూలుతో వెళ్ళింది, ప్రేమగారే గావునండీ! ఎవరా, ఆశలన్నీ భగ్న మైనట్టు నడిచే ఆమె ఎవరా, అనుకున్నాను. మన ప్రేమ గారే నని తెలి స్తే—

[సుందర్ కుంగిపోతున్నాడు]

లీల: సుందర్, ప్రేమ ఆఖరిమిత్రుడవని నీదగ్గిరికివొచ్చిం దేమో—అప్పుడు నువ్వూ—

[సుందర్‌తల ముందుకు పడిపోయింది. హీనస్వరంతో 'అమీరా!' అని కళ్లు మూసుకున్నాడు. అమీరా అర్థం చేసుకుని వెళ్లింది. జూలీ సుందర్ వీపుమీద చెయ్యేసి కూచుంది. కంఠాలు తగ్గించి మాట్లాడుకున్నారు. లీల సుందర్ని కనిపెట్టి మాట్లాడుతోంది]

జూలీ : (త్రిపాదితో) వాడిదగ్గిరికి నన్ను ఒక్కసారి తీసుకు వెళ్ళరూ? వాణ్ణి పట్టుకుని—

[అమీరా wine తీసుకొచ్చింది. లీల సుందర్‌చేత తాగిస్తోంది]

అమీరా : ఆయన వూరుకున్నాడా!

త్రిపాది : వెధవ coward! వాడి ఆటలు సాగినంతసేపే వాడి ధైర్యం.

జూలీ : ఇట్లాటప్పుడు అమ్మే వుంటేనా!

అమీరా: సితారాగారే వుంటేనా, ఇట్లాంటి వాళ్ళకి ఇంటో అడుగు పెట్టడానికి వీలు వుండేదా?

త్రిపాది : (సుందర్తో) ఎందుకు రానిస్తారండీ, వీళ్ళందర్నీ!

ఇందిర : అవును సుందర్! నీ మెత్తతనం చూసుకుని యీతుకాడీ మూక అంతా నీనెత్తి ఎక్కుతున్నారు. ప్రతి చాకలిరాముడూ, మంగలి మాధవుడూ, నీ admirer అని

రావడమే! వాళ్ళే బాగుపడాలని నీ దగ్గిరికి వొస్తున్నా రను కుంటున్నావు. వాళ్ళకిలేని ఆనందాన్నీ, స్వేచ్ఛనీ, నీవేదో బావుకుపోతున్నావని, దాంటో ఏ కొంచెమన్నా ఏరుకుందా మని వొచ్చి, నీ శాంతినీ, సౌఖ్యాన్నీ చెదరకొడతారు.

జూలీ : ఇంక ముందు ఎవడన్నా వొచ్చాడా,...

[బైట బూట్సుల చప్పుడు]

ఇందిర : (చప్పున లేచి కోపంగా) ఎవరది?

[త్రిపాది లేచి కొట్టేట్టు చూస్తున్నాడు ఆషా టెలిగ్రాం తీసుకుని లోపలికివచ్చి లీలకి ఇచ్చింది. లీల చదువుతుంది]

లీల : కృష్ణ దగ్గిర్నించి—How are you? We are very anxious. [అని చదివి బల్లమీద పెట్టింది]

ఇందిర : Reply paid లాగుంది లీలా!

లీల : ఓ—వ్రాయాలి.

[అని పరిచిపోయింది. నిశ్శబ్దత.]

త్రిపాది : ఎంత చిన్నపోయిందో ఇల్లంతా! ప్రేమ నవ్వులతో ఇల్లంతా కలకలలాడుతూ ఉండేది. ఆమె పాటా, నృత్యం దేవలోకంనించి తప్పి జారి ఏ గంధర్వకన్యో ఇలా లోకంలోకి అవతరించినట్టు ఉండేది.

[త్రిపాది రుమాల్తో కళ్ళు తుడుచుకుంటున్నాడు. జూలీ ఏడ్చేట్టుగా ఉంది. అది చూసి అమీరా జూలీని తీసుకు వెళ్ళిపోయింది]

త్రిపాది : సుందర్ మీద కసి తీసుకోటం చాత కాక ప్రేమని బలి తీసుకున్నాడు, ఆ భేతాళుడు.

ఇందిర : మిమ్మన్ని వెక్కిరించి ఏడిపించే అల్లరి ప్రేమ కోసం, మీకింత విచారం ఆశ్చర్యంగా ఉంది.

త్రిపాఠి : నాకేం కోపం? పసిపిల్ల! ఆమె కాకపోతే ఎవరికండీ నామీద అంత ప్రేమ! అంత ధైర్యంగా నన్ను వెక్కిరించేందుకు ఎవరికుంటాయి గుండెలు! ఆమె ఆనందం కోసమేగా నే నన్నికథలు కల్పించుకుని, అబద్ధాలు చెప్పి, ఆమెచేత అల్లరి చేయించుకుంది! ఇంక ఈ ముసలి జన్మకి ......(చప్పున లేచి) వెళ్ళి వస్తానండీ, సుందర్‌గారూ!

ఇందిర : నేనూ వస్తున్నాను, ఉండండి, మాట్లాడాలి.

[ఇద్దరూ వెళ్ళారు. లీల సుందర్‌వంక చూస్తోంది]

సుందర్ : ప్రేమ్! పిచ్చి ప్రేమ్! ఏంచేశాను, నిన్ను! నన్ను ఏం చేసుకుంటే—ఎట్లా ఊరుకోను? ఏంచెయ్యనూ?

[వైన్‌బాటిల్ విసిరి గోడనేసి కొడతాడు]

లీల : (భయంగా) సుందర్!

సుందర్ : నువ్వున్నావా? అందరూవిడిచిపోలేదూనన్ను!

లీల : సుందర్!

సుందర్ : ప్రేమను చంపాను......

లీల : నే నున్నాను.

సుందర్ : ఎన్నాళ్ళు!

లీల : ఎప్పటికీ......

[సుందర్ లీలవేపు చూశాడు. లీల అతని వొంక చిరునవ్వుతో చూసింది. సుందర్ ఆమె చేతులు పట్టుకున్నాడు]

సుందర్ : లీలా, లీలా! నిజంగానేనా లీలా!

[ఇద్దరూ ప్రపంచాన్ని మరిచి ఒకరినొకరు చూసుకుంటో మాట్లాడకండా కూచున్నారు]

## పన్నెండవ రంగం

రాత్రి ఎనిమిది గంటలు. సుందర్ దిల్‌రుబా వాయిస్తున్నాడు లీల పాడుతోంది. జూలీ dance చేస్తోంది. బైట కారు చప్పుడు. జూలీ dance ఆపింది.

జూలీ : అమ్మ వొచ్చింది.

[బైటికి పరిగెత్తుకు వెళ్లింది. బైట, 'జూలీ, నువ్వు fairy, అనుకున్నాను.' అంటూ జూలీని దగ్గిరిగా పట్టుకుని కృష్ణ వొచ్చాడు సుందర్ లేచాడు. క్రిష్ణా సుందర్ కావిలించుకున్నారు.]

కృష్ణ : My dear poet ! How are you ?

సుందర్ : O.K. specially (లీల వేపు తిరిగి) ఈమె నా లీల!

[అని నాలిక కరుచుకున్నాడు]

కృష్ణ : (కొంటెగా లీలతో) మిమ్మన్ని ఎక్కడో చూసినట్టున్నానే !

[లీల బిగ్గిరిగా నవ్వింది. అందరూ నవ్వారు.]

లీల : నన్ను మీరు ఎక్కడా చూసివుండరు లెండి. మీరు అందర్నీ ఎక్కడో ఎప్పుడో చూసినట్టే భ్రమపడతారు.

సుందర్ : Boy, నువ్వు వొచ్చావు. ఇంక మాకు తోచక పోవడమంటో వుండదు.

[అమీరా వొచ్చింది]

అమీరా : అమ్మా......

లీల : (జూలీతో) జూలీ నీకు నిద్రరావటం లేదూ ?

కృష్ణ : జూలీ ఎంత మారిపోయిందో ? మరీ, రోజు

రోజూ నీలాగే తయారవుతోంది, సుందర్! ఒకరోజు జూలీ బీచిలో నిద్రపోతే మర్చిపోయి వొచ్చేశాము, వొంటరిగా సముద్రానికి వొదిలి. సగం దోవలో జ్ఞాపకం వొచ్చింది. వెనక్కి వెళ్లి తీసుకొచ్చాము.

లీల: సుందరేనా మరిచిపోయింది.

కృష్ణ: ఇంకెవరు? పైగా చీకట్లో జూలీ ఏదంటే ఇదుగో నాతో నేవస్తోంది అన్నాడు.

లీల: ( caressగా సుందర్ బుజంమీాద కొట్టి ) ఇప్పటికీ అంతే! మతి మరుపు!

కృష్ణ: (ఆ తాకడం అట్టే ఇష్టపడక) లీలా, How do you like Sunder! You seem to be getting ~~unfavourably~~. సుందర్! చెప్పడం మరిచాను. లీల మొన్నటిదాకా నీ జన్మశత్రువు. ఏం లీలా ఏమంటావు ఇప్పుడు? సుందర్ ఎంత glorious nice మేనో ఇప్పుడన్నా తెలిసిందా?

లీల: (కళ్లు కిందికి వాల్చి నెమ్మదిగా, సిగ్గుగా) నువ్వు అనుకో లేనంత ఎక్కువగా.

[కృష్ణ ఆమాటలికి అదరడం లోపలే అణుచుకుని, మాట తప్పించడానికి ప్రయత్నిస్తాడు]

కృష్ణ: మద్రాసు ఎట్లా వుంది లీలా! చాలా enjoy చేశావనుకుంటాను! నీ పాట చాలా బావుంది. బెజవాడ క్లబ్బులో అందరూ విన్నారు తెలుసునా!

సుందర్: Asses.

అమీరా: అమ్మా...పక్క......

లీల: ప్రభూ, చంపా, రాలేదేం?

కృష్ణ : ఏదీ నీకు ఎన్ని ఉత్తరాలు రాసినా, జవాబు లేద య్యేను! టెలిగ్రాంకీ జవాబు లేదు. ఏమైనావో అని బైలు దేరాను ఒక్క రోజు ఫీలు చేసుకొని. ఒక్క వుత్తరమన్నా రాయలేదేం లీలా నువ్వు!

లీల : రాయలేదూ? రాశినట్టే వున్నాను!

అమీరా : అమ్మా! పక్కలు—

జూలీ : అమ్మకి పక్క నా గదిలో వేయించు అమీరా!

కృష్ణ : ఏమిటి? సుందర్ ఇంటి charge తీసుకొన్న ట్టున్నావే, లీలా!

లీల : అవును. పాపం సుందర్‌ని నేను కాకపోతే ఎవరు చూస్తారు?

కృష్ణ : మరి....

జూలీ : అమ్మకి....

సుందర్ : అమ్మ ఇప్పుడప్పుడే రాదేమో, జూలీ.

అమీరా : అమ్మా......

లీల : కృష్ణా! నువ్వు ఇక్కడే పడుకుంటావు కదూ!

కృష్ణ : (ఆశ్చర్యంతో) కాక!

లీల : సరే, అమీరా. కృష్ణకి చిన్న గదిలో వెయ్యి.

[కృష్ణ ఆలోచిస్తున్నాడు. ఆ మాటలు]

సామాను ఆ గదిలోనే పెట్టించు.

కృష్ణ : నీ సామానూ పెట్టమను. సర్దేసుకుందాం.

లీల : నా సామానా!

[సుందర్ వంక చూస్తోంది]

జూలీ : ఏమిటి లీలా, వెళ్ళిపోతావా నువ్వు! (మాటలు లేవు) చూడు నాన్నా, మనతో వెళ్ళనని చెప్పి పైగా!

[నిశ్శబ్దం ; జూలీ భరించలేదు. లేచి లీల ఒళ్లో కూచుని మెడ కావిలించుకుని వెళ్ల వొద్దు అని ఏడుస్తోంది

లీల : (జూలీని ముద్దుచేస్తో) నే నెక్కడికీ వెళ్లను జూలీ, ఏడవకు——

జూలీ : నిజం!

కృష్ణ : మీ అమ్మ వొస్తోందిగా!

జూలీ : అమ్మరానీ! లీలని మాత్రం వొదల్లేను. నాన్న అంతే. లీలని తీసికెళ్ళి నాన్నని ఏడిపిస్తావా?

సుందర్ : (కృష్ణ బాధా, జూలీ బాధా చూస్తో) నువ్వు వెళ్లి పడుకో జూలీ. లీల ఎక్కడికీ వెళ్లదు——

జూలీ : నిద్ర పోతోవుంటే వెళ్ళిపోతుంది.

సుందర్ : (దిగులుగా) నే నెప్పుడన్నా నీతో అబద్ధం చెప్పానా, జూలీ!

జూలీ : నీకు తెలీకండా వెళ్లిపోతుందేమో!

సుందర్ : లీలని అడుగు.

లీల : అబద్ధం కాదు. వెళ్ళను జూలీ.

[జూలీ లీలని ముద్దుపెట్టుకుని, triumphantగా కృష్ణ వంక చూసి లమెతో వెళ్లిపోయింది] కొంచెంసేపు ఎవరూ మాట్లాడలేదు]

లీల : (నెమ్మదిగా) నే నిప్పు డప్పుడే రాను కృష్ణా.

కృష్ణ : కారణం?

లీల : కారణం ఇంకా రూఢిగా నాకే తెలీనప్పుడు నువ్వు అంతటితో వొదిలెయ్యరాదూ!

కృష్ణ : (Bitter గా) తెలుస్తోనే వుంది.

సుందర్ : కృష్ణా, ప్రపంచంలో ఏ సంగతీ నిజం చెప్పడమూ, తెలుసుకోడమూ రెండూ సులభమైన పనులు కావు. ముఖ్యం ఇట్లాంటి విషయాలు.

కృష్ణ : నేను dreamer ని కాదు, active wokerని సుందర్. నాకు facts కావాలి...లీలా! ఎప్పుడు, ఎంతకాలంలో రాదలుచుకున్నావో, రావడానికి వీలవుతుందో, ఏమన్నా చెప్పగలవా? నీ dream world లో తొంగిచూసి ... (లీల మాట్లాడదు)...అసలు రాతలుచుకున్నావా?

లీల : నా చేతులో ఏమీ లేదు.

[కృష్ణ సుందర్ వేపు చూశాడు.]

లీల : ఎవరిచేతులోనూ ఏమీ లేదు.

కృష్ణ : నాకు వొదిలేస్తే, నా చేతులోవుంది, నీ కళ్లు తెరవడం.

[లీల మాట్లాడలేదు.]

సుందర్ : (నెమ్మదిగా) మరి call వొచ్చింది కదా, నువ్వు ఈ సారి సత్యాగ్రహం చెయ్యబోవటం లేదా!

కృష్ణ : చెయ్యబోతున్నాను గనకనే ఈ తొందర. నేనూ లేక, ఇట్లా పిల్లలూ...

సుందర్ : పిల్లల్ని ఇక్కడికి పంపించు.

కృష్ణ : ఇక్కడ happy గా వుండరు.

లీల : ఎందుకు వుండరు? జాలీని చూడు.

కష్ణ : జాలీ సంగతి వేరు.

లీల : (కోపంగా) జూలీ సంగతి వేరైతే, నా సంగతీ వేరే. వాళ్ళని పెంచడానికి నేనూ పనికిరాను.

కృష్ణ : (డెస్పరేట్‌గా) లీలా, ఓసారి బైటికిరా.

సుందర్ : నేనే వెడతాను.

లీల : (ఎమోషనల్‌గా) వొద్దు, సుందర్! నువ్వు కదల వొద్దు.

కృష్ణ : (కోపంగా) సుందర్ పిచ్చి బాగా ఎక్కింది!

లీల : సుందర్ పిచ్చివాడా! గంట కిందటివరకూ నీకు ideal man ఏ అనుకుంటూను.

కృష్ణ : అతని కళని ఆరాధిస్తానుగాని, పిచ్చిని ఆరాధిస్తానా! అతనిముందే warn చేస్తున్నాను. ఏ స్త్రీకిగాని అతన్ని నమ్మి, అతనిమీద ఆధారపడడమంత అధోగతి ఇంకోటి లేదు. అందులో నీకు! అంత తెలివైనదానివి, నిబ్బరస్తురాలివి.

లీల : అంత దుర్మార్గుడని చెప్పలేదే నువ్వు!

కృష్ణ : అది కాదు. అతని సంగతే అతను చూసుకో లేడు. ఇంకోరి సంగతి......

లీల : అందుకునే అతనికోసం......

కృష్ణ : ఐతే అతనికి ఎవరూ లేరని, సంసారాన్ని వొదిలి, నేను కూడా అవసరం లేకండా......

సుందర్ : నువ్వూ వుండు కృష్ణా!......

లీల : నువ్వూ అవసరమే. పిల్లలూ అవసరమే. కాని... నా త్యాగాన్ని అర్థం చేసుకోలేవా?

కృష్ణ : స్వార్థం.

లీల : నన్ను వొదిలి నెలలకి నెలలు దేశంకోసమని జైలుకి వెళ్ళడంలో స్వార్థమేమీ కనపడదు నీకు? నీ దేశ సేవ త్యాగమై, నా ప్రేమ జీవనం స్వార్థమైతే, త్యాగా మనే మాటకి అర్థం లేదన్నమాట!

[సుందర్ లేచి కృష్ణ బుజంమీద కొట్టి]

సుందర్ : Poor dear Krishna !

కృష్ణ : (సుందర్ చెయ్యిని ప్రేమతో పట్టుకుని) నా happiness ని ruin చేశావు సుందర్ !

సుందర్ : Boy. I am very sorry. Life is pain-specially for noble souls like you.

కృష్ణ : (కన్నీళ్ళతో) అవును. కాని Life నా dearest friend చేతే నన్ను stab చేయిస్తోం దనుకో లేదు.

[సుందర్ కన్నీళ్ళతో మొహం తిప్పుకున్నాడు. వెళ్లి దూరంగా కూచుని సితార్ వాయిస్తున్నాడు].

లీల : నా సంగతి ఏమన్నా అనుకో కృష్ణా! సుందర్ని doubt చెయ్యకు. నువ్వు ఇదివరకు అనేవాడివే, అంతకన్న గొప్పవాడు సుందర్. నిన్ను-కృష్ణా! సుందర్ కి నీమీద ఎంత ప్రేమో నువ్వు ఎరగవు. ఆ ప్రేమని lose అయ్యే situation న్ని face చేశాడంటే, అతను ఎంతో గొప్ప struggle లోంచి, అగ్ని లోనించి నడిచాడో ఊహించుకోలేవా! మా ఇద్దర్నీ అన్యాయంగా తలుచుకోడం జీవితంలో ఎన్నడూ మరవలేని ద్రోహం నీకు నువ్వు చేసుకోడం; అంత గొప్ప loss ఎవరికీ ఎప్పుడూ కలగదు. మా శక్తులకి మించిన గొప్పశక్తి మా హృదయాల్ని వశపరుచుకుంది. దాన్ని తృణీకరించడం

మన ముగ్గురికీ అపరాధం! నేను నీతో వొచ్చినా, ఏం లాభం? ఇదివరకులాగు వుండలేను. నాలో ప్రతి అణువూ మారిపోయింది. నీకు క్షోభ తప్ప ఏమాత్రం...

[సుందర్ సితారుమీద వాయిస్తున్న పాట దూరంనించి కంఠంతో పాడుతో, వినపడుతోంది. లీల ఆగింది. పాట దగ్గిరిగా వొస్తోంది. ఆ కంఠం విని సుందర్ సంతోషంతో తలెత్తి చూస్తున్నాడు. చెట్లలోంచి సితారా వొచ్చింది. సుందర్ సితార్ని కింద పారేసి ఆమెకి ఎదురు వెళ్ళాడు]

సుందర్ : సితార్ !

[ఆమె ఇంకా పాడుతోనే, తలలో గులాబి పూలు తీసి, వాటి రేకలు అతని తలమీద రాలుస్తోంది. సితారా అతని మొహంకేసి ఆశ్చర్యంతో చూస్తోంది]

సుందర్ : ఏమిటి ?

[అట్లా చూస్తావు అన్నమాట]

సితార్ : (సంతోషంతో) ఇంతెగా ఎట్లా మారావు సుందర్ !

[అతని గడ్డం పట్టుకుని మొహంలోకి చూస్తోంది. కృష్ణ disinterested గా తలవొంచి కూచున్నాడు.]

సితార్ : గొప్ప happiness తో fulfilment తో నిండినట్లు కనబడుతున్నావు. దుఃఖమే ఎరగని పసిపాపలాగ నవ్వుతున్నాయి నీ కళ్ళు !

సుందర్ : నిన్ను చూసి—

సితార్ : నన్ను చూడక ముందే—ఏమిటీ మార్పు? ఏ దేవత కరుణించి ప్రసాదించింది నీకీ ఆనందాన్ని !

సుందర్ : (లీలని చూపుతో) ఈమె—

సితారా : నీ......

సుందర్ : లీల......

సితారా : ఈ ఆనందమంతా ఆమె లీల! ఏ మహా తపస్సు చేసి ఈమెని సృష్టించుకో గలిగావు! సుందర్, ఇన్నేళ్ళూ నీ కల్లో సంచరించే దేవత - ఈనాటికి నీకు ప్రత్యక్షమయిందా!

సుందర్ : ఈమె కృష్ణ......

కృష్ణ : సితారా! నన్ను మరిచిపోయినావా?

సితారా : కృష్ణా, మన మెప్పుడన్నా అనుకున్నామా, సుందర్ ఆదర్శ స్త్రీ నిజంగా ఇంతగొప్పగా మూర్తీభవిస్తుం దని! సుందర్ మనతో అట్లాంటి ఆమె తన జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ప్రవేశించి తీరాలని అన్నప్పుడు, మనం నవ్వేవాళ్ళం. అట్లాంటి స్త్రీ భూలోకంలో లేదు. ఇంక బ్రహ్మమల్లే నువ్వే సృష్టించుకుని ప్రేమించవలిసిందే అని - చూడు వాళ్ళిద్దర్ని! ఒకరికోసం ఒకరి సృష్టి పొందారు. ఏ లోకానికి సంబంధించిన ప్రేమికులో, తప్పిజారి యీ తోటలోకి విహారార్థం దిగినట్టు కనపడుతున్నారు. (క్రిష్ణ బుజం పట్టుకు వూగించి) మాట్లాడవేం? ఆ దృశ్యంతో నీ కళ్లు ధన్యంకావటం లేదా? ఈమెని చూసి నేను ఈర్ష్య పడుతున్నాను. కృష్ణా! నాకు అసాధ్యమైన సాఫల్యాన్ని ఈమె సుందర్‌కి ఇవ్వ కలిగిందని! ఎంత అదృష్టవంతురా లైతే సుందర్ గొప్ప ప్రేమకి అర్హురాలు కాగలదు?

సుందర్ కళ్ళవంక చూడు. ఆవేపు తిరిగినప్పుడల్లా ఎన్నడూలేని ఆ ఆరాధన! అతని పాట దూరాన్నించి వినే ప్పటికే తెలిసింది ఆ సంపూర్ణత! ఎప్పుడూ లోకమంతా నశిస్తున్న దిగులు వినిపించే ఆ స్వరాలు, నా హృదయం మీద ఈనాడు ఆక్రమించి గంతులేశాయి. కొత్తచిత్రాలు ఏమన్నా వ్రాశావా? కుంచెని యీ ఆనందంలో ముంచి!

[ఎదురుగా తలెత్తి జూలీ చిత్రాన్ని చూసింది. ఒక్క గంతులో దూకింది.]

సితారా: (చిత్రాన్ని కావిలించుకుని, కన్నీళ్లతో) జూలీ! (దూరంగా జరిగిచూస్తో) ఎంత మారిందో! నా పోలికే పోయింది.

సుందర్: అంతా అతని పోలిక. క్రమంగా.........

[చప్పున ఆగాడు, చెప్పకూడని సంగతి అన్నట్టు.]

సితారా: (ఆలోచనగా) అవును. అవే పెదిమలు...

లీల: సుందర్! ఏమిటి? జూలీ...నీ...

సితారా: (లీలతో) నీతో చెప్పనే లేదా సుందర్! అవునుపాపం! ఎట్లా చెప్పగలడు? తనని వాంచించిన స్త్రీనైనా పేరు భద్రంగా కాపాడే సుందర్ లీలతోనైనా చెప్ప లేదా. ఎంతగొప్ప వాడివి. నేను తనని మోసం చెయ్య డానికి ప్రయత్నించాననీ, ఎవరిపిల్లనో 'నీ పిల్లే. నువ్వే భారంవహించాలని అతనికి అంటకట్టాలని చూశా'ననీ, ఇంకో రితో అంటాడా? అసలు స్త్రీ తనకి ద్రోహంచేస్తోందేమో అనే అనుమానం వుంటే కదా ఆ మనసులో!

లీల : సుందర్ కి తెలిసే వెళ్లిందా?

సీతారాం : నేనే ఆఖరుకి నా మీద విశ్వాసాన్ని జాలీ మీది ప్రేమనీ చూసి భరించలేక, నా దుర్మార్గాన్ని, చెప్పేశాను, అతనికి. అతను నవ్వి, 'నాకు ముందరనించీ తెలుసు.' అన్నాడు.

కృష్ణ : సుందర్ ! నీ గొప్పతనం చూసి మేమందరమూ ఎంత అల్పులమో అనిపిస్తోంది.

[లేచాడు.]

సీతారాం : సుందర్ ! జాలీ నిద్రపోతోంది !

[లోపలికి వెళ్ళింది. లీల సుందర్ వొంక గొప్ప admiration తో చూస్తోంది. క్రిష్ణ సుందర్ ముందు మోకరించాడు.]

కృష్ణ : సుందర్ — నేను సత్యాగ్రహానికి బైలుదేరుతున్నాను. ఆశీర్వదించు.

[సుందర్ క్రిష్ణని కావిలించుకున్నాడు]

సుందర్ : సత్యాగ్రహానికి కాదు, సత్యాన్వేషణానికి బైలుదేరు.

[తెర]